


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 123 శనివారం 20 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




# అమరావతి కనెక్టివిటీయే లక్ష్యం

## ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

**అమరావతికి జాతీయ రహదారుల అనుసంధానంపై ప్రధానంగా చర్చ**

**కృష్ణా నదిపై ఆరు లేన్ల ఐకానిక్ వంతెన నిర్మించాలని విజ్ఞప్తి**

**హైదరాబాద్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదన**

**రాజధానిని లాజిస్టిక్స్ నోడ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి**

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అత్యుత్తమ రహదారి కనెక్టివిటీని కల్పించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. రాజధాని నగరాన్ని దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించే కీలకమైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సహకారం

మిగతా 2 లో



## రాష్ట్ర అభివృద్ధితో జగన్‌కు ఎదురుదెబ్బలు

పీపీపీ విధానంపై కోటి సంతకాల పేర డ్రామా

కూటమి ఎంపీలతో సీఎం చంద్రబాబు వ్యాఖ్య

2

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం చంద్రబాబు

పలువురు కేంద్ర మంత్రులతో భేటీ

పోలవరం నిధుల విడుదలకు పాటిల్‌కు వినతి

ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని విన్నపం

వివిధ పథకాలతో చేయూత ఇవ్వాలని నిర్మలమ్మకు వినతి

దుగరాజపట్నంపై అనుమతులపై సోనోవాల్‌తో చర్చలు

# ఎంపీలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు



సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు

హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్

ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా

3

## పార్లమెంట్ నిరవధిక వాయిదా

చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానే ముగింపు

3



2

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ

సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



ఏపీలో ఇంటర్ పరీక్షల

## షెడ్యూల్‌లో మార్పులు

పండగల నేపథ్యంలో కొన్ని తేదీల్లో సవరణ

.. వివరాలు 3లో



మానవ ప్రమేయం లేకుండా పరకామణి

## లెక్కింపు

ఏఐతో పాటు, ఆధునిక యంత్రాలు వినియోగం

టీటీడీకి హైకోర్టు కీలక ఆదేశాలు

.. వివరాలు 3లో

మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్

## అవార్డు

తిరుపతి, భీమవరంలకు

# మంగళగిరి, రాజమండ్రి టీడీపీ అడ్డా



**ఇక్కడ ఓడించడం ఎవరితరం కాదు**

**రాజమండ్రి పర్యటనలో లోకేశ్**

**రాజమండ్రి :** చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలి పెట్టమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు తెలుసునన్నారు. శుక్రవారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామని కొందరు అన్నారని.. కానీ అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ మరో వందేళ్లు ఉంటుందని ధీమా వ్యక్తం

మిగతా 2 లో

# విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు దెబ్బ

**నేతల భూకబ్జాలతో పరువు పోతోంది**

చర్యలు తీసుకోకుంటే పెట్టుబడులు వెనక్కే

మాజీమంత్రి, వైకాపా నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు



**విశాఖపట్టణం :** అధికార పార్టీ నేతల భూకబ్జాలతో విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని కూటమి సర్కార్‌పై మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలకు దిగారు.. విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్‌కు తీవ్ర భంగం కలుగుతోందన్న విమర్శలు ఊపందుకుంటున్నాయి. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఎమ్మెల్యేలు, అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు భూ కబ్జాలు, భూ వివాదాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాలు పెట్టుబడుల కోసం ముందుకొచ్చే ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయని అన్నారు. రాజకీయ వర్గాలు,

## సుధామూర్తి పేర డీప్‌ఫేక్ వీడియో

ఇలాంటి వాటిని చూసి మోసపోవద్దన్న



## బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

దైవదూషణ పేరుతో హిందూ యువకుడి దారుణ హత్య

సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్



# అమరావతి కనెక్టివిటీయే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



అందించాలని కోరారు. ఈ సందర్భంగా దేశంలో జాతీయ రహదారుల నెట్వర్క్ ను బలోపేతం చేయడంలో గడ్కరీ చేస్తున్న కృషిని చంద్రబాబు ప్రశంసించారు. ఈ సమావేశంలో అమరావతి అభివృద్ధికి అత్యంత కీలకమైన రెండు ప్రధాన ప్రాజెక్టులను చంద్రబాబు ప్రస్తావించారు. కృష్ణా నదిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఆరు లేన్ల ఐకానిక్ కేబుల్ స్టేడ్ వంతెన నిర్మాణ బాధ్యతను జాతీయ రహదారుల సంస్థ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మూలపాడు వద్ద నిర్మించ తలపెట్టిన ఈ వంతెన, అమరావతిని మూడు కీలక జాతీయ రహదారులతో అనుసంధానిస్తుందని వివరించారు. విజయవాడ-హైదరాబాద్, చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారులతో పాటు తీరప్రాంత రోడ్ కారిడార్‌తో ఈ వంతెన రాజధానికి వారధిగా నిలుస్తుందని తెలిపారు. ఒక ప్రధాన నదిపై నిర్మించే ఈ ఐకానిక్ వంతెన రాష్ట్ర రాజధానికి అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు అని, దీని నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని కోరారు. అలాగే, హైదరాబాద్ నుంచి అమరావతి వరకు ప్రతిపాదించిన గ్రీన్ ఫీల్డ్ హైవే గురించి కూడా చంద్రబాబు చర్చించారు. ఈ హైవే నిర్మాణం పూర్తయితే రెండు నగరాల మధ్య హై-స్పీడ్ యాక్సెస్ ఏర్పడుతుందని, తద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు కేవలం కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా, అమరావతిని జాతీయ రహదారి గ్రిడ్‌లో ఒక ప్రధాన మొబిలిటీ కేంద్రంగా, లాజిస్టిక్స్ నోడ్‌గా మారుస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. గ్రీన్ ఫీల్డ్ నగరంగా అభివృద్ధి చెందుతున్న అమరావతికి ప్రత్యక్ష, పరోక్ష నెట్వర్క్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను ఆయన గడ్కరీకి వివరించారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

## 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ

## సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# రాష్ట్ర అభివృద్ధితో జగన్‌కు ఎదురుదెబ్బలు

**న్యూఢిల్లీ :** రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో జగన్‌కి ఎదురుదెబ్బలే ఎక్కువగా తగులుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. రాష్ట్రానికి చెందిన కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సుమారు 40 నిమిషాల పాటు వివిధ అంశాలపై వారితో మాట్లాడారు. ఒక్క వైద్య కళాశాలల పీపీపీ వ్యవహారం మాత్రమే వైకాపాకు దొరికింది. ఆ విషయంలో కూడా ప్రజలు వాళ్లకి అవకాశం ఇవ్వలేదు. కోటి సంతకాల పేరుతో డ్రామా చేయాలని జగన్ చూశారు. కానీ.. అది కూడా ఫెయిల్ అయ్యింది. ఢిల్లీ స్థాయిలోనూ పీపీపీ విధానంపై ఎంపీలు అధ్యయనం చేయాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నడుస్తున్న విషయాన్ని పలువురు ఎంపీలు సీఎంకు వివరించారు. మనకు గుర్తింపు పెరుగుతున్న కొద్దీ బాధ్యత ఎక్కువ అవుతుందని చంద్రబాబు అన్నారు. మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరముందని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపుతున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కూటమి ఎంపీలతోనూ సీఎం సమావేశమయ్యారు. కూటమి ఎంపీలకు ఏపీ సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎక్కువ ఎదురుదెబ్బలే తగులుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇంకా బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎంపీల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడితో చంద్రబాబు భేటీ

## యువనేత సారథ్యంలో బీజేపీ ఎదగాలని ఆకాంక్ష

## అభినందనలు తెలియచేసిన సీఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ :** భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వంలో ఆ పార్టీ మరింత అభివృద్ధి చెందాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్‌ను ఢిల్లీలో కలిసి అభినందించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. 'ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అత్యంత వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో అందరం కలిసికట్టుగా పని చేశాం, ఇకపై కూడా అలాగే నిలబడతాం. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నబీన్‌ను కలిసి అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన యువకుడు, ఉత్సాహవంతుడు. వరుసగా ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇది దేశానికి కూడా చాలా కీలకమైన సమయం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశ బ్రాండ్‌ను ప్రపంచమంతటా గుర్తింపు పొందే స్థాయికి తీసుకువచ్చారు. రైట్ టైమ్, రైట్ లీడర్, రైట్ డెసిషన్.. అది నరేంద్ర మోదీ. అలాంటి పార్టీకి ఈరోజు నబీన్ కీలక బాధ్యతలు స్వీకరించడం ఎంతో శుభప్రదం అన్నారు. వారి నాయకత్వంలో దేశం అన్ని విధాలా మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షిస్తూ, మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని చంద్రబాబు తెలిపారు. బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వంలో ఆ పార్టీ మరింత అభివృద్ధి చెందాలని సీఎం ఆకాక్షించారు. బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి అవుతుందని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను' అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

# మంగళగిరి, రాజమండ్రి టీడీపీ అడ్డా

మొదటి పేజీ తరువాయి



చేశారు. టీడీపీలో ఒక జబ్బు ఉందన్నారు. అదే అలక అని గుర్తు చేశారు. ఎమ్మెల్యేపై అలగడం కంటే ఆయనపై పోరాడాలంటూ కార్యకర్తలకు మంత్రి లోకేశ్ సూచించారు. నాలుగు గోడల మధ్య ఆయన చేస్తున్న తప్పులను చెప్పి సరి చేయాలంటూ వారిని కోరారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు.. టీడీపీకి అడ్డాలని వివరించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో టీడీపీని ఓడించడం వైసీపీ తరం కాదని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ నేత ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును వైసీపీ ప్రభుత్వంలో జైల్లో పెట్టి వేధించారని తెలిపారు. ఇక గతంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని సైతం అసెంబ్లీ సాక్షిగా ట్రోల్ చేశారన్నారు. తన తల్లిని కూడా అవమానించారన్నారు. ఇవన్నీ తనకు గుర్తు ఉన్నాయని చెప్పారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని అన్యాయంగా 53 రోజులు జైలులో పెట్టారన్నారు. ఆ సమయంలో రాజమండ్రిలోని టీడీపీ కార్యకర్తలు.. తమ కుటుంబానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తల త్యాగాల వల్లే గీ64 సీట్లు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీలో కీలకంగా వ్యవహరించిన కార్యకర్తలను మంత్రి లోకేష్ సత్కరించారు. అలాగే కార్యకర్తల నుంచి వినతి పత్రాలు సైతం ఆయన స్వీకరించారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ :** ఏపీ సీఎం చంద్రబాబుఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. తొలుత కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమై పోలవరం సహా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై ఆయన చర్చించారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత కీలక అంశమని.. రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలోఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులపై కేంద్ర-రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం అదనంగా రూ.గీ,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.4గీ కోట్లు ఖర్చు చేశామని.. దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం సమావేశమయ్యారు. పూర్వోదయ, సాస్కి పథకాల ద్వారా ఏపీకి చేయూత ఇవ్వాలని కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని కోరారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు. అనంతరం కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర సాయంపై సోనోవాల్‌తో చర్చించారు. దేశంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 'చిప్ టు షిప్' విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని సీఎం విన్నవించారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఫేజ్-గీలో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలన్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామని సీఎం వివరించారు. ఫేజ్-గీలో జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను రూ.గీ36గీ.49 కోట్లతో చేపట్టామని తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.గీ38.29 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని సీఎం వివరించారు. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర సాయం ఇంకా అందలేదని గుర్తుచేశారు. ఫేజ్-గీ పూర్తి కోసం ఇంకా రూ.440.9గీ కోట్లు అవసరం ఉందన్నారు. ప్రకాశం జిల్లా ఓడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద రూ.గీ50 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద రూ.590.9గీ కోట్లు కేంద్రం నుంచి సహాయంగా అందాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దుగరాజుపట్నంలో నేషనల్ మెగా షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సమాశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు కోసం తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు.

# విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు దెబ్బ

మొదటి పేజీ తరువాయి



వ్యక్తం చేస్తున్నారని అమర్నాథ్ అన్నారు. ప్రత్యేకంగా భూ వివాదాలు, సివిల్ సెటిల్‌మెంట్ల విషయంలో ఎమ్మెల్యేల జోక్యం పెరుగుతుండటంతో పాలనా యంత్రాంగం చేతకాని స్థితిలో పడిపోయిందన్నారు. ప్రభుత్వం ఎమ్మెల్యేలను కట్టడి చేయలేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు. కలెక్టర్లు, ఎస్పీలను పిలిపించి క్లాస్ పీకడం వల్ల ప్రయోజనం ఉండదని, అసలు సమస్యకు మూలమైన ఎమ్మెల్యేలపైనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. సామంత రాజుల్లా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి వస్తుందని అన్నారు. విశాఖను అంతర్జాతీయ పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఈ భూ కబ్జాలు, అక్రమ జోక్యాలు పెద్ద అడ్డంకిగా మారుతున్నాయని గుడివాడ విమర్శించారు .. పెట్టుబడులు పెట్టాలనుకునే ఇన్వెస్టర్లు భూ భద్రత, చట్టపరమైన స్థిరత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తూ వెనకడుగు వేస్తున్నారనే సమాచారం కూడా బయటకు వస్తోందన్నారు.. ఈ నేపథ్యంలో ముందుగా ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.. ప్రజాప్రతినిధులు చట్టానికి లోబడి వ్యవహరించేలా కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

# అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ

## పలు అంశాలపై ఇరునేతలు చర్చలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. శుక్రవారం రాత్రి కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు బేటీ అయ్యారు. తాజ్ ప్యాలెస్ హోటల్‌లో అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు పెద్ద ఎత్తున సానుకూల స్పందన వచ్చిందని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై సైతం వీరు ప్రస్తావించినట్లు సమాచారం. అనంతరం క్రెడాయ్ నేషనల్ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఎకనామిక్ టైమ్స్ సంస్థ ఆయనకు పురస్కారాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీలు.. సీఎం చంద్రబాబును ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశమయ్యారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు పలువురు కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలవుతూ.. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు.

# ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు

## పండగల నేపథ్యంలో కొన్ని తేదీల్లో సవరణ

**అమరావతి :** ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23 నుంచి జరగాల్సిన ఈ పరీక్షల షెడ్యూల్‌లో బోర్డు అధికారులు పలు మార్పులు చేసి సవరించిన టైం టేబుల్‌ని శుక్రవారం విడుదల చేశారు. హోలీ, రంజాన్ పండుగల నేపథ్యంలో మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండ్ ఇయర్ మ్యాథమెటిక్స్ పేపర్- 2ఏ, సివిక్స్ పేపర్ -2 పరీక్షలను మార్చి 4వ తేదీకి; మార్చి 20న జరగాల్సిన ప్రథమ ఇంటర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ గీ, లాజిక్ పేపర్ గీ పరీక్షలను మార్చి 2గీకి రీషెడ్యూల్ చేశారు. మిగతా పరీక్షలన్నీ షెడ్యూల్ ప్రకారం యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు.. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23 వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం గీ2 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు గతంలో అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఇది తాత్కాలిమైన షెడ్యూలేనని, పర్వదినాల నేపథ్యంలో మార్పులు ఉండొచ్చని కూడా ప్రకటించారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 2026 సెలవుల జాబితాలో మార్చి 3న హోలీ, 20న రంజాన్ ఉండటంతో అందుకను గుణంగా ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేసి రివైజ్డ్ టైం టేబుల్‌ని విడుదల చేశారు.

# మానవ ప్రమేయం లేకుండా పరకామణి లెక్కింపు



**అమరావతి :** తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కానుకల లెక్కింపుపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని టిటిడిని హైకోర్టు ఆదేశించింది. ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని సూచించింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని.. తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కానుకలను వర్గీకరించడంతో పాటు విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని సూచించింది. విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానుల లెక్కింపు ప్రక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి సంబంధించి శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశలలో సంస్కరణలు చేపట్టాలని సూచించింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది. ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐను ఉపయోగించడం, విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. దీనిపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదా రూపొందించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డ్ కవర్లో వారంలోపు తమ ముందు ఉంచాలని ఏసీబీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 26కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

## తిరుపతి, భీమవరంలకు తొలి రెండు స్థానాలు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025 లను కూటమి సర్కార్ ప్రకటించింది. తిరుపతి మున్సిపాలిటీకి గోల్డ్ అవార్డు, భీమవరం మున్సిపాలిటీకి సిల్వర్ అవార్డులు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలకు ఈ అవార్డులు ప్రకటించగా.. తిరుపతి మొదటిస్థానం, భీమవరం మున్సిపాలిటీ రెండో స్థానం సొంతం చేసుకున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో విద్యుత్ వినియోగం, ఆదా చేయడంలో కృషి చేసిన మున్సిపాలిటీలకు ఈ అవార్డులు లభించాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025లోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తా చాటింది. గ్రూప్ -11 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. వరసగా నాలుగో ఏడాది సైతం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డును సాధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సహా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో ఏపీ సాధిస్తున్న పురోగతి, విద్యుత్తు ఆదాలో రాష్ట్రం సాధించిన విజయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. కాగా, జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా గత ఆదివారం నాడు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్రం తరఫున ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎల్.శివశంకర్ అందుకున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడలో శనివారం నాడు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపల్ కమిషనర్లు అవార్డులు అందుకోనున్నారు.

# విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

## ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో ముగ్గురు మృతి

**విశాఖపట్టణం :** విశాఖ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పెందుర్తి సింహపురి కాలనీ బీఆర్టీఎస్ రోడ్డులో తీవ్ర విషాదం నెలకొంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ద్విచక్రవాహనంపై భార్య, కుమారుడితో వెళ్తున్న ఓ వ్యక్తి.. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి డివైడర్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో డివైడర్‌పై పడి అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన మహిళ, ఆరు సంవత్సరాల బాలుడిని కేజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. స్థానికుల సమాచారం మేరకు ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, మృతిచెందిన వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు బాధితుల వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా, ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల్లో పదుల కొద్దీ ప్రాణాలు పోవడం ఆందోళన కలిగిస్తోంది.

# అమరావతిలో మలేషియా కంపెనీల పెట్టుబడులు

**అమరావతి :** రాజధాని అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు పలు విదేశీ కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయి. తాజాగా అమరావతిలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీలు ముందుకు వచ్చాయి. ప్రజా రాజధానిలో పర్యటించేందుకు మలేషియా బృందం శుక్రవారం అమరావతికి చేరుకుంది. ఈ ప్రతినిధులతో ఉన్నతాధికారుల బృందం సమావేశమైంది. రాజధాని నిర్మాణ పురోగతిని ఈ సందర్భంగా వారికి వివరించింది. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మలేషియా బృందంలోని సభ్యులు స్పష్టం చేశారు.ఇక రాజధానితో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలను వివరించేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ ప్రతినిధి బృందాలు ఇప్పటికే పలు దేశాలు పర్యటించారు. నవంబర్ రెండో వారం చివర్లో సీసీఐ ఆధ్వర్యంలో విశాఖపట్నం వేదికగా భాగస్వామ్య సదస్సు జరిగింది. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఇక విశాఖలో గుగూల్ డేటా సెంటర్ సైతం ఏర్పాటు కానున్న సంగతి తెలిసిందే.

# ఎంపీలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

## సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు

## హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్

## ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా



**న్యూఢిల్లీ :** పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్ ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

## చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానేముగింపు



**న్యూఢిల్లీ :** పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. ఉక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర తాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర తాన్ని పాడారు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివేదిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లీమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి-జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్యే కేంద్రం ఆమోదింపజేసుకుంది.

### లోక్‌సభ ఆమోదం తెలిపిన కీలక బిల్లులు..

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.

- అణు ఇంధన రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించేందుకు ఉద్దేశించిన శాంతి బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా(శాంతి) బిల్లును మూజు వాణి ఓటుతో రాజ్యసభ ఆమోదించింది.
- బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంచే బీమా సవరణ బిల్లు (సబ్ కా బీమా సబ్ కా రక్ష)ను ప్రతిపక్షాల నిరసనల మధ్యే లోక్‌సభ ఆమోదించింది.
- మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్(రెండవ సవరణ)బిల్లు 2025కి లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు 2025.
- నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025.
- సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు 2025.
- ఉన్నత విద్యా కమిషన్ బిల్లు 2025.
- జన్ విశ్వాస్(నిబంధనల సవర) బిల్లు,
- దివాళా, దివాళా కోడ్ (సవరణ) బిల్లు.
- పారదర్శకంగా భూసేకరణ కోసం జాతీయ రహదారుల(సవరణ) బిల్లు.

కంపెనీల చట్టం సవరించడానికి కార్పొరేట్ చట్టలు (సవరణ) బిల్లులకు లోక్ సభ ఆమోదం తెలిపింది.

# సుధామూర్తి పేర డీప్‌ఫేక్ వీడియో

## ఇలాంటి వాటిని చూసి మోసపోవద్దన్న సుధామూర్తి



**న్యూఢిల్లీ :** రాజ్యసభ ఎంపీ సుధామూర్తి చెప్పినట్లుగా డీప్‌ఫేక్ వీడియో వైరల్‌గా మారింది. ఫలానా దాంట్లో పెట్టుబడులు పెట్టాలంటూ చేసిన వీడియో ప్రచారం ఆమె దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. పలు సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని తాను సూచిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న వీడియో ఫేక్ అని రాజ్యసభ ఎంపీ సుధామూర్తి పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టాలని తాను ఎప్పుడూ చెప్పనని.. ఇటువంటి డీప్‌ఫేక్ వీడియోల మాయలో పడొద్దని ప్రజలకు సూచించారు. వైరలైన వీడియోలో అధిక రాబడులు పొందడానికి తాను సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని సుధామూర్తి చెబుతున్నట్లు ఉంది. ఆయా సంస్థల్లో పెట్టుబడులు పెట్టడానికి స్క్రీన్‌పై కనిపిస్తున్న లింక్‌పై క్లిక్ చేయమని వీక్షకులను కోరుతున్నట్లు చూపిస్తోంది. ఇప్పటికే చాలామంది పెట్టుబడిదారులు ఇందులో చేరి, నెలకు రూ.10 లక్షల వరకు సంపాదిస్తున్నారు. ఎక్కువ మంది దీనిలో చేరుతున్నందున రిజిస్ట్రేషన్లను నేటితో ముగిస్తున్నాం. అందుకే ఇందులో చేరాలనుకునేవారు వీడియో కింద కనిపిస్తున్న లింక్ ద్వారా వెంటనే చేరండని సుధామూర్తి చెబుతున్నట్లుగా ఉంది. ఈ వీడియోపై సుధామూర్తి స్పందిస్తూ..డీప్‌ఫేక్ వీడియోలపై ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఎటువంటి పెట్టుబడులు పెట్టాలని ఎవరికీ సూచించనని.. ఇటువంటి వీడియోలు చూసి ఎవరూ మోసపోవద్దని కోరారు. వాటి వెనక ఉన్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే ఇలాంటి వీడియోలు సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు.

# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

## దైవదూషణ పేరుతో హిందూ యువకుడి దారుణ హత్య

## సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్



ఢాకా : బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు మరోమారు ఉధృతం అయ్యాయి. ఈ క్రమంలో ఓ హిందూ వ్యక్తిని దుండగులు దారుణంగా చంపారు. ముఖ్యంగా, రాడికల్ శక్తులు హిందువులను టా÷-గ్గ÷ట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉంటే, మైమన్‌సింగ్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిని 'దైవ దూషణ' చేశాడనే ఆరోపణలో కొట్టి చంపడం సంచలనంగా మారింది. బాధితుడిని 30 ఏళ్ల దీపు చంద్ర దాస్‌గా గుర్తించారు. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతడిపై దాడి జరిగింది. అయితే, ఈ హింసపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. మైమెన్సింగ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. న్యూ బంగ్లాదేశ్‌లో ఈ రకమైన హింసకు చోటు లేదు. ఈ క్రూరమైన నేరంలో పాల్గొన్న ఎవరినీ వదలబోము అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని తీవ్రవాద గ్రూపులు నిర్వహిస్తున్న హింస పట్ల అప్రమత్తంగా ఉండాలని తాత్కాలిక ప్రభుత్వం ప్రజలను కోరింది. హింస, భయం, దహనం, విధ్వంసం వంటి చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. బంగ్లాదేశ్ కీలకమైన సమయంలో చారిత్రాత్మక ప్రజాస్వామ్య పరివర్తన గుండా వెళ్తోందని గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నాలను సృష్టించి దేశం అశాంతి వైపు ప్రయణించడాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత వ్యతిరేకిగా పేరుగాంచిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదిని కొన్ని రోజుల క్రితం ఢాకాలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి వెళ్లారు. ఆయన తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకుంటూ మరణించాడు. మరోవైపు, రాడికల్ శక్తులు బంగ్లాలోని మీడియా సంస్థలైన ది డైలీ స్టార్ ప్రొథోమ్ అలోలపై దాడులు జరిగాయి. ఈ సమయంలో ప్రభుత్వం మాట్లాడుతూ.. తాము జర్నలిస్టులతో ఉన్నామని, ఉగ్రవాదం, హింసకు తీవ్రంగా క్షమాపణలు చెబుతున్నామని పేర్కొంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగ కుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూమంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీకాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిస్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్య పైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భంలోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వ డానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమీ చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచి పోయారు. ఇవన్నీ కూడా చర్చించి, తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ అనుభవ రాహిత్యం, ఆయన అనుచరుల వ్యూహాత్మక తప్పిదం కారణంగా అనేక సమస్యలు ఎప్పటిలానే వెనకబడి పోయాయి. ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడం కన్నా చర్చను లేవనెత్తే విషయంలో విఫలం అయినందుకు విపక్షాన్ని దునుమాడాల్సిందే. అలాగే 1962 నాటి అణుశక్తి, 2010 నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు. కొత్త బిల్లు ప్రకారం అణు రియాక్టర్ల వల్ల ప్రమాదం జరిగినప్పుడు పౌరులకు చెల్లించాల్సిన నష్టపరిహారం యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఉన్న చట్టాలే అమలు చేయని ఈ కంపెనీలు రానున్న రోజుల్లో ప్రజలకు ఏరకంగా బాధ్యత వహిస్తాయో పాలకులే చెప్పాలి.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# వైభవంగా కమలాత్మికా సహిత ఆచలేశ్వర మందిర కుంజాభిషేకం

## ఆచలేశ్వర మందిరంపై శ్రీసదాశివమూర్తి విగ్రహ ప్రతిష్టాపన





**చల్లపల్లి:** పాగోలులోని శ్రీ కైవల్యాశ్రమ ప్రాంగణంలోని కమలాత్మికా సహిత ఆచలేశ్వర మందిర కుంభాబిషేకం, శ్రీసదాశివమూర్తి విగ్రహ ప్రతిష్టామహోత్సవం శుక్రవారం ఉదయం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఆలయ ట్రస్టీలు మేకా బంగారుబాబు, చాపరాల గాంధీప్రసాద్, సెట్లర్ వక్కలగడ్డ దుర్గాప్రసాద్ దంపతులచే పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం విఘ్నేశ్వరపూజ, మహావిద్య హోమము, ఉదయం జ్యేష్ట నక్షత్రయుక్త మకరలగ్నమందు గం. 10:5 లకు సదాశివమూర్తి ప్రతిష్టాకార్యక్రమం, కుంభ లగ్నమందు గం. 11:05లకు శిఖరానికి కుంభాబిషేకము కార్యక్రమాలు శాస్త్రోక్తం గా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అభిజిత్ లగ్నమందు శ్రీకమలాత్మికా సహిత ఆచలేశ్వరస్వామి వారి శాంతి కళ్యాణమహోత్సవం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగా యి. కొత్తూరు సూర్యప్రసాద్ శర్మ, ఇంద్రగంటి విశ్వనాథ శర్మ, శ్రీనివాసమూర్తిల ఆధ్వర్యంలో వేదపండితులు ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవపూజలు చేశారు. శివరుద్ర స్వామి, విద్యాసాగర్ స్వామి, విజయానంద స్వామిలు ప్రతిష్ట, కుంభాబిషేక కార్యక్రమాల్లో పాల్గొని పర్యవేక్షించారు. పాగోలు, చల్లపల్లి పరిసర గ్రామాల నుంచీ భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఏపీ అగ్నికుల క్షత్రియ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, కూటమి నేతలు యాసం చిట్టిబాబు, చంద్ర వెంకటేశ్వరరావు, ఆడపా రాంబాబు, రావి రాజు, తుటారం ప్రసాద్, గుడివాక శివరావ్, బచ్చు వెంకటనాద్ ప్రసాద్, వేమూరి గోవర్ధన్, సూదాని నందగోపాల్, ప్రెస్ పూర్ణ, ఎం.రంజిత్ కుమార్, పరుచూరి సురేష్ బాబు తదితర ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసమారాధన జరిగింది.

# నేర పరిశోధనలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎన్టీఆర్ జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు

## రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతులమీదుగా ఏబీసీడీ అవార్డ్ అందుకున్న నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు




**అమరావతి:** రాష్ట్ర డీజీపీ ప్రధాన కార్యాలయంలో నేర పరిశోధన రంగంలో, కేసుల త్వరితగతిన పరిష్కారానికి అధునాతన విధానాలను పాటించి, వినూత్న మార్గాలను అనుసరించిన పోలీస్ అధికారులను గుర్తించి వారిని ఏబీసీడీ అవార్డ్స్ ద్వారా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అభినందించి సత్కరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 2025 ఒకటవ త్రైమాసానికి గాను ఉత్తమ ప్రతిభ కనబర్చిన కేసుల పూర్వాపరాలను, కేసుల పరిష్కారంలో వినియోగించిన సాంకేతిక పద్దతులను, వినూత్న విధానాలను పూర్తిగా పరిశీలించి సిఐడి డీజీపి రవిశంకర్ అయ్యన్నార్.. పటమట పోలీస్ స్టేషన్ కు సంబంధించిన కేసును ప్రథమ బహుమతికి ఎంపిక చేయడం జరిగింది. పటమట పోలీసు స్టేషన్ పరిదిలో ఎనికేపాడు ఇంగ్రామ్ మైక్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వేర్ హౌస్ నందు జరిగిన దొంగతనంపై పటమట పోలీసులు అత్యంత క్లిష్టమైన, కీలకమైన ఈ కేసును సాంకేతికతను ఆధారంగా చేసుకుని అతి తక్కువ సమయంలో చేదించి సుమారు మూడు కోట్ల రూపాయల విలువైన 271 యాపిల్ ఫోన్స్, పూర్తి చోరీ సొత్తును రికవరీ చేసి నింధితులను అరెస్టు చేసినందుకు గాను ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఏబీసీడీ (అవార్డ్ ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్) అవార్డులలో ప్రథమ బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ఈ అవార్డును రాష్ట్ర హరీష్ కుమార్ చేతులు మీదుగా పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు, క్రైమ్ డీసీపీ కె.తిరుమలేశ్వర రెడ్డి, ఏడీసీపీ ఎం.రాజారావు, ఇన్స్పెక్టర్ ఎం.రాంకుమార్, క్రైమ్ సిబ్బంది అందుకున్నారు.

# ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి నిధులు



సూళ్లూరుపేట: ఆరోగ్య రంగంలో నూతన శకం ప్రారంభమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ. 5.90 కోట్ల నిధులకు పరిపాలనా అనుమతి లభించడంతో నియోజకవర్గంలోని ఆరోగ్య మౌలిక వసతులు మరింత బలోపేతం కానున్నాయి. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక సదుపాయాల మిషన్, జాతీయ ఆరోగ్య మిషన్ పథకాల కింద మొత్తం 17 ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి చేపట్టనున్నారు. పెళ్ళకూరు మండలంలో ఒక బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించనున్నారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆరోగ్య రంగానికి కీలకమైన ఈ నిధులను మంజూరు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులతో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు లభిస్తాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈనెల 21న రక్తదాన శిబిరం ఏర్పాటు

## కార్యక్రమం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే గణేష్ పిలుపు



**నర్సీపట్నం:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈనెల 21న పెద బొడ్డేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గణేష్ మీడియాతో మాట్లాడారు. తమ అభిమాన నాయకుడు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గత 14 ఏళ్లగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తనతోపాటు కార్యకర్తలు కూడా భారీ సంఖ్యలో రక్తదాన శిబిరాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ ఏడాది ఏర్పాటు చేయనున్న శిబిరంలో పార్టీ నాయకులు కార్యకర్తలు 21వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకే పార్టీ కార్యాలయానికి చేరుకోవాలని, రక్తదాన శిబిరం 9 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. అదేరోజు రక్తదాన శిబిరం అనంతరం మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలకు రూపకల్పన చేశారని, ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో పార్టీ శ్రేణులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొనే విధంగా అందరూ సమన్వయంతో కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే గణేష్ పిలుపునిచ్చారు.

# వైసీపీ జిల్లా ఐటీ విభాగంలో నర్సీపట్నం నుంచి ముగ్గురి ఎంపిక

## మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్







**నర్సీపట్నం:** వైసీపీ జిల్లా ఐటి విభాగానికి సంబంధించి కమిటీని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా జిల్లాలో గల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో వివిధ ప్రాంతాలకు చెందిన 27 మందిని, పార్టీకోసం శ్రమించిన కార్యకర్తలను వివిధ హెూదాల్లో నియమించారు. నర్సీపట్నం నియోజకవర్గానికి సంబంధించి మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రతిపాదన మేరకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా వైసీపీ ఐటి విభాగం అధ్యక్షులుగా నాతవరం గ్రామానికి చెందిన చింతకాయల సత్యనారాయణను, అలాగే సెక్రటరీగా ఓఎల్ పురం గ్రామానికి చెందిన గేటి అనిల్ ను, అలాగే కార్యనిర్వాహక సభ్యులుగా పాకలపాడుకు చెందిన యాళ్ల అప్పలనాయుడు, బొంతు చినబాబు లను నియమించారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. పార్టీ సంక్షేమం కోసం పనిచేసే కార్యకర్తలందరికీ మంచి గుర్తింపు లభిస్తుందని అలాంటివారికి పార్టీ లో ప్రత్యేకమైన స్థానం లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఈ సందర్భంగా తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శనివారం 20 డిసెంబర్ 2025


# సిఎం చంద్రబాబు పర్యటన

## రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత అధికారులకు సూచన



**అనకాపల్లి, డిసెంబర్ 19 (మనసులో మాట):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 20 న అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం పంచాయతీ లో నిర్వహించనున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లతో పాటు ముఖ్యమంత్రి పాల్గొనే సభావేదిక, కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను హెూం మంత్రి పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# సిఎం చంద్రబాబు కు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు

## - రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర హర్షం

**అనకాపల్లి, డిసెంబర్ 19 (మనసు లో మాట):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కు "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్" ప్రతిష్టాత్మక అవార్డు దక్కడం యావత్ తెలుగుజాతికి గర్వకారణమని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర అన్నారు. పారిశ్రామిక రంగ సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణలో సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ, నాయకత్వానికి ఈ అవార్డు నిదర్శనమని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నతస్థాయి జ్యూరీ సీఎం చంద్రబాబు ని ఈ అవార్డు కు ఎంపిక చేయడం ఆయన పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా, దేశంలోనే ఉత్తమ గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా సీఎం చంద్రబాబు తీసుకున్న విధానపరమైన నిర?యాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన రాష్ట్రాన్ని వేగవంతమైన అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని సురేంద్ర తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే దేశ, విదేశీ పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంస్కరణలు, అవిశ్రాంత కృషి వల్లే ఈ ఘనత దక్కిందని పేర్కొంటూ, ఈ అవార్డు ఆయన దూరదృష్టి గల నాయకత్వానికి దక్కిన సముచిత గౌరవమని చంద్రబాబు కు సురేంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.



### నేడు తాళ్ళపాలెంలో సిఎం చంద్రబాబు పర్యటన

# ఏర్పాట్లు పరిశీలన

## - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, డిసెంబరు 19 (మనసు లో మాట):** జిల్లా లోని కసింకోట మండలం తాళ్లపాలెం లో ఈనెల 20 న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లు ను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం పరిశీలించారు. హెలిపాడ్, క్యాడర్ సమావేశ ప్రధాన వేదిక, అంబేద్కర్ గురుకులం, సంపద సృష్టి కేంద్రాల వద్ద వేదిక, బందోబస్తు, సౌండ్ సిస్టం, తదితర ఏర్పాట్లు ను పరిశీలించి, అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు జారీ చేశారు.



సిఎం చంద్రబాబు దృష్టి కి

# అనకాపల్లి పట్టణ సమస్యలు

### మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ విల్లూరి పైడారావు

**అనకాపల్లి, డిసెంబర్ 19 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణంలో ప్రధాన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ విల్లూరి పైడారావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి పర్యటనకు రావడం ఆనంద దాయకమన్నారు. అయితే పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలు పరిష్కరించే చర్యలు తీసుకోవాలని పైడారావు తెలిపారు. పట్టణ నడిబొడ్డున ఉన్న మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కంపోస్ట్ యార్డు వేరేచోటకి తరలించాన్నారు. అక్రమణలకు గురైన మున్సిపల్ స్థలాలను స్వాదీనం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుత అనకాపల్లి జివిఎంసి జోనల్ కార్యాలయం లో ఖాళీ గా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి లో ఎండోస్కోపిక్, కార్డియాలిక్ విభాగాలని ఏర్పాటు చేసి, మౌళిక సదుపాయాలు కల్పించడం తోపాటు పూర్తిస్థాయి వైద్యులను నియామించాలని పైడారావు విజ్ఞప్తి చేశారు.

### నేడు తాళ్ళపాలెం లో

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదికారులకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పై దిశానిర్దేశం



**అనకాపల్లి, డిసెంబర్ 19 (మనసు లో మాట):** ఈనెల 20 న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనకాపల్లి జిల్లా, కసింకోట మండలం, తాళ్లపాలెం గ్రామ పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యటన ప్రాంతాలను వ్యక్తిగతంగా పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ?ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా సుమారు మొత్తం 1500 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. అదనపు ఎస్పీలు 03, ?డీఎస్పీలు 10, సీఐలు 39, ఎస్ఐలు 90,ఏఎస్ఐ అండ్ హెడ్ కానిస్టేబుల్స్ 283, కానిస్టేబుల్స్ 257, మహిళా కానిస్టేబుల్స్ 116, హెూమ్ గార్డ్స్ 184 ఉంటారన్నారు. ప్రత్యేక బృందాలుగా బాంబ్ డిస్పోజల్ టీమ్స్, డాగ్ స్క్వాడ్ మరియు స్పెషల్ పార్టీలు.?ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉగ్గినపాలెం గ్రామం, సాన్స్ ఇపోరియా లేఔట్ హెలిపాడ్ నుంచి మొదలుకొని, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి, ఎస్డబ్ల్యూపిసి సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ సందర్శన, ప్రజా వేదిక సమావేశం, పార్టీ కార్యకర్తలతో సమావేశం మరియు అనకాపల్లి పట్టణం, జలగలమదుం వద్ద అటల్ బిహారీ వాజ్పేయి కాంస్య విగ్రహావిష్కరణ వరకు వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. విధి నిర్వహణ లో ఎలాంటి అలసత్వం వహించకుండా, క్షేత్రస్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. హెలిపాడ్, సభా ప్రాంగణాలు మరియు రోడ్డు మార్గాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో కలిసి ప్రణాళికాబద్ధంగా పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, బి.మోహనరావు, ఇ.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, స్వామినాయుడు, వెంకటనారాయణ, ప్రేమ్ కుమార్, అశోక్ కుమార్,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ముగిసే వరకు ప్రతి నిమిషం నిఘా పకడ్బందీగా ఉంటుంది. చిన్న పొరపాట్లకు కూడా తావు లేకుండా ప్రత్యేక కార్యాచరణతో బందోబస్తు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలియజేశారు.

# విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు జివిఎంసి 84 వ వార్డు సందర్శన

- చేపలబజారు ఆధునికరణకు కోటి రూపాయలు మంజూరు
- 84 వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు అభినందన



**అనకాపల్లి, డిసెంబర్ 19 (మనసులో మాట):** జివిఎంసి 80, 84 వ వార్డు లను శుక్రవారం విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు సందర్శించడం జరిగింది. 84, 80 వ వార్డు లలో బైపాస్ జంక్షన్ సమీపం లో ఉన్న ఇరిగేషన్ ఛానల్, చేపల బజార్, మల్ల బ్రదర్స్ వద్ద కల్వర్టు ప్రాంతాలను సందర్శించారు. చేపల బజారు లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. తక్షణమే కోటి రూపాయలు అధీనీకరణ చేయడానికి నిధులు మంజూరు చేస్తూ మేయర్ శ్రీనివాసరావు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అలాగే మల్ల బ్రదర్స్ జంక్షన్, కోట్నివీధి ల నుంచి ప్రవహించే మురుగు కాలువ లో వచ్చే వ్యర్ధాలు అన్నీ కూడా ఇక్కడికి చేరుకోవడంతో నీటి ప్రవాహం ఆగిపోతుందని, దీని ద్వారా దుర్వాసన రావడం, దోమలతో ఇబ్బందులు పడవలసి వస్తుందని మేయర్ దృష్టికి తీసుకురావడంతో 20 లక్షల రూపాయలు కల్వర్టు నిర్మాణానికి నిదులు మంజూరు చేసి వెంటనే పనులు మొదలు పెట్టాలని జోనల్ కమీషనర్ కు, ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. కాగా ఈ అభివృద్ధి పనులకు నిదులు మంజురు చేయించినందుకు మేయర్ శ్రీనివాసరావు కు 84 వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో 80 వ వార్డు కార్పరేటర్ కొణతాల నీలిమ భాస్కరరావు, 80 వ వార్డు టిడిపి ఇంచార్జి కొణతాల భాస్కర్, 84 వ వార్డు టిడిపి ఇంచార్జి మాదంశెట్టి నీలబాబు, అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి, తెలుగుదేశం నాయకులు సాలాపు మోహన్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ప్రారంభించనున్న స్వచ్ఛరథాలు రావికమతంలో తయారు




**రావికమతం డిసెంబర్ 19 (మనసులో మాట) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న స్వఛ్ఛ రథాలు రావికమతంలో ఇన్చార్జి ఎండివో సీతారామస్వామి తయారు చేయిస్తున్నారు.. తాళ్లపాలెంలో స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమములో పాల్గొనేందుకు ఈనెల 20న తాళ్లపాలెం వస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అనకాపల్లి అచ్చుతాపురం రావికమతం మండలాలలో స్క్రాప్ కొనుగోలుకు స్వఛ్ఛరథాలును పంచాయతీ అధికారులు సిద్ధం చేశారు. వీటిని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. గత ప్రభుత్వం ఇంటింటికి బియ్యం పంపిణీ చేసే వాహనాలను స్వఛ్ఛ రథాలు గా తయారు చేశారు. వీటిని మండల పరిధిలో గ్రామాల్లో ఇంటింటికి తీసుకెళ్తారు. వీటికి పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, న్యూస్ పేపర్ లు, ఇనుము, రాగి, అల్యూమినియం వస్తువులు ఇళ్ల యజమానులు ఇచ్చి వీటి విలువకు సరిపడా ఉల్లిపాయలు సబ్బులు, పప్పులు తదితర వస్తువులు ఆపరేటర్ ఇస్తారని ఇంచార్జ్ ఎండిఓ సీతారామ స్వామి తెలిపారు.

### ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే

# కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలి

## - గాంధీ విగ్రహం ఎదుట సిపిఎం నిరసన




**అనకాపల్లి, డిసెంబర్ 19 (మనసులో మాట):** అనకాపల్లి నాల్గు రోడ్డు ల జంక్షన్ సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట సిపిఎం అధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణల పై మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని సిపిఎం నేతలు నిరసన తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శంకర్రావు మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ఘర్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ ని బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడమేనన్నారు. గ్రామీణ కూలీలకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పక్కదారి పట్టించేందుకు ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించారని ఆరోపించారు. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్య పెట్టేందుకు తప్ప మరొకటి కాదని అన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందన్నారు. మరోవైపు 10 నుంచి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారన్నారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారని దుయ్యబట్టారు.

ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారని మండిపడ్డారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేల కోట్లు అదనపు భారం పడనుందని వివరించారు. ఇప్పటికే లక్షల కోట్లు అప్పుల్లో వున్న రాష్ట్రం ఈ అదనపు భారాన్ని ఎలా భరించగలదని అవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించు కునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, పి ఉమా మహేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కర్రీ అప్పారావు, గండి నాయనబాబు, కే తెల్లయ్యబాబు, పెంటకోట శ్రీనివాసరావు, సిహెచ్ రామకృష్ణ, పాంగి చలపతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చేతుల మీదగా వాజ్ పేయి విగ్రహావిష్కరణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 19 (మనసులో మాట):** దేశ రాజకీయాలలో ఆదర్శంగా నిలిచిన అటల్ బీహార్ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ ఈ నెల 20న అనకాపల్లిలో నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర మీడియా ప్యానల్ లిస్ట్ ఈర్లే శ్రీరామ్ మూర్తి వెల్లడించారు. జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అధ్యక్షతన బిజెపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విలువలకు అద్దం పెట్టే రాజకీయాలు చేసిన నాయకుడు వాజ్ పేయి అన్నారు. పార్లమెంట్ లో భారత్ కోసం జీవిస్తాం భారత కోసం మరణిస్తామంటూ అంటూ నినదించిన ఏకైక నాయకుడు అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వాజ్ పేయి వాజ్పేయి శత జయంతి ఉత్సవాలు సందర్భంగా రాష్ట్రంలో 26 జిల్లాలో 26 విగ్రహాలను రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భూమి అడుగుభాగం నుంచి సుమారు 35 అడుగుల ఎత్తులో విగ్రహం ఉంటుందన్నారు. అటల్ మోడీ సుపరిపాలన యాత్ర రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారధ్యంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో నాగులపల్లి బైపాస్ కూడలి నుంచి భారీ బైక్ ర్యాలీగా కార్యక్రమం వద్దకు చేరుకుంటామన్నారు. కూటమి నాయకుల నేతృత్వములో మధ్యాహ్నం 3 గంటలకు విగ్రహ ఆవిష్కరణ జరిగి అనంతరం భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆర్ఎస్ఎస్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, రత్న భరత్, కే. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ పై ఉన్న ఆక్రమణలు తొలగింపు

**అనకాపల్లి టౌన్, డిసెంబర్ 19 ( మనసులో మాట):** అనకాపల్లి పట్టణంలో ఫుట్ పాత్ లపై ఉన్న అక్రమణలను జీవీఎంసీ అనకాపల్లి జోన్ అధికారులు తొలగించే కార్యక్రమం చేపట్టారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. పట్టణంలో దుకాణాల యజమానులు విచ్చలవిడిగా ఫుడ్ పాత్ లను ఆక్రమించి ప్రచార బోర్డులు, సామాగ్రి తో నింపేస్తున్నారు. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఒకరిని చూసి మరొకరు షాపుల నిర్వాహకులు పోటీపడి ఫుట్ పాత్ లను వాడేసుకుంటున్నారు. దీంతో జీవీఎంసీ, ట్రాఫిక్ పోలీసులపై ప్రజల నుంచి అభ్యంతరాలు రావడంతో ఎట్టికేలకు అధికారులు చర్యలు చేపట్టారు. అధికారులు జీవీఎంసీ, వార్డ్ సచివాలయాల సిబ్బంది తో సమన్వయంతో వాహనాలతో వచ్చి ఆక్రమణలను తొలగించి బయటకు తరలించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్లానింగ్ అధికారి మాణిక్యం, టౌన్ సర్వేయర్ సహాయకులు అబ్బులు, వెంకట్, సుధీర్, శేషగిరి, సిబ్బంది పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అనకాపల్లి గాంధీనగర్ లో కూర్మావతారం లో దర్శనమిచ్చిన కోనేటి రాయుడు

**అనకాపల్లి, డిసెంబర్ 19 (మనసు లో మాట):** అనకాపల్లి గాంధీనగర్ లో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని కోనేటి రాయుడు కూర్మావతారంలో భక్తులకు శుక్రవారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రధాన అర్చకులు రేజేటి గోప అప్పలాచార్యులు ( చక్రవర్తి) మాట్లాడుతూ స్వామి కూర్మావతారంలో మూడు రోజులు దర్శనం ఇస్తారన్నారు. ధనుర్మాసంలో మొదటి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మత్స్యావతారం లో ఉన్న స్వామి వారిని భక్తులు దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు వాడ్రాపల్లిలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

**మునగపాక, డిసెంబర్ 19, మనసులో మాట..** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం ఉదయం 8 గంటల నుంచి రాష్ట్ర అర్చక ఎగ్జామినేర్ రేజేటి గోపలాచార్యులు చక్రవర్తి చే 108 దంపతులచే శ్రీనివాస కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కాండ్రేగుల శ్రీనివాసరావు, కుమారి దంపతులు తెలిపారు, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోస్తానికి మండలంలోని గల గ్రామాలు ప్రజలు పాల్గొని, కళ్యాణ మహోత్సవం తిలకించి తీర్థ ప్రసాదము స్వీకరిస్తారని కాండ్రేగుల శ్రీనివాసరావు స్వామి తెలిపారు, తిరుమల తిరుపతి దేవస్థానం జరిగే కళ్యాణం లాగా వాడ్రాపల్లి గ్రామంలో నిర్వహించడానికి భారీ సెట్టింగ్లు, విద్యుత్ లైట్లతో, అలంకరించి, గ్రామం ఆధ్యాత్మిక దైవ ప్రాంతంలో తయారయిందని ప్రజలు విశ్లేషిస్తున్నారు,

## బుచ్చంపేటలోపల్స్ పోలియోకు విస్తృత ఏర్పాట్లు

**రోలుగుంట మనసులో మాట, డిసెంబర్ 19..** అనకాపల్లి జిల్లా బుచ్చింపేట, జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా బుచ్చింపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విస్త ృతమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 21వ తేదీన ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయనున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 16,046 జనాభాలో 0-5 సంవత్సరాల లోపు వయస్సు గల 704 మంది పిల్లలను గుర్తించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మొదటి రోజు




25 గ్రామాలలో 19 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి, 76 మంది వైద్య సిబ్బందిని నియమించారు. రెండవ మరియు మూడవ రోజులలో 4,749 గ ృహాలలో సర్వే నిర్వహించబడుతుంది. పర్యవేక్షణ కొరకు ఇద్దరు సూపర్ వైజర్లను మరియు ఒక మొబైల్ టీమ్ను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని వైద్యాధికారులు డాక్టర్ ఎల్. శివ ప్రసాద్ మరియు డాక్టర్ కె. జానకి విజ్ఞప్తి చేశారు.

## కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని గాంధీ విగ్రహం ఎదురుగా నిరాశ తెలియజేస్తున్న సిపిఎం కార్యకర్తలు



**గూడెం/ సీలేరు డిసెంబర్ 19:( మనసు లో మాట).** కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదిరించి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడమే కూలీలకు ముందున్న కర్తవ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతపల్లి మండలం పాత బస్టాండ్ లో ఉన్న గాంధీ విగ్రహం ఎదురుగా సిపిఎం కార్యకర్తలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని మౌన నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా చిన్న య్యపడాల్ మాట్లాడుతూ 2005లో దేశంలో ఉన్న భూముండి పంటల పండని రైతులు అసలు భూములు లేని ప్రజలు పనులు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని అటువంటి పరిస్థితుల్లో ఆ రోజుల్లో కేంద్రంలో ఉన్న యూపీఏ వన్ ప్రభుత్వంలో బై యట నుండి మద్దతు ఇచ్చిన వామపక్ష ఎర్రజెండా పార్టీలు ఒత్తిడితో జాతీయ ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగిందని కోట్లాదిమంది ప్రజలు ఈ దేశంలో వంద రోజులు పని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారని చట్టాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు, సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబు, తంగుల రఘునాథ్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకానికి నిధులు మొత్తం

# కేంద్ర ప్రభుత్వమే భరించాలి




**నర్సీపట్నం ,డిసెంబర్ 19 (మనసులో మాట)..** ఉపాధి హామీ పథకానికి నిధులు మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించాలని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో గల గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ ఉపాధి పథకం పేరును సవరిస్తూ 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని బిల్లు తీసుకురావడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. యూపీఏ 1 లో వామపక్ష పార్టీల ఒత్తిడితో ఉపాధి పథకాన్ని చట్టం చేయించి, దేశవ్యాప్తంగా అమలు చేయించడం జరిగిందని, అప్పటినుంచి దేశంలో కోట్లాది మంది పేద ప్రజలు ఈ పథకాన్ని ఆధారం చేసుకుని జీవిస్తున్నారన్నారు. కరోనా వంటి కష్ట కాలంలో పేదలు బతకడానికి ఎంతో ఆసరాగా నిలిచిందని చెప్పారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి అనేక కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నేడు ఉపాధి పథకం నిర్వహణ బాధ్యతనుండి పూర్తిగా తప్పుకునేందుకు 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు బరాయించాలని, అలాగే పథకం యొక్క పేరులో మహాత్మను తొలగించడానికి బిల్లు తీసుకురావడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టే ఉపాధి పథకం నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకోవాలని చూడటం దుర్మార్గమన్నారు. కావున ఉపాధి పథకాన్ని సంరక్షించుకోవడానికి దేశంలో ఉన్న పేదలు అందరూ కలిసి ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.గౌరి, కేవి. సూర్యప్రభ, ఈరెల్లి చిరంజీవి, డి. శివ, ఆర్.గోవిందు, కే.నానాజీ పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్లో తూనికలు కొలతలు శాఖ తనిఖీలు...




**అనకాపల్లి టౌన్, డిసెంబర్ 19 మనసులో మాట..** లీగల్ మెట్రాలజీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు జాతీయ వినియోగదారులు దినోత్సవం పురస్కరించుకొని వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం అనకాపల్లిలోని రైల్వే స్టేషన్ నందు కూల్ డ్రింక్స్ , ఇతర తినుబండారంలో ఎమ్మార్పీ కన్నా అధికంగా విక్రయించుచున్న వ్యాపారస్తులపై నాలుగు కేసులు నమోదు చేయడమైనధని జిల్లా అధికారి, అసిస్టెంట్ కంట్రోలర్ బి.రామచంద్రయ్య తెలిపారు . రైల్వేస్టేషన్లో అధిక ధరలకు తినుబండారాలు కూల్ డ్రింక్స్ 10 నుండి 20 రూపాయలు అధికంగా అమ్ముతున్నారన్న ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు నిర్వర్తించామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు విక్రయంపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని హెచ్చరించి అవగాహన కల్పించడం అయినది అని తెలిపారు అనకాపల్లి బస్టాండ్ లో డిపో మేనేజర్ ఇతర సిబ్బందితో కలిసి ప్రయాణికులకు తూనికలు కొలతల చట్టం 2009 నిబంధనలు పై అవగాహన కల్పించడమైనదనీ అన్నారు., ఈ కార్యక్రమం లో అనకాపల్లి ఇన్స్పెక్టర్ వి.రామారావు , నర్సీపట్నం ఇన్స్పెక్టర్ డి .అనురాధ సిబ్బంది. పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్-1 విశాఖపట్నంలోనే కొనసాగించాలని కోరుతూ బిటిఎ డిమాండ్...



**పెదబయలు డిసెంబర్ మనసులో మాట :** అల్లూరి సీతారామరాజు జిల్లా విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలోని ఉంటుంది. జోన్ -1 పరిధిలోనే ఉంటుంది అల్లూరి జిల్లా విశాఖపట్నం జిల్లా రెండు భౌగోళికంగా చాలా దగ్గర సమీపంలో ఉంటుంది. అల్లూరు జిల్లా నుండి జోన్ -1 పరిధికి వెళ్లాలంటే సుమారు 80 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. అన్ని విధాలుగా ప్రజలకు విద్యార్థులకు ఉద్యోగస్తులకు చాలా ఉపయోగకరంగా ఉండే ప్రాంతం. ఉద్యోగం చేయాలన్న, విద్యార్థులు చదువుకోవాలన్న, మెడికల్ పర్పస్ ట్రీట్మెంట్ చేయించుకోవాలన్నా పరిపాలనవిధానంగా అన్ని విధాలుగా జోన్-1 అనుకూలంగా ఉంటుంది. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లా విశాఖపట్నం పరిధిలోనే అల్లూరి జిల్లా ఉంది. 15-12-2025.ది న గెజిట్ లో అల్లూరిజిల్లా జోన్-2లో ఉంటుందని రావడం జరిగింది. జోన్-2 ప్రాంతానికి వెళ్లాలంటే సుమారుగా 300 నుండి 400 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతం అల్లూరి జిల్లాకు ఎటువంటి సంబంధం ఉండదు. దీనివలన ప్రజలకు ఉద్యోగస్తులకు పరిపాలన విభాగానికి అన్నివిధాలుగా అసౌకర్యంగా ఇబ్బందిగా ఉంటుంది. కావున దయచేసి ప్రభుత్వం దీనిని పరిశీలించి అల్లూరి జిల్లాను ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోనే అనుసంధానం చేస్తూ జోన్ -1 లోనే కొనసాగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వల్ల. సలీమ్. జనరల్ సెక్రెటరీ. కర్రన్న. వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ వేణుగోపాల్ మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మేశ్వరి. సెక్రెటరీ నాగేంద్ర పాల్గొన్నారు.

## టీడీపీ ప్రజా దర్బార్ లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన పప్పల



**అచ్చుతాపురం, మనసులో మాట డిసెంబర్ 19 :** మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి, అచ్చుతాపురం మండల సమావేశం జరిగింది. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంతటి గ్రామానికి చెందిన తుట్ట సన్యాసమ్మకు రూ.81,799, దోసూరు గ్రామానికి చెందిన పెదపాటి సీతారత్నంకు రూ.41,084 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.

ప్రజా దర్బార్లో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, మండల అధ్యక్షులు పీలా తులసిరామ్, లాలం భరత్, గొర్లి శివన్నారాయణమూర్తి, యువ నాయకులు ప్రగడ రాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయరామరాజు, మాజీ మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి వెంకటరమణ, పొనమల్ల కొండబాబు, రాజాన నానాజీ, వియ్యపు నానాజీ, ఎంపిటిసిలు నీరుకొండ నర్సింగరావు, పల్లి వెంకటరావు, పతివాడ చిన్నయ్య నాయుడు, కాండ్రేగుల వెంకటరమణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పై కేంద్రం వ్యతిరేకంగా

# నల్ల రిబ్బన్ల తో నిరసన




**అచ్చుతాపురం, మనసులో మాట డిసెంబర్ 19 :** కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్ట స్ఫూర్తిని దెబ్బతీస్తూ చేస్తున్న మార్పులకు వ్యతిరేకంగా అచ్చుతాపురంలో గాంధీ విగ్రహం వద్ద సిపిఎం నాయకులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధిని హక్కుగా కాకుండా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పథకంగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఇప్పటివరకు ఉపాధిహామీ అమలుకు కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు కేటాయిస్తుండగా, కొత్త మార్పులతో కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన భారాన్ని రాష్ట్రాలపై మోపుతున్నారని తెలిపారు.

మన రాష్ట్రంలో ఏడాదికి సుమారు రూ.7 వేల కోట్ల ఖర్చు ఉండగా, ఇందులో రాష్ట్రం రూ.2,800 కోట్లు భరించాల్సి వస్తుందని, ఇది రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతుందని అన్నారు. దీని వల్ల ఉపాధిహామీ పనులకు కేంద్ర నిధుల్లో కోత తప్పదని హెచ్చరించారు.

2005 చట్టం ప్రకారం ఇతర పనులు లేనప్పుడు ఏడాదికి 100 రోజుల పని పొందే హక్కు ఉండగా, ఇప్పుడు ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాంతాల్లో మాత్రమే 60 రోజులు పని కల్పించేలా చట్టాన్ని మార్చారని విమర్శించారు. 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం చెబుతున్నా, దానికి తగిన నిధుల హామీ లేదన్నారు.

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చి మతపరమైన రంగు పులిమే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పనిస్థలాల్లో ప్రమాదాలు జరిగినా, కనీస సౌకర్యాలు లేకపోయినా, వేతనాలు ఆలస్యమైనా రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అంటూ కేంద్రం తప్పుకుంటోందని మండిపడ్డారు.

ఈ మార్పులకు వ్యతిరేకంగా ఉపాధి కూలీలు అందరూ ఐక్యంగా పోరాడి, ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం కన్వీనర్ ఆర్.రాము, సిపిఎం సీనియర్ నాయకులు కరీ అప్పారావు, బి.రంగారావు, శాఖ కార్యదర్శి కె.సోమనాయుడు, ఆర్.లక్ష్మి, కె.కాసులమ్మ, చెల్లుబోయిన అప్పారావు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమం లో ఎంపీపీ శేషు

**యలమంచిలి డిసెంబర్ 19 మనసులో మాట..** రేగుపాలెం పిహెచ్సిని ఎంపీపీ శేషు శుక్రవారం సందర్శించారు.ఈ నెల 21వ తేదీన ఆదివారం జరుగబోయే పల్స్ పోలియో కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ సిబ్బంది కి, ఆశావర్కర్లకు, అంగన్వాడీ సిబ్బందికి యలమంచిలి మండల అధ్యక్షులు రాజాన శేషు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఏ ఒక్క చిన్నారి కూడా ఈ పల్స్ పోలియో చుక్కలను వేసుకోకుండా ఉండరాదని వైద్య సిబ్బందికి చెప్పారు. అలాగే ప్రతి గ్రామంలో కూటమి నాయకులు అందరినీ కూడా భాగస్వాములుగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగుపాలెం గ్రామ కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేసిన టిడిపి నేతలు



**ఎస్. రాయవరం, డిశంబర్ 19,(మనసులో మాట):** ఎస్సై. రాయవరం మండలం రేవుపోలవరం గ్రామానికి చెందిన దుంగా శంకర్ కు 42 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక డిటిపి నేతలు లబ్దిదారునికి అందచేసారు. రేవుపోలవరం లో శుక్రవారం ఏర్పాటు చేసినకార్యక్రమంలో ఎస్. రాయవరం మండల టీడీపీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరాజు, గుర్రం రామక ృష?, మండల టిడిపి యువత అధ్యక్షులు కోడా లోవరాజు, టిడిపి సీనియర్ నాయకులు కొవిరి బంగారి, బత్తిన జగ్గారావు, గంపల అప్పన్న, ఏరిపల్లి రమణబాబు, వాసుపల్లి అడివిరాజు, ఎరిపల్లి చిట్టిబాబు, దుంగా అప్పలరాజు, మామిడి అప్పలరాజు, దుంగా కుమార్ పాల్గొన్నారు.

## దుర్గా దేవిఆలయం కు బల్లలు, కుర్చీలు వితరణ



**ఎస్.రాయవరం, డిసెంబర్ 19(మనసులో మాట):** ఎస్.రాయవరం గ్ లోని శ్రీ దుర్గాదెవి ఆలయంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమం లో భోజనం చేయడానికి అవసరమైన బోజన టేబుల్స్, కుర్చీలకు అవసరమైన నిధులును గ్రామస్తులు అందచేసారు.గ్రామనికి చెందినదేవవరపు తులసి సూర్య, కర్రి నాగేశ్వరరావు, కర్రి రామ కృష్ణ, కోటి, కర్రి బాబ్జి, కర్రి రంగారావు, కర్రి సూర్యనారాయణ మూర్తి, సాధు సత్యనారాయణ, శివ, కర్రి నాగేశ్వరరావు, పినపాత్రుని దేముళ్ళు, నాగేంద్ర , సింగన లక్ష్మీనారాయణ లు రూ.20 వేలుతో కొనుగోలు చేసి ఆలయానికి అందచేసారు. శుక్రవారం ఉదయం దేవాలయంలో లో ఈ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించి విరాళం అందచేసినదాతలును సోమిరెడ్డి రాజు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోదేవాలయం చైర్మన్ కర్రి ఈశ్వరరావు, కర్రి బాల, కర్రి గాంధి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో జరిగేఅన్న సమారాధన కార్యక్రమంకు కావలసిన ఇతర వస్తువులు కొనుగోలు కు రూ.5 వేలు రూపాయలును సోమిరెడ్డిరాజు అందచేసారు.

## కస్తూరిబాయి పారశాలలో 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



**అచ్చుతాపురం డిసెంబర్ 19 మనసులో మాట:** స్థానిక కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు అమ్మానాన్న సేవా కార్యక్రమాల భాగంగా అధ్యయన సామగ్రిని పంపిణీ చేశారు. చోడపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కర్రి నూకులు, కర్రి నూకాలమ్మ దంపతుల జ్ఞాపకార్థం, వారి కుమారుడు కర్రి నాగేశ్వరావు ఆర్థిక సహకారంతో, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిషా?తులైన ఉపాధ్యాయులు తయారు చేసిన 10వ తరగతి మెటీరియల్ను ప్రతి విద్యార్థికి బహుకరించారు. ఈ సందర్భంగా దాత కర్రి నాగేశ్వరావు మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటివని అన్నారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు ఇదే తొలి మెట్టు అని పేర్కొన్నారు. కావున ఈ దశలో క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి, తమ కెరీర్కు బలమైన పునాది వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెంకే చంటిబాబు, కర్రి అప్పారావు, వడిసెల అర్జున్ రావు, యుటిఎఫ్ అచ్చుతాపురం మండల ప్రధాన కార్యదర్శి సూర్యలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మారిశెట్టి వెంకట అప్పారావు, ఉపాధ్యాయురాలు జె. చంద్రిక, ఐ. పద్మావతి, బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.



## రోలుగుంట పి హెచ్ సి లో పల్స్ పోలియో కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్లు

**రోలుగుంట మనసులో మాట, డిసెంబర్ 19..** అనకాపల్లి జిల్లా రోలుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో ఆశా వర్కర్లకు పల్స్ పోలియోపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం జరిగింది. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం, బూత్ ఏర్పాటు, మొబైల్ టీమ్ పని, ఇంటింటి సర్వే విధానాలు, %ూఖీూ% కేసులు గుర్తింపు వంటి అంశాలపై వివరణాత్మక చర్చ జరిగింది ఆశా వర్కర్లు గ్రామాల్లో పిల్లల లిస్టులు సేకరించి, మిగిలిన పిల్లలకు 22, 23 తేదీల్లో చుక్కలు వేయడానికి సిద్ధమయ్యారు. కార్యక్రమంలో రోలుగుంట పి హెచ్ సి సిబ్బంది, ఏ ఏ ఎన్ ఎమ్ లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్ వేయి విగ్రహ ఏర్పాట్లలో పాల్గొన్న బిజెపి నాయకులు



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 19 (మనసులో మాట): పుట్టిన దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన త్యాగమూర్తి మాజీ ప్రధాని, భారత్ రత్న అటల్ బిహారి వాజ్ పేయా సేవలు కలకాలం గుర్తుంటాయని బిజెపి నాయకులు పేర్కొన్నారు. డైట్ కళాశాల కూడలి లో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వాజ్ పేయి కాంస్య విగ్రహం ఏర్పాటు కు భారీ ఎత్తున జరుగుతున్న ఏర్పాట్లలో బిజెపి నాయకులు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అనకాపల్లిలో విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర పార్టీ ఆలోచన మేరకు ఈ ప్రాంతాన్ని అటల్జీ పార్క్ గా అత్యంత సుందరంగా తీర్చిదిద్ది అభివ ృద్ధి చేయడం జరుగుతుందన్నారు. బ్రహ్మచారి అయిన అటల్ జి తన పరిపాలన కాలంలో చేపట్టిన పథకాలతో దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపిందన్నారు. సువర? చతురుజే రహదారి పథకం, గ్రామీణ రహదారి పథకం, ప్రపంచాన్ని అబ్బురుపరిచిన ప్రోక్రాన్ అను పరీక్షలు, సర్వ శిక్ష అభియాన్, ఆర్థిక సంస్కరణలు ముఖ్యంగా రక్షణ రంగాన్ని బలోపేతం చేయను వంటి అనేక సహావపేతమైన నిర?యాలు తీసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పొలమలశెట్టి నాగేశ్వరరావు, గంగుపాం నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, సంతోషిమాత దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మారిశెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టం సవరించి కార్మికుల కడుపు కోత మిగిల్చిన బీజేపీ

### సీపీఎం పార్టీ హుకుంపేట మండల కమిటీ డిమాండ్



**డిసెంబర్ 19 (మనసులు మాట)..** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం సూర్తిని దెబ్బతీస్తూ చేస్తున్న సవరణలకు నిరసనగా సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హుకుంపేట మండలంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజన సంఘం మండల కార్యదర్శులు టి. క ృషా?రావు, కె. అప్పారావు ఆధ్వర్యంలో అడ్డుమండ పంచాయితీ సన్యాసమ్మపాలెం గ్రామంలో, అలాగే సీపీఎం మండల కార్యదర్శి వి. లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో రంగసింగపాడులో నిరసనలు చేపట్టారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టాన్ని కేవలం ఒక పథకంగా మార్చి, బడా కార్పొరేట్ కంపెనీలకు దాసోహం చేస్తున్నదే బీజేపీ ప్రభుత్వ విధానమని విమర్శించారు. కోట్లాది మంది ఉపాధి కూలీలకు ఇది తీరని ద్రోహమని పేర్కొన్నారు. చట్ట సవరణల పేరుతో పని దినాలు తగ్గించి, కూలీలపై కోత విధించడం ద్వారా కార్మికుల కడుపు కోతకు కారణమవుతోందన్నారు. బీజేపీ ప్రభుత్వం చేసిన ఉపాధి హామీ చట్ట సవరణలను వెంటనే విరమించుకొని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొర్ర అప్పారావు, వి. రాంబాబు, పి. మత్యరాజు, టి. విశ్వనాథపడల్, ఎస్. వెంకట్రావు, జి. బాబురావు, సోబన్‌బాబు, పి. బొంజుబాబు తదితరులు,

### పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ, పాడేరు మెడికల్ కళాశాలలో

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

### - సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ



**పెదబయలు డిసెంబర్ మనసులో మాట :** రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పిపిపి విధానాన్ని జివో నెం: 590, 107 108లు రద్దు చేయాలని కోరుతూ ఈరోజు పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ:ప్రభుత్వ నూతన వైద్య కళాశాలల్లో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర?యం అత్యంత ప్రమాదకరమైనది. ఈ విధానం సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద, మధ్యతరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుంది. ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై, సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్య. రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నంబర్ 590ని జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇది కేవలం వైద్య విద్య వెనుక ఉన్న సామాజిక లక్ష్యాన్ని కాకుండా, ఆ విద్యకు అనుబంధమైన ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందే పేద ప్రజల వైద్య సేవలకు కూడా దూరం కలిగిస్తుంది. ప్రభుత్వ రంగంలోని స్థిరమైన ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువతకి అందకుండా పోతాయి. ప్రజల ఆరోగ్య హక్కులు, ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థలు విచ్ఛిన్నమవుతాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం: 590 విడుదల చేయడం ద్వారా మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం పాడేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావడం దుర్మార్గం.గత వైసిపి ప్రభుత్వం కొత్తగా 17 వైద్య కళాశాలల ఏర్పాటుతో రాష్ట్రంలో వైద్య సీట్ల సంఖ్య పెరుగుతుందని, వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశించడం జరిగింది. కాని గత ప్రభుత్వం జివో నెం: 107, 108లు తీసుకొచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా ఆయా మెడికల్ కాలేజీలలో సీట్లను భర్తీ చేయాలని నిర?యించింది. జివో నెం: 107, 108 రద్దు చేయాలని వామపక్ష, విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా ఉద్యమించాయి. యాజమాన్య కోటా సీటుకు రూ.12 లక్షలు, ఎన్ఆర్ కోటా సీటుకు రూ.20 లక్షలు వసూలు చేస్తున్నారంటూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా విమర్శించాయి. కాని అధికారం చేపట్టాక అదే కూటమి పార్టీలు జివోలు 107, 108ను రద్దు చేయకపోగా వైద్య విద్యను పిపిపి విధానంలో పూర్తిగా ప్రైవేటుకు అప్పగించేందుకు నిర?యం తీసుకోవడం అన్యాయం.మెడికల్ కాలేజీల పిపిపి విధానం వలన ప్రభుత్వ భూములు, భవనాలు, వసతులు, కాలేజీల ఆసుపత్రులు దాదాపు 60 ఏళ్లపాటు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్ళిపోతాయి. మొత్తం 1,500 సీట్లు త్వరగా అందుబాటులోకి వస్తాయని, అందులో 75 శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద పేదలకు లభిస్తాయని ప్రభుత్వం చెబుతున్నా, 25 శాతం యాజమాన్య కోటా సీట్లను (375 సీట్లు) ఒకొక్కటి రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు విక్రయించే అవకాశం ఉంది. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలకి వైద్య విద్య అందని ద్రాక్షగా మారడమేగాక వైద్యవిద్యలో నాణ్యత, పారదర్శకత లోపించే ప్రమాదముంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 70 శాతం పడకలు ఉచిత వైద్యసేవల కోసం అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం చెబుతున్నా, మిగిలిన 30 శాతం చెల్లింపు పడకల కారణంగా అత్యవసర పరిస్థితులలో పేదలకు చికిత్స అవకాశాలు తగ్గే ప్రమాదముంది. ప్రజలకు ఆరోగ్య సేవ లోపిస్తుంది.పేద, రిజర్వేషన్ వర్గాలకు వైద్య విద్య సీట్లు అందకుండా పోతాయి. ఇది ప్రభుత్వ ఉద్యోగ భద్రతను, రిజర్వేషన్ హక్కులను బలహీనపరచడమే.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి జీవో నెం: 590 తక్షణమే ఉపసంహరించాలి. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జివోలు 107, 108లను రద్దుచేయాలి. నూతన వైద్య కళాశాలలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి, నిర్వహించాలి. వాటిని శాశ్వత ప్రభుత్వ, ప్రజా ఆస్తులుగా నిలిపి, పేద ప్రజల వైద్య విద్య హక్కును, సామాజిక న్యాయాన్ని, భవిష్యత్ తరాల అవకాశాలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ నేపథ్యంలో వైద్యవిద్యను ప్రైవేటు శక్తుల కబంధ హస్తాల నుండి కాపాడుకునేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కూడ రాధాక ృష?, పెట్ల పోతురాజు, సింహాచలం, ఉల్లి సూరిబాబు, అమర్, దేవుళ్ళు పాల్గొన్నారు.

### మహిళలు మరియు స్థానిక సంఘాలకు సాధికారత కల్పించడానికి గంగవరంలో

# అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్



**గాజువాక (మనసులోమాట)డిసెంబర్ 19..** అదానీ గంగవరం పోర్టు, అదానీ ఫౌండేషన్ సహకారంతో, దాని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి యస్ ర్) కార్యక్రమాలలో భాగంగా గంగవరంలో అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఏ స్ డి సి) ప్రారంభించింది. స్థానిక సమాజాలలోని యువత మరియు మహిళలు పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను పొందడంలో మరియు జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచడంలో సహాయపడటానికి నిర్మాణాత్మక శిక్షణా కార్యక్రమాలు మరియు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడానికి ఈ నైపుణ్య అభివ ృద్ధి కేంద్రం రూపొందించబడింది.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ మరియు అదానీ ఫౌండేషన్‌లకు చెందిన సీనియర్ నాయకత్వం, గ్రామ నాయకులు, కమ్యూనిటీ ప్రతినిధులు, శిక్షకులు మరియు ఉత్సాహభరితమైన విద్యార్థులు హాజరయ్యారు. వారి ఉనికి సమ్మిళిత వ ృద్ధి మరియు సమాజ అభివ ృద్ధి పట్ల అదానీ గ్రూప్ యొక్క బలమైన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, స్కిల్ ఇండియా మిషన్ మరియు అదానీ గ్రూప్ యొక్క దేశ నిర్మాణ దార్శనికతకు అనుగుణంగా, శిక్షణ పొందినవారికి నిర్మాణాత్మక శిక్షణ, ఆచరణాత్మక అనుభవం మరియు నిరంతర మద్దతును అందిస్తుంది. ఈ కేంద్రం ఈ ప్రాంతంలో సమ్మిళిత వ ృద్ధి మరియు స్థిరమైన అభివ ృద్ధిని పెంపొందించుకుంటూ ఉపాధి పొందగల ప్రతిభను స ృష్టించడంపై ద ృష్టి పెడుతుంది.

ఈ సందరరేగా అదానీ గంగవరం పోర్ట్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ మహిళలు మరియు యువతకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించే మరియు స్థిరమైన జీవనోపాధికి మద్దతు ఇచ్చే పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించడం ద్వారా సాధికారత సాధించడానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని అన్నారు. సాధికారత మరియు దీర్ఘకాలిక సామాజిక-ఆర్థిక వ ృద్ధిని పెంపొందించే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు అదానీ ఫౌండేషన్ నిబద్ధత. స్థానిక సమాజం మరియు విద్యా భాగస్వాముల నిరంతర విశ్వాసం మరియు మద్దతు కోసం వారికి క ృతజ్ఞతలు తెలిపారు.

# దారకొండ పంచాయతీ విభజనకు గ్రామసభ ఆమోదం

### మూడు పంచాయతీలుగా ఏర్పాటుకు తీర్మానం



**గూడెం/సీలేరు డిసెంబర్ 19:( మనసు లో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా: ప్రభుత్వ నిబంధనలు, భౌగోళిక పరిస్థితులు మరియు ప్రజల సౌకర్యార్థం అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ గ్రామ పంచాయతీని మూడుగా విభజించాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం దారకొండ గ్రామ సర్పంచ్ నడిగొట్ల రాజు అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో ప్రజల అభిప్రాయాలను సేకరించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జీవో 97 అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు జీవో ఎం.ఎస్. నంబర్ 97 ప్రకారం.. ప్రస్తుత దారకొండ పంచాయతీలోని గ్రామాల సరిహద్దులు, జనాభా ప్రాతిపదికన పరిపాలన సౌలభ్యం కోసం ఈ విభజన ప్రతిపాదనను సిద్ధం చేశారు. ప్రస్తుతం ఈ పంచాయతీ పరిధిలో 34 గ్రామాలు ఉండటంతో, మారుమూల ప్రాంతాల ప్రజలకు పాలన చేరువ కావాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామసభలో చర్చించిన అనంతరం ప్రజాభిప్రాయం మేరకు దారకొండ పరిధిలోని 10 గ్రామాలను కలిపి, గంగవరం రెవెన్యూ గ్రామాన్ని కేంద్రంగా చేసుకుని నూతన పంచాయతీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మరో 12 గ్రామాలను విడదీసి, కొంగపాకలు రెవెన్యూ గ్రామం కేంద్రంగా కొత్త పంచాయతీ ఏర్పాటుకు సభ ఆమోదం తెలిపింది. మిగిలిన గ్రామాలను దారకొండ కేంద్రంగా కొనసాగించనున్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ లను తెరిపించాలి

### - అనకాపల్లి జిల్లా సిపిఎం కార్యదర్శి జి. కోటీశ్వరరావు

**అనకాపల్లి, డిసెంబర్ 19 (మనసు లో మాట):** జిల్లాలో మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించాలని, బల్క్ డ్రగ్ పార్కును రద్దు చేయాలని రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ కార్యదర్శి జి. కోటీశ్వరరావు ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. జిల్లా లో సహకార రంగంలో కీలక పాత్ర పోషించిన తాండవ, ఏటికొప్పాక, తమ్మపాల, గోవాడ షుగర్ ఫ్యాక్టరీలు మూతపడడంతో వేలాది మంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయారన్నారు. అధికారం చేపట్టిన తరువాత ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ వద్ద జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి స్వయంగా షుగర్ ఫ్యాక్టరీ లను ఆధునీకరించి తెరిపిస్తామని ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదన్నారు. ఈ ఏడాది గోవాడ ఫ్యాక్టరీ క్రషింగ్ నిలిపివేయడంతో చెరుకు ను శ్రీకాకుళం జిల్లా సంకిలి చక్కెర కర్మాగారానికి బలవంతంగా తరలించే పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు. గోవాడ ఫ్యాక్టరీ టన్నుకు 3151 రూపాయలు చెల్లించగా, ఈ ఏడాది సంకిలి యాజమాన్యం రవాణా ఖర్చులు మినహాయించి కేవలం 2800 రూపాయలు మాత్రమే చెల్లిస్తామని చెబుతోందన్నారు. కాగా రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు నేటికీ చెల్లించకపోవడంతో వారు ఆర్థికంగా తీవ్ర కష్టాల్లో ఉన్నారన్నారు. షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తే వేలాది కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది, జిల్లా ఆర్థికంగా బలపడుతు ందన్నారు. అందువల్ల వెంటనే మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి తెరిపించాలన్నారు. ఇదిలావుంటే నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు చేయాలనే నిర్ణయం ప్రజా వ్యతిరేకమైనదన్నారు. ఈ ప్రాజెక్టుతో పర్యావరణంకు తీవ్ర విఘాతం కలుగుతుందని స్థానిక ప్రజలు, మత్స్యకారులు వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి అభిప్రాయాలను పట్టించుకోకుండా ముందుకు సాగడం అన్యాయన్నారు. ఏదేమైనా మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీ లను తెరిపిస్తున్నట్లు ప్రకటించాలని కోటీశ్వరరావు పేర్కొన్నారు.

# కొయ్యూరులో గిరిజన హక్కులు-చట్టాలపై అవగాహన సమావేశం

### - ముఖ్య అతిథిగా హాజరైన కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్

**కొయ్యూరు, డిసెంబర్ 19 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గిరిజన హక్కులు%-%చట్టాలపై అవగాహన సమావేశంలో కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ పాల్గొని పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం సహా పలు కీలక చట్టాలపై వివరించారు. గ్రామస్థాయిలో చట్టాలను సక్రమంగా అమలు చేయడంలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు.ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పీసా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గిరిజనుల హక్కులు, గ్రామ పాలనలో వారి భాగస్వామ్యం, చట్టాల ద్వారా లభించే ప్రయోజనాలపై పీసా ఎంఓటీ అవగాహన కల్పించారు.గ్రామాల్లో కొనసాగుతున్న నాటుసారా తయారీ, వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు. నాటుసారా వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనుమతులు లేకుండా జరిగే మైనింగ్, అక్రమ తవ్వకాలు వంటి కార్యకలాపాలకు పీసా కమిటీ సభ్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ సంతకాలు పెట్టవద్దని, గిరిజన భూములు, అటవీ సంపద పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. పీసా



చట్టానికి విరుద్ధంగా జరిగే చర్యలను గ్రామస్థాయిలోనే అడ్డుకోవాలని సూచించారు.గ్రామ సభల నిర్వహణ విధానం, గిరిజన ప్రాంతాల్లో అమలు కావాల్సిన ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పీసా కమిటీల కీలక పాత్రపై సమావేశంలో వివరించారు.



## గ్రామ మాస్టర్ ప్లాన్ పై మండల కేంద్రంలో సమావేశం

**రోలుగుంట మనసులో మాట డిసెంబర్ 19..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండల కేంద్రంలో గ్రామ మాస్టర్ ప్లాన్ తయారీ నిమిత్తం సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ తారకనాథ్ మజుందర్, డాక్టర్ గార దాస్ మహాపాత్రలతో కూడిన ఖరగ్పూర్ బ ృందం "హాజరయ్యారు.ఈ సందరరేగా ఐఐటి ఖరగ్పూర్కు చెందిన నిపుణుల బ ృందం గ్రామంలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాల స్థితిగతులపై పంచాయతీ సెక్రటరీ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామం అన్ని రంగాలలో మౌలికంగా అభివ ృద్ధి చెందేందుకు అవసరమైన అంశాలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏవో లక్ష్మి మరియు పంచాయతీ సెక్రటరీలు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు తదితరులు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామాల సమగ్రాభివ ృద్ధికి ఈ మాస్టర్ ప్లాన్ కీలకంగా ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

### సీఐటీయూ అఖిలభారత మహాసభలను

# జయప్రదం చేయండి



**దుంబ్రిగుడ , డిసెంబర్ 19, (మనసులో మాట)..** జనవరి 4వతేదీన విశాఖపట్నంలో అఖిల భారత మహాసభలు జరుగుతుందని, అందరు విరాళాలు ఇచ్చి మహాసభను జయప్రదం చేయాలనీ సీఐటీయూ అల్లూరి జిల్లా ఉపాధ్యాక్షులు ఎస్బి. పోతురాజు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దుంబ్రిగుడ మండలం అరకు సంతలో శుక్రవారం ప్రతి ఒక్క వ్యాపారస్తులు, చిల్లర దుకాణం వద్ద విరాళాలు సేకరించారు. కార్మికోద్యమాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు చేయూత అందించాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని చెప్పారు. కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్ ను తీసుకొని వచ్చి పనిభారం పెంచిందని చెప్పారు. బడా పెట్టుబడి దారులకు అనుకూలమైన చట్టాలు అమలు చేసి, కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడమే పనిగాపెట్టుకున్నారనీ ఎద్దేవ చేశారు. కార్మికులు, రైతులు మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గసబ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్, వార్డ్ మెంబర్ పాంగి. సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు పాంగి. డొంబు, పాంగి. మోహన్ దాస్, రామక ృష?, కేశవ రావు, తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు రెండేళ్లు సంబరాలు జరుపుకున్న కూటమి నేతలు




**పాయకరావుపేట డిసెంబర్ 19 మనసులో మాట..** మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తయిన సందరరేగా పాయకరావుపేట టిడిపి కార్యాలయంలో కూటమి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన నాయకులు తోట నగేష్,టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరీ,మల్లపురెడ్డి రామకుమారి,తెలుగు యువత మండల అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర,మజ్జూరి నారాయణరావు,నారపురెడ్డి పద్మావతి,వేములపూడి అప్పారావు,ఆది రాజన్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పేయ్ విగ్రహావిష్కరణకు కార్యకర్తలు తరలి రావాలి



**చీడికాడ, డిసెంబర్ 19, (మనసులో మాట)..** మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయ్ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమానికి మండలానికి చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తగిలి రావాలని బిజెపి సీనియర్ నాయకులు యర్రా వెంకట్రావు మండల బిజెపి అధ్యక్షుడు పాతాళం బాలక ృష? కోరారు మండల కేంద్రమైన చీడికాడలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు వివిధ వాహనాలతో కార్యకర్తలు నాయకులు తో కలిసి అనకాపల్లికి ర్యాలీతో బయలుదేరడం జరుగుతుందన్నారు మధ్యాహ్నం ఒంటిగంటకు బిజెపి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు కార్యకర్తలు చీడికాడ సావిడి వద్దకు రావాలని వారు కోరారు అనకాపల్లి రింగ్ రోడ్ లో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయ్ విగ్ర అవిస్కరణ శనివారం మధ్యాహ్నం జరుగుతుందన్నారు సుపరిపాలన యాత్రలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు నాయకులు కార్యకర్తలుతో ఈనెల 20 మధ్యాహ్నం చీడికాడలో బైక్ ర్యాలీతో అనకాపల్లి ఎంపీ కార్యాలయానికి వెళ్లడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో నియోజవర్గ ప్రచార కమిటీ కన్వీనర్ శివాజీ రాజు రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ రెడ్డి కొండబాబు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# పచ్చని ప్రకృతికి నిలయం

# గిరివినాయక ఎకో టూరిజం




**విజయనగరం:(మనసులోమాట): డిసెంబర్19:** ప్రక ృతి ఒడిలో సేదతీరాలనుకునే పర్యాటకుల కోసం విజయనగరం జిల్లాలో ఒక అదుతేమైన వేదిక ఎంతగానో ఆకర్షిస్తోంది. వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న 'గిరి వినాయక ఎకో టూరిజం' పచ్చని అడవులు, కొండల మధ్య, తాటిపూడి రిజర్వాయర్ ఒడ్డునే పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, దానిని ఆనుకొని తాటిపూడి రిజర్వాయర్ అందాలు చూపరులకు కళ్ళు తిప్పుకోనివ్వవు. ఈ సుందర ద ృశ్యాలమధ్య అటవీశాఖ నిర్మించిన పది కాటేజీలు పర్యాటకులకు మర్చిపోలేని ఆతిథ్యాన్ని అందిస్తున్నాయి. ప్రక ృతి ఒడిలో బస: గిరి వినాయక కాటేజీలు పట్టణ కాలుష్యానికి దూరంగా, ప్రశాంతమైన వాతావరణంలో గడపాలనుకునే వారి కోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. పది కాటేజీలు పచ్చని కొండ పాదాలపైనే నిర్మించారు. చట్టూ చెట్లు, ఎదురుగా తాటిపూడి రిజర్వాయర్ అందాలు మైమరపింపజేస్తున్నాయి. కాటేజీల నిర్వహణ అంతా ఇడిసి ఆధ్వర్యంలో గిరిజనులే చూస్తుండటం ఇక్కడి విశేషం. వసతి సౌకర్యం: పర్యాటకుల కోసం అటవీశాఖ నిర్మించిన మొత్తం 10 విడి కాటేజీలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో కాటేజీలో రెండు బెడ్‌రూములు, ఆధునిక సౌకర్యాలన్నీ ఉన్నాయి. ఒక చిన్నకుటుంబానికి ఒక కాటేజీ సరిపోతుంది. అతిధులు కావాల్సిన బొంగు చికెన్ లాంటి ఆహార పదార్థాలను వేడివేడిగా అందించేందుకు ఇక్కడ అన్ని సౌకర్యాలతో రెస్టారెంట్ సదుపాయం కూడా ఉంది. కాటేజీ అద్దె రోజుకు రూ. 2,500/- మాత్రమే. సేంద్రీయ పంటలతో ఆహార పదార్థాలను తయారు చేయడం ఇక్కడ ప్రత్యేకత. మీటింగ్ హాల్: ఆఫీసు సమావేశాలు లేదా కుటుంబ వేడుకల కోసం విశాలమైన మీటింగ్ హాలు సౌకర్యం కూడా ఇక్కడ ఉంది. కార్పొరేట్ మీటింగులకు సైతం ఇది అనుకూలం. పుట్టినరోజు లాంటి చిన్నచిన్న వేడుకలు సైతం చేసుకొనే అవకాశం ఇక్కడ ఉంది. మీటింగ్ హాలు అద్దె కేవలం రూ.5,000 మాత్రమే. ముందుగానే చెబితే కావాల్సిన ఆహార పదార్థాలను ఇక్కడే తయారుచేసి అందిస్తారు. అందుకే కొంతమంది ఇక్కడ ఆహారం కోసం విశాఖపట్నం లాంటి దూర ప్రాంతాలనుంచి కూడా ఇక్కడికి వస్తుంటారు. ఎదురుగా ఉన్న రిజర్వాయర్‌లో పట్టిన చేపలను మన కళ్లముందే వండి వడ్డించడం అదనపు ఆకర్షణ. మధురానుభూతిని మిగిల్చేలా....గిరివినాయక కాటేజీలవద్ద కేవలం వసతి మాత్రమే కాకుండా, గిరిజన సంస్క ృతిని ప్రతిబింబించేలా ఇక్కడ ప్రత్యేక కార్యక్రమాలను సైతం నిర్వహిస్తారు. గిరిజన న ృత్యాలు: స్థానిక గిరిజనుల సంప్రదాయ థింసా న ృత్యం, మయూరి న ృత్యం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. అతిథుల కోరిక మేరకు వీటిని ఏర్పాటు చేస్తారు. క్యాంప్ ఫైర్: చలి రాత్రుల్లో స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందించడానికి క్యాంప్ ఫైర్ సౌకర్యం ఇక్కడ అందుబాటులో ఉంది. ట్రెక్కింగ్: సాహస ప్రియుల కోసం కాటేజీల సమీపంలో అదుతేమైన ట్రెక్కింగ్ పాత్ (కొండ మార్గం) ఉంది. ప్రకృతిని ఆస్వాదిస్తూ కొండలు ఎక్కడం మర్చిపోలేని అనుభూతినిస్తుంది. చేరుకోవడం ఇలా :అందమైన ఈ ఎకో టూరిజం కేంద్రం ప్రధాన నగరాలకు చాలా దగ్గరగా అందుబాటులో, రవాణా పరంగా అనుకూలమైన చోట ఉంది. ఇది విజయనగరం నుంచి 32 కిలోమీటర్లు, విశాఖపట్నం నుంచి 70 కి.మీ. ఎస్. కోట - అరకు రోడ్డు నుంచి 14 కి.మీ. దూరంలో ఉంది. విజయనగరం - ఎస్. కోట జాతీయ రహదారిపై అయితన్నపాలెం జంక్షన్ నుంచి కేవలం 7 కి.మీ. దూరంలోనే కాటేజీలు కొలువుదీరి ఉన్నాయి. ఇక్కడినుంచి కాటేజీలను చేరుకొనేందుకు వేసిన రహదారిని రాకపోకలకు అనుగుణంగా ఇటీవలే బాగుచేశారు. ముందుగానే బుక్ చేసుకోవచ్చు :సెలవులను ప్రక ృతి ఒడిలో ఆనందంగా గడపడానికి, సమావేశాలు, వేడుకలకు ముందస్తుగా ఫోన్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. కాటేజీల కోసం మేనేజర్ శేషు (ఫోన్ నంబర్: 9951972246)ని సంప్రదించాల్సి ఉంటుంది.




## భూగర్భశాస్త్రంలో ఉద్యోగావకాశాలు

# మెండుగా ఉన్నాయి

### - ఇన్‌ఛార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్

**విజయనగరం:(మనసులోమాట): డిసెంబర్19:** సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లోని భూగర్భశాస్త్ర విభాగం, స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో రెండు రోజుల భూగర్భశాస్త్ర మ్యాపింగ్‌పై వర్క్‌షాప్ కమ్ ఫీల్డ్ ట్రైనింగ్ కార్యక్రమం నేడు యూనివర్సిటీ సెమినార్ హాల్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం వర్క్‌షాప్ ఉద్దేశ్యం మరియు ప్రాముఖ్యతను డా. మన్నాల ప్రసాద్ వివరించారు. ప్రారంభోపన్యాసాన్ని భూగర్భ శాస్త్ర విభాగాధిపతి డా. సురేష్ బాబు కలిదిండి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భూగర్భ శాస్త్రం విస్త ృతమైన ఉద్యోగావకాశాలు కలిగిన కోర్సు అని, ఈ విభాగంలో విద్యాభ్యాసం చేయడం ద్వారా ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉద్యోగాలు పొందడమే కాకుండా, స్వంతంగా కన్సల్టెన్సీ సేవలను కూడా నిర్వహించే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రధాన వక్తగా ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం భూగర్భ శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ కె. సత్యనారాయణ రెడ్డి కీలకోపన్యాసం అందించారు. భూగర్భ శాస్త్రంలో మ్యాపింగ్ శిక్షణా శిబిరాల ప్రాధాన్యతను వివరిస్తూ, 3డీ ఇమేజింగ్, జీఐఎస్ వంటి ఆధునిక సాఫ్ట్‌వేర్‌లు బోధన మరియు పరిశోధన రంగాలలో ఎంతగానో ఉపయోగపడతాయని, వీటి ద్వారా బహుళజాతి కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ప్రయోగశాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శాశ్వత క్యాంపస్‌కు మారిన అనంతరం మరిన్ని ఆధునిక పరికరాలను సమకూర్చేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల విభాగాధిపతులు, డా. జి. సూర్యనారాయణ, డా. జి. వీర స్వామి తదితర అతిధి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు పరిశోధకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కాపాడండి సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి




**పరవాడ డిసెంబర్ 19, (మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సవరణలకు నిరసనగా శుక్రవారం పరవాడ మండలం గౌతు లచ్చన్న నగర్ పని ప్రదేశంలో కూలీలతో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగా అండ్ అజివిక్ మిషన్ పేరుతో ఉపాధి హామీ పథకానికి నిర్వీర్యానికి పూనుకున్నారన్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమల చేయనున్నారని ఇప్పటివరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చేసి అవసరాన్ని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని గని శెట్టి విమర్శించారు. గ్రామీణ కూలీలకు మోడీ ప్రభుత్వం చేస్తున్న దృహాన్ని పక్కదారి పట్టించడానికి ఈ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించారని తెలిపారు. పని దినాలు 100 నుండి 125 రోజులకు పెంచినట్లు చెప్పడం ప్రజలను మోసగించడమే అన్నారు ఉపాధి హామీ పథకం అమలులో 60 రోజులు పాటు సెలవులు ప్రకటించడం అంటే కార్మికులకు పెరిగిన దినాలు ఎక్కడ అమలు అవుతాయని ఆయన ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్. రాజారావు, కే మంగ, బి వరలక్ష్మి, వి తేజస్వి, బి సూర్యలక్ష్మి పాల్గొన్నారు

## తోటాడ బహుళ ప్రయోజన సేవా కేంద్రం ను రైతులు సద్వినియం చేసుకోవాలి

### నాగులపల్లి పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ ఎల్లపు వెంకట భాస్కరరావు



**మునగపాక, డిసెంబర్ 19, మనసులో మాట..** మండలంలోని తోటాడ గ్రామంలో గల నాగులపల్లి సహకార సంఘం యొక్కబహుళ ప్రయోజన సేవా కేంద్రం వద్ద సంఘ చైర్ పర్సన్ ఎల్లపు వెంకట భాస్కర్ రావు అధ్యక్షతన రైతు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో భాస్కర్ రావు మాట్లాడుతూ మన స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ప్రోత్సాహంతో మన సహకార సంఘం ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (రైతు ఉత్పత్తి కేంద్రం) మంజూర అయ్యి సభ్యులు గ్రూపులుగా ఏర్పడి వారి ఉత్పత్తులను సదర్ కేంద్రం ద్వారా మార్కెటింగ్ చేయించి సభ్యులకు లాభాలు అందించుట అందించుట మరియు వారికి ఆర్థిక సహకారం మరియు ప్రతి ఒక్క సభ్యులు 2000 రూపాయలు చెల్లించి బోనస్ లు పొందవచ్చునని తెలిపారు. మరియు సదర తోటాడ గ్రామంలో రైతుల వ్యవసాయ దినుసులు నిలువ చేసుకొని నిమిత్తం 45 లక్షల రూపాయలతో నిర్మించిన బహుళ ప్రయోజన సేవా కేంద్రం ను ఉపయోగించుకోవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో మాజీ మండలాధ్యక్షులు శ్రీ కొయిలాడ వెంకట, తోటాడ గ్రామర్పంచ్ దొడ్డి కోటేశ్వరరావు, కాలవ నీటి సంఘం అధ్యక్షులు శ్రీ జె కె నాయుడు,, ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరు నాయుడు , కాంద్రేగుల వెంకటలక్ష్మి,, మూలపేట పంచాయతీ సర్పంచ్ బి శెట్టి గంగపుల్లయుడు, మాజీ డైరెక్టర్ ఆళ్ళ మహేశ్వరరావు, బుద్ధ రమేష్, దొడ్డిబాలాజీ, గంగాజీ, ఆళ్ల వెంకటేష్,బుద్ధ రాము, దాడి జగన్నాథరావు, దొడ్డి కృష్ణమూర్తి,, మల్ల వెంకటరెడ్డి నాయుడు సహకార సంఘ మాజీ డైరెక్టర్లు పలమర్రి సత్యనారాయణ, రాపేటి పరమేశ్వరరావు. పలమరశెట్టి నాగేశ్వరరావు మరియు సంఘ పర్సన్స్ శ్రీ సుందరపు శ్రీనివాసరావు శ్రీ పంతం సత్య పార్వతి జగదీష్ సంఘ సీఈవో మల్ల స్వామి చంద్ర నాయుడు భారీ స్థాయిలో ఐదు గ్రామాల నుంచి చేసిన సభ్యులు పాల్గొన్నారు.



## కొయ్యూరు మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజన అప్పారావుకు రోడ్డు ప్రమాదం

- నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో చికిత్స
- పరామర్శించిన పార్టీ నాయకులు.

కొయ్యూరు డిసెంబర్ 19 (మనసులో మాట): కొయ్యూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు కు శుక్రవారం ధర్మవరం గ్రామ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన ఆయనను వెంటనే నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రేగటి ముసిలి నాయుడు ఆస్పత్రికి చేరుకుని అప్పారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే సర్పంచులు పొట్టిక పోతురాజు, పెంటమ్మ,త్రినాథ్ పడాల్,కోడా రాజబాబు,పార్టీ రాష్ట్ర నాయకులు నీలాపు సూరిబాబు అప్పారావును పరామర్శించి ధైర్యం చెప్పారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కోటవురట్ల ( మనసులో మాట) డిసెంబర్ 19:** కోటవురట్ల మండలంలో ఈ నెల 21వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారిణి డాక్టర్ ప్రత్యూష విజ్ఞప్తి చేశారు. వైద్య ఆరోగ్య సిబ్బందికి పల్స్ పోలియో నిర్వహణపై కోటవురట్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో అవగాహన కల్పించారు. అనంతరం వైద్యారోగ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ పల్స్ పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 0-5 సంవత్సరాల వయసు కలిగిన బాల బాలికలకు పల్స్ పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియో రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. శత శాతం లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఓలు బుల్లిబాబు, బెన్నయ్య, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునిక కాలంలో యువత మానసిక ఆరోగ్యంపై

# ఎమ్‌విజిఆర్ లో సదస్సు




విజయనగరం:(మనసులోమాట): డిసెంబర్19::మహారాజ్ విజయరామ్ గజపతి రాజ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ యొక్క మహిళా సాధికారత విభాగం (డబ్ల్యు.ఈ.సి), డిసెంబర్ 19, 2025న " అభివృద్ధి చెందడం, కేవలం మనుగడ సాగించడం కాదు: ఆధునిక కాలంలో యువత మానసిక ఆరోగ్యం " అనే అంశంపై ఒక సదస్సుని నిర్వహించింది. ఈ వర్క్షాప్కు రిసోర్స్ పర్సన్ కోరుకొండ సైనిక్ స్కూల్లో అనుభవజ్ఞురాలైన కౌన్సెలింగ్ మనస్తత్వవేత్త. గ్లాడిస్ ఎవాంజెలిన్ రఘుపాత్రుని ఆధ్వర్యంలో జరిగింది. సమస్యలను పెద్దవిగా చేయడం కంటే సమతుల్య మనస్తత్వాన్ని కొనసాగించడం యొక్క ప్రాముఖ్యతను ఎమ్.వి.జి.ఆర్ ప్రిన్సిపాల్ డా. వై.ఎం.సి శేఖర్ విద్యార్థులందరికీ వివరించారు. చాలా మంది వ్యక్తులు తమ భావాలను పంచుకోవడానికి సంకోచిస్తారని, ఇది తరచుగా మానసిక క్షోభకు దారితీస్తుందని మరియు మొబైల్ ఫోన్లను అధికంగా ఉపయోగించడం వల్ల సామాజిక పరస్పర చర్యలు ఎలా తగ్గాయో వివరించారు. సమావేశాన్ని ఉద్దేశించి రిసోర్స్ పర్సన్ శ్రీ గ్లాడిస్ ఎవాంజెలిన్ రఘుపాత్రుని మాట్లాడుతూ, ఒత్తిడిని నిర్వహించడానికి ఆచరణాత్మక మార్గాలను మరియు ఒక నిర్దిష్ట పనిపై ఎలా ద ృష్టి పెట్టాలో వివరించారు. మెరుగైన సమయ నిర్వహణ, మైండ్ఫుల్నెస్ సాధన మరియు సవాళ్ల పట్ల సానుకూల విధానాన్ని అభివృద్ధి చేయడంపై విద్యార్థులు ఆచరించవలసిన పద్ధతులను నొక్కి చెప్పారు. ఈ ఇందులో నేర్చుకున్న ఒత్తిడి నిర్వహణ మరియు ఏకాగ్రత పద్ధతులను అన్వయించమని మరియు రోజువారీ జీవితంలో వారి మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వమని ఆమె విద్యార్థులను కోరుకున్నారు. వర్క్షాప్ సమాచారంగా మరియు ఇంటరాక్టివ్గా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ వర్క్షాప్లో, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా. ఎం. సారా కమలా కుమారి, వివిధ విభాగాల డబ్ల్యు.ఈ.సి కోఆర్డినేటర్లు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ హేవం హరిత విద్యాలయం కార్యక్రమం..



**పెదబయలు డిసెంబర్ మనసులో మాట:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ హేవం హరిత విద్యాలయం కార్యక్రమం అమలు పై జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలను రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయుటకు తగిన రేటింగ్ నిర్దేశించుటకు భాగంగా జిల్లాలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేయడం కొరకు పెదబయలు మండలం నకు ప్రభుత్వం నుండి జవహర్ బాల భవన్ జాయింట్ డైరెక్టర్ అమరావతి.వై. రాఘవ రెడ్డి ఆకస్మికంగా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల పెదబయలు సందర్శించారు. పాఠశాలలో. విద్యార్థుల సామర్థ్యాలు. తెలుగు గణితము ఆంగ్లము పై ఎలా చదువుతున్నారు అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. రాష్ట్రంలో జరుగుతున్న గ్యారెంటీ ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రామును ఎలా అమలు చేస్తున్నారు. అనే అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో పరిశీలించారు. అనంతరం పాఠశాల వంటగది రోజు అమలు చేస్తున్న మెనూ. పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికారమైన ఆహారం. విద్యార్థులకు అందించాలన్నారు. పరిశుభ్ర వాతావరణంలో వంట చేయాలన్నారు. విద్యార్థుల మరుగుదొడ్లను. పాఠశాల కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు.. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల సీత గుంటను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో. 100 రోజుల యాక్షన్ ప్లాన్ ఏ విధంగా అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థుల యొక్క నోట్స్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. గణిత ఉపాధ్యాయునికి వెనుకబడిన విద్యార్థులకు ఏ విధంగా తరగతులు నిర్వహిస్తున్నారు అని వివరంగా అడిగి తెలుసుకున్నారు. జాయింట్ డైరెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ. పదవ తరగతి విద్యార్థులకు కచ్చితంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ విధిగా అమలు చేయాలన్నారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. జాయింట్ డైరెక్టర్ వెంట జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ సమగ్ర శిక్ష. అల్లూరి సీతారామరాజు జిల్లా. ఎం.జ్ఞాన ప్రకాష్ సందర్శించారు. జాయింట్ డైరెక్టర్ మండల విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతూ. మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలకు. పదవ తరగతి విద్యార్థుల యొక్క ప్రత్యేక తరగతుల నిర్వహణ. వాటి అమలు. వెనుకబడిన విద్యార్థులపై. ప్రధానోపాధ్యాయులు మరియు సబ్జెక్టు ఉపాధ్యాయులు ఏ విధంగా యాక్షన్ ప్లాన్

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు










## రాజమహేంద్రవరంలో మంత్రి నారా లోకేష్

# పర్యటన

**– ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాజమహేంద్రవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శుక్రవారం పాల్గొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో వివిధ విభాగాలకు సంబంధించి నూతనంగా నిర్మించిన పలు భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ మెయిన్ గేట్ వద్ద కాలేజీ లోగోను ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ బ్లాక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. హై-గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్ సైన్స్ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించారు. అనంతరం ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ ను ప్రారంభించారు. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా వాల్ ఆఫ్ ఫేమ్ లో సంతకం చేశారు. అనంతరం కాలేజీలో వందేమాతరం మూవ్ వెంట్ మెమోరియల్ ను మంత్రి ఆవిష్కరించారు. వందే మాతరం ఉద్యమానికి ప్రతీకగా సైన్స్ బ్లాక్ వద్ద వందే మాతరం పార్క్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వందే మాతరం ఉద్యమంలో రాజమండ్రి గవర్నమెంట్ కాలేజీ పాత్రను విద్యార్థులు వివరించారు. విదేశీ విద్యార్థుల పరిశోధనల కోసం నూతనంగా నిర్మించిన సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ బిల్డింగ్ ను ప్రారంభించారు. సీవీ రామన్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్ లో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ తో ఇంటరాక్ట్ అయ్యారు. అరకు కాఫీ కేఫ్ ను సందర్శించారు. విద్యార్థులతో సంభాషించారు. అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో రాణించిన కళాశాల విద్యార్థులను అభినందించారు. అటు తర్వాత కాలేజీ లైబ్రరీని సందర్శించారు. రేర్ బుక్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా Some Meditations of Marcus Aurlius Antoninus Presentation ఆంగ్ల పుస్తకాన్ని మంత్రి లోకేష్ కు బహూకరించారు.

**ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి..**

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కాలేజీలో ఆధునిక వసతులను సమకూర్చారు. రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సహకారంతో రూ.32 లక్షల వ్యయంతో కాలేజీ ఆధునిక డిజైన్ తో మెయిన్ అవుట్ గేట్ ఎలివేషన్ ను నిర్మించారు. పూర్వ విద్యార్థి నున్న తిరుమల రావు (తిరుమల ఎడ్యుకేషన్ ఇన్ స్టిట్యూషన్స్), రూసా సంయుక్త సహకారంతో రూ.70 లక్షల వ్యయంతో ఇండిపెండెంట్ కామర్స్ బ్లాక్ ను నిర్మించారు. అదే విధంగా పూర్వ విద్యార్థి డాక్టర్ ఏవీఎస్ రాజు (యూఎస్ఏ), సీపీడీసీ సహకారంతో రూ.11 లక్షలు వెచ్చించి సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ (సీఐఎస్ఆర్) సెంటర్ ను నెలకొల్పారు. హన్సా సొల్యూషన్స్ రూ.1.2 కోట్ల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ ను (ఐఐహెచ్)ను నిర్మించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రూ.55 లక్షలు వెచ్చించి ఏఐ-డ్రైవన్ డిజిటల్ క్లాస్ రూమ్స్, రూ.కోటి వ్యయంతో రీసెర్చ్ అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ (ఆర్ఏఎం) సైన్స్ సెంటర్ అప్ గ్రేడ్, కాలేజీ ఇంటర్నల్ ఫండింగ్ (సీపీడీసీ) కింద రూ.2.2 కోట్ల వ్యయంతో బుద్ధ భవన్ బ్లాక్ విస్తరణ, రూ.1.2 కోట్ల వ్యయంతో టెక్నోస్పియర్ కంప్యూటర్ ల్యాబ్, రూ.27 లక్షలు వెచ్చించి యాంఫీ థియేటర్, రూ.12 లక్షల వ్యయంతో ఇన్నర్ గేట్, సెంట్రల్ ఆర్చ్ ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి గవర్నమెంట్ కాలేజీ (అటానమస్) ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామచంద్రరావు, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై మేఘా స్వరూప్, రాజమండ్రి ఆర్టీఐహెచ్ నోడల్ ఆఫీసర్ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాకు తడి పొడి చెత్త సేకరణకు

# 8 ఎలక్ట్రికల్ ఆటోలు

## మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




**అమలాపురం(మనసులో మాట) డిసెంబరు 19:** ఆంధ్రప్రదేశ్ స్వఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు గ్రామపంచాయతీల నుండి తడి పొడి చెత్త సేకరణ కోసం 8 ఎలక్ట్రికల్ ఆటోలను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఈ ఆటోలను స్థాని కలెక్టరేట్ నందు ఆయా గ్రామ పంచాయతీల కార్య దర్శులకు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క ఆటో సుమారుగా రూ . 3.30 లక్షల అంచనా వ్యయంతో కొనుగోలు చేసి పంచాయతీలకు చెత్త సేకరణ నిమిత్తం సరఫరా చేశామన్నారు. అయినవిల్లి మండలం శానపల్లి లంక, అమలాపురం మండలం భట్నవిల్లి, ముమ్మిడివరం మండలం అన్నంపల్లి మల్కిపురం మండలం మల్కిపురం, రామచంద్రపురం మండలం ఉండూరు, మండపేట మండలం వై సీతానగరం ఆత్రేయపురం మండలం పేరవరం, అంబాజీపేట మండలం జి అగ్రహారం పంచాయతీలకు ఈ ఆటోలను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ డి శాంత లక్ష్మి డిఎల్ పిఓ పి బొజిరాజు ,డిప్యూటీ ఎంపీడీవో టీడీ ఏ శాస్త్రి సూరపరాజు తదితరులు పాల్గొన్నారు.





# లోకేష్ అన్నా..

# ఒక సెల్ఫీ

**- అందరితో ఒక సెల్ఫీ.. ఓకేనా**

రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19: "హలో లోకేష్ అన్నా..ప్లీజ్ ప్లీజ్ ఒక సెల్ఫీ.." అంటూ శుక్రవారం నగరానికి వచ్చిన మంత్రి నారా లోకేష్ తో ఫోటోలు దిగేందుకు కళాశాల విద్యార్థినులు పోటీ పడ్డారు. అయితే లోకేష్ వారందరి వైపు ఒకసారి చూసి చిరునవ్వు నవ్వారు. మీరు ఒక సెల్ఫీ అన్నారు కదా..సరే..మీ అందరితో కలిసి ఒక సెల్ఫీ దిగాలని నాకూ ఉంది. ఓకేనా అంటూ తన మొబైల్ నుంచి విద్యార్థినులు అందరితో ఒక సెల్ఫీ తీసుకున్నారు. అదేంటి సార్..మరి మాకో..ఒక్క సెల్ఫీ సార్..ప్లీజ్ ప్లీజ్ అంటూ లోకేష్ ను బ్రతిమలాడారు. కొందరు బుంగ మూతి పెట్టారు. వారి అభ్యర్థనను తిరస్కరించలేక..సరే రండి అంటూ సాధ్యమైనంత వరకూ అడిగిన ప్రతీ ఒక్కరితో సెల్ఫీ దిగారు. థాంక్స్ అన్నా అని ఎంతో సంతోషించిన విద్యార్థినులతో..నాదొక కోరిక..అడగనా అని లోకేష్ అంటూ.. మీరంతా బాగా చదివి ఉత్తమ ర్యాంకులు సాధిస్తే..నేనే మీతో సెల్ఫీ తీసుకుంటా..అని నవ్వుతూ చెప్పారు. విద్యార్థినులు కూడా తప్పకుండా అన్నా..అని మంత్రి లోకేష్ కు మాటిచ్చారు.



## ఉద్యమ పాత్రికేయ జేఏసీ

# సంకల్ప బలం ఎంత?!

- ▸▸ బ్రోకర్ల ప్రలోభాల ఎరకు ఒక్కొక్కరూ లొంగుతున్నారా?
- ▸▸ ఉద్యమాన్ని నీరు గార్చడానికి కోవర్టులు కీలకపాత్ర పోషిస్తున్నారా?
- ▸▸ బ్రోకర్లతో జత కడితే..అంతే సంగతులు..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** స్వార్థాన్ని వీడితేనే లక్ష్యం చేరవవుతుంది. అవలీలగా విజయాన్ని సాధిస్తాం. కాకపోతే ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే..కష్టమే. పూర్వం మహర్షులు యజ్ఞం చేసేటప్పుడు రాక్షసులు అనేక కుయుక్తులకు పాల్పడి యజ్ఞాన్ని అడ్డుకోవడానికి రకరకాలుగా ప్రయత్నించే వారట. వాటన్నిటినీ తమ తపో శక్తితో నిరుపయోగం చేసి..యజ్ఞం పూర్తి చేసే వారు. చివరిగా పూర్ణాహుతి సమయంలో దేవతలను సంతృప్తి పరిచే ప్రక్రియలో భాగంగా హోమంలో సమర్పించే హవిస్సులను రాక్షసులు స్వీకరించేందుకు యత్నించే వారని పురాణ కథల ద్వారా తెలుస్తుంది. ఇవన్నీ ఎంత వరకూ వాస్తవమనేది పక్కన పెడితే.. ఇప్పుడు రాజమహేంద్రవరం పాత్రికేయుల వ్యవహార తీరు చూస్తే అచ్చం..యజ్ఞం, హవిస్సులు, రాక్షసులు ఇవే గుర్తుకు వస్తున్నాయి. ఇటీవల జరిగిన పరిణామాలు తలచుకుంటే మీడియాలో బ్రోకర్లు ఎంత పట్టు సాధించారో తెలుస్తోంది.

నగరంలో డెల్టా హాస్పిటల్ లో ప్రెస్మీట్ నుంచి మొన్న సత్యప్రసాద్ మాల్ ఓపెనింగ్, ఉపాధ్యాయ సంఘాల సమావేశం.. నిన్న నిర్వహించిన రెయిన్ బో హాస్పిటల్ పునః ప్రారంభోత్సవ కార్యక్రమం వరకూ..ఇలా తెలుసి కొన్ని, తెలియక కొన్ని..బ్రోకర్ల ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. తమకు నచ్చిన పాత్రికేయులకు మాత్రమే రహస్యంగా సమాచారం పంపించి..అంతా గప్ చుప్ గా వ్యవహారాలు చక్కబెట్టేస్తున్నారు. ఈ సంఘటనలన్నీ ఒకటొకటిగా తరచి చూస్తే..దేవతలెవరో, రాక్షసులెవరో..యజ్ఞం భగ్నం చేయడానికి ఎవరు ఎవర్ని ఎలా వల వేశారో, ఆ వలకు ఆకర్షితులై వలలో ఎలా పడ్డారో..ఉద్యమ పాత్రికేయుల ఆవేదన ఏంటో స్పష్టంగా కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. మనసు నిలకడ లేకుంటే.. స్వార్థాన్ని జయించకుంటే..లక్ష్యాన్ని చేరుకోవడం చాలా చాలా కష్టం. ముందు అంతరాత్మ సాక్షిగా ఉద్యమ విలేకరులు ఎవరికి వారు ప్రమాణం చేసుకోవాలి. ఎన్ని ఆటంకాలు, కఠోర పరీక్షలు, సహనానికి ఎవరు ఎన్ని విధాల అవరోధాలు తలపెట్టినా.. దేనికీ లొంగకుండా తలవంచకుండా, ఉద్యమం తరువాతే ఏదైనా అనుకుంటే సగానికి పైగా విజయం సాధించినట్టే. ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలి, అప్పటి వరకూ క్లబ్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి చేతిలో ఉండాలి, లేదంటే క్లబ్ కు అధికారులు తాళం వేయాలి, జర్నలిస్టులందరికీ క్లబ్ లో సభ్యత్వం కల్పించాలి, గత ఆరేళ్ళ ఆడిట్ రికార్డులు సమగ్రంగా పరిశీలించి న్యాయం చేయాలి..ఇవి కదా 'ఉద్యమ జర్నలిస్టుల' డిమాండ్లు. ఇందుకే కదా జేఏసీ ఏర్పాటు. ఒక కార్యాచరణ రూపొందించుకునేందుకే కదా 'ఉద్యమ జర్నలిస్టులు' వరస సమావేశాలు. మరి సమావేశాల స్ఫూర్తితో కార్యాచరణలో భాగంగా..జిల్లా కలెక్టరేట్ కు వెళ్ళి పీజీఆర్ఎస్ లో వినతి పత్రం ఇవ్వడంతో బ్రోకర్ల గుండెల్లో రాయి పడింది. ఎవరెవరు హాజరయ్యారు, అధికారుల స్పందన ఏంటి?, మన వ్యూహం ఏంటి?, అధికారులు సీరియస్ గా చర్యలు తీసుకుంటే మన భవిష్యత్తు ఏంటి?, ఉద్యమ జర్నలిస్టుల వ్యూహాలను ఎలా చిత్తు చేయాలి?, వారిని ఎలా చీల్చాలి?..వీటిపై చాలా వేగంగా కసరత్తు జరుగుతోంది. అవతలి వాడు ఏమి చదివాడు?, ఏ పత్రికలో ఉన్నాడు?, వాడికున్న అర్హతలేంటి?..వీటిపైనే ఉద్యమ జర్నలిస్టుల ఆలోచనలు కానీ..మనమెలా సమర శంఖం పూరించాలనే ఆలోచనలపై సమీక్ష చాలా తక్కువ చేసుకోవడం వలనే 'ఉద్యమ జర్నలిస్టుల' అడుగులు తడబడుతున్నాయి. ఈ తడబాటే..ఎదటి వాడికి పెద్ద వరం. ఉద్యమ జర్నలిస్టుల బలహీనతలను ఆసరాగా చేసుకుని 'ఉద్యమాన్ని' నిర్వీర్యం చేయడానికి టకటకా పావులు కదుపుతున్నారు. జర్నలిస్టులంతా ఒకటే. ఎవరూ శతృవులు లేరు. అందరూ సమానమే. ఇవి మాట్లాడటానికి, వినడానికీ బాగానే ఉన్నా..అందరూ ఇలానే భావిస్తే సమస్యే లేదు. అంతా ఒక్కటే అని కొందరు అనుకుంటే సరిపోదు. ప్రతీ ఒక్కరిలోనూ ఉండాలి. అలా పరిస్థితులు కనబడటం లేదు కాబట్టే..వర్కింగ్ జర్నలిస్టులను రెండుగా చీల్చి..వారి పబ్బం గడుపుకుంటున్నారు. ప్రెస్ క్లబ్ నుంచి తొలగించిన వారు 'ఉద్యమ' బాట పట్టారు. ఒక్క అడుగు వేసే సరికి..అటువైపు బ్రోకర్ల గుండెల్లో దడ మొదలైంది. ఉద్యమ జర్నలిస్టుల ఐక్యత దెబ్బతీసేందుకు వ్యూహాలు సిద్ధమయ్యాయి. జేఏసీలో కీలక పదవులలో ఉన్న వారికి ఎర వేసే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. సత్యప్రసాద్ మాల్ ఓపెనింగ్ కార్యక్రమానికి 'వ్యతిరేక వర్గం'గా ఉన్న కొంతమందిని 'బ్రోకర్ల' జాబితాలో చేర్చారు. అటు తర్వాత రెయిన్ బో హాస్పిటల్ పునః ప్రారంభోత్సవానికి జేఏసీలో కొందరిని విడదీసేందుకు యత్నించారు. ఈ ప్రయత్నంలో బ్రోకర్లదే పై చేయి అయింది. వెనుకా ముందు ఆలోచించకుండా పిలిచిందే తడవుగా వెళ్ళిపోయి.. నిర్వాహకులు ఇచ్చిన జూట్ బ్యాగ్ లతో సంబరపడిపోయారు. అదేంటి...ఎవరో పిలిస్తే మీరెందుకు వెళ్ళారంటే ఎవరి వివరణ వారిది. ఒక ఉద్యమ బాటలో ఉన్నారంటే 'దీక్షా ధారణ' చేసినంత పవిత్రంగా నిర్ణయాలు ఉండాలి. అందరితోనూ చర్చించాలి. లేదంటే..నూకలు ఉన్నాయి కదా అని పావురాలు వాలితే..కథలా ఉంటుంది. అదే సంఘటితంగా ఉంటే.. వలలో చిక్కిన పావురాలు వేటగాడికి చిక్కనట్లే 'ఉద్యమ పాత్రికేయులు' కూడా ఐక్యంగా ఉంటే అనుకున్న లక్ష్యాన్ని అవలీలగా చేరవచ్చు. ఇప్పటికైనా ఉద్యమ పాత్రికేయులు ఏ విషయాన్నైనా పదిమందీ కూర్చుని చర్చించిన తరువాతే నిర్ణయాలను అమలు చేస్తే ఎవరికీ ఎటువంటి ఇబ్బందీ ఉండదు. లేదంటే ఆరంభ శూరత్వమే అవుతుంది. విలువలు కోల్పోయిన జర్నలిస్టులుగా మిగిలిపోతారు. నగరంలో ఏ సమావేశం జరిగినా సరైన ఆహ్వానం పాత్రికేయులకు రాకుండా మధ్య దళారులు, బ్రోకర్ల ద్వారా పిలుపు వచ్చిందంటే..ఒక్కసారి ఆలోచించాలి. బ్రోకర్ల పాత్ర ఏంటో గ్రహించాలి. ఏ వర్గమో ఆరా తీయాలి. మున్ముందు 'వీరంతా మా వారే, ఇదే మా టీమ్' అని చెప్పుకుని దాదాగిరీ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఇలాంటి తలపోటు వ్యవహారాలు ఇప్పుడు అవసరమా?. రైన్ బో ఆసుపత్రి పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉద్యమ పాత్రికేయుల జేఏసీ ప్రతినిధులు వెళ్ళడాన్ని పలువురు పాత్రికేయులలో అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన నగరంలోని కొంతమంది మీడియా బ్రోకర్లు ఆనందంతో చంకలు గుద్దుకుంటున్నారట. కొసమెరుపు ఏంటంటే..మొన్న సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ లో డీఆర్వో కు ఉద్యమ పాత్రికేయులు ఇచ్చిన అర్జీపై జిల్లా అధికార యంత్రాంగం విచారణ చేపట్టిందని తెలిసింది. ఇది శుభ సూచకమని ఉద్యమ పాత్రికేయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విచారణ సమయంలో ఏ రికార్డు కావాలన్నా క్షణాల్లో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని జేఏసీ కన్వీనర్ చేబోలు రాజు తెలిపారు. చూడాలి..ఎవరిది పై చేయి అవుతుందో, మరెన్ని మెలికలు పెడతారో.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## పల్స్ పోలియో విజయవంతం చేయాలి

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 19..** కాకినాడ జిల్లా వ్యాప్తంగా జరగనున్న పల్స్ పోలియో విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యప్రసాద్ యాదవ్, జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి డిఎంహెచ్ఓ డా.జె.నరసింహ నాయక్ ప్రజాప్రతినిధులు పాల్గొని కాకినాడ రామారావు పేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో ప్రారంభిస్తారని జిల్లా ఇంజునైజేషన్ అధికారి డా. సుబ్బరాజు పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం పోలియో దినం నిర్వహణపై వైద్య ఆరోగ్యం, పాఠశాల విద్య, ఐసీడీఎస్,తదితర శాఖల సమన్వయంతో పనిచేస్తామన్నారు. పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 0-5 సంవత్సరాలలోపు ఉన్న సుమారు 1,94,437 లక్షల చిన్నారుల కోసం 1,332 పోలియో బూత్ లను 2,43,120(12,156వైల్స్)ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 61 మొబైల్ టీమ్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని 130 రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు.

అలాగే వైద్య ఆరోగ్యశాఖ నుంచి 1302 పారామెడికల్ స్టాఫ్ 1442 మంది ఆశా వర్కర్లను 1968 మంది అంగన్వాడీ సిబ్బంది 656 మంది ఉపాధ్యాయులు నర్సింగ్ స్టూడెంట్స్ ఇతర వాలంటీర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాలు నూతనంగా ఏర్పడిన హౌసింగ్ కాలనీలు, మత్స్యకార ప్రాంతాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి 0-5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో రెండు చుక్కలు వేసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. మండల కేంద్రాల్లో మైక్ అనౌన్స్మెంట్ గ్రామస్థాయిలో టామ్ టామ్ ద్వారా పోలియో కార్యక్రమంపై విస్త ృత ప్రచారం కల్పించామన్నారు. ఇప్పటికే జిల్లా మండల గ్రామ స్థాయిల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## పవన్ పని తీరు చూసి జనసేనలోకి పితాని రాము



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 19..** జనసేన అధినేత జనసేనాని పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి డిప్యూటీ సీఎంగా కీలకమైన బాధ్యతలు వహించడంతో ఆయన పనితీరు చూసి జనసేన పార్టీలో చేరానని కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామ మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము (రాము) అన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరావు (నానాజీ) సమక్షంలో జనసేన పార్టీలోకి చేరినట్లు రాము శుక్రవారం కాకినాడ ఆర్ అండ్ అతిధి గ ృహంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. 1995లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తూరంగి ఎంపీటీసీగా బాధ్యతలు నిర్వహించానని గడిచిన 10 ఏళ్ల నుండి రాజకీయాలకు దూరంగా ఉంటున్నా పత్రిక సంపాదకులుగా ప్రజలకు దగ్గరగానే ఉన్నానన్నారు. రాష్ట్రంలో పంచాయతీ శాఖ మంత్రిగా డిప్యూటీ సీఎం పవన్ పంచాయతీల అభివృద్ధికి చేస్తున్న కృషికి తాను ఆకర్షితుడై పార్టీలోకి వచ్చానన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ ఆదేశానుసారం నియోజకవర్గ అభివ ృద్ధికి పనిచేస్తానన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో పలు ప్రాంతాలలో ఉన్న నాయకులతో తనకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. జనసేన పార్టీ అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని పితాని రాము ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# నన్నయలో నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో రూ. 33.8 కోట్ల వ్యయంతో నిర్మించిన భవనాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్డీ), ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. శుక్రవారం యూనివర్సిటీలో పర్యటించిన మంత్రి నారా లోకేష్ కు నూతనంగా నిర్మించిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనం వద్ద వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ సమక్షంలో వేదపండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నూతన భవనంలోనికి రిబ్బన్ కట్ చేసి ప్రవేశించారు. ఆదికవి నన్నయ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. రూ. 20.05 కోట్లతో యూనివర్సిటీ కాలేజ్ ఇంజనీరింగ్ భవనం, రూ. 8.25 కోట్లతో ఎగ్జామినేషన్స్ భవనం, రూ. 5.5 కోట్లతో స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ భవనాల శిలా ఫలకాలను మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. విశ్వ విద్యాలయం తరఫున మంత్రి లోకేష్ కు జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. తరువాత విశ్వ విద్యాలయ ప్రాంగణంలో మంత్రి లోకేష్ విద్యార్థులకు అభివాదం చేస్తూ, సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి వాసు, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై మేఘా స్వరూప్, ఆర్డీవో కృష్ణ నాయక్, విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు తూర్పు గోదావరి జిల్లాకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నేడు (శనివారం) తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించనున్నారని, పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నిడదవోలు నియోజకవర్గం లోని పెరవలి గ్రామంలో నిర్వహించనున్న అమరజీవి జలధారా కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నేటి ఉదయం 9.20 గంటలకు మంగళగిరి క్యాంప్ కార్యాలయం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి, ఉదయం 10 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.10 గంటలకు హెలికాప్టర్ ద్వారా నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామ హెలిప్యాడ్‌కు బయలుదేరి, ఉదయం 10.50 గంటలకు అక్కడికి చేరుకుంటారు. ఉదయం 10.55 గంటలకు హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గంలో అమరజీవి జలధారా కార్యక్రమ వేదికకు చేరుకుని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 1 గంటకు వేదిక నుంచి బయలుదేరి 1.05 గంటలకు పెరవలి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 1.10 గంటలకు హెలికాప్టర్ ద్వారా గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి, 1.50 గంటలకు అక్కడికి చేరుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి మంగళగిరి క్యాంప్ కార్యాలయానికి రోడ్డు మార్గంలో బయలుదేరి, 2.40 గంటలకు చేరుకుంటారు.

## నేడు అన్ని పాఠశాలల్లో 'ముస్తాబు'

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా నేడు (శనివారం) తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 'ముస్తాబు' కార్యక్రమం చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వఛ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా అమలు చేయడం జరుగుతోందని కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక ప్రత్యేక అంశంతో 'స్వచ్ఛ ఆంధ్రా- స్వర్ణ ఆంధ్రా' కార్యక్రమం అమలు చేసే విధంగా అవగాహన కల్పించడం, చైతన్యం కలిగించే రీతిలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నేడు 3వ శనివారం 'సాసా' కార్యక్రమం తూర్పు గోదావరి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలన్నింటిలో ఒకేసారి 'ముస్తాబు' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. పాఠశాలల ప్రాంగణాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా శుభ్రత చర్యలు చేపట్టడంతో పాటు, విద్యార్థుల్లో పరిశుభ్రత, శ్రేయస్సుపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల నిర్వహణ కమిటీల సభ్యులు, తల్లిదండ్రులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం కార్యక్రమాన్ని అమలు చేస్తూ, స్వఛతతో కూడిన విద్యా వాతావరణాన్ని స ృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆ ప్రకటనలో తెలిపారు.

## సాయుధ దళాల జెండా దినోత్సవానికి తూర్పు గోదావరి జిల్లా విశేష స్పందన

**- విరాళాలు అందించిన వారందరికీ అభినందనలు**

**- విరాళాల సేకరణలో తూర్పు గోదావరి జిల్లాకు 3వ స్థానం - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** సాయుధ దళాల జెండా దినోత్సవం-2024-25 సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జిల్లాలో జెండా విక్రయాలు, హుండీ సేకరణ, ప్రజా విరాళాల ద్వారా మొత్తం రూ.12,73,105ల నిధి సమకూరిందన్నారు. ఈ సేకరణతో రాష్ట్ర వ్యాప్తంగా తూర్పు గోదావరి జిల్లా మూడవ స్థానం సాధించిందని కలెక్టర్ తెలిపారు. అమరావతి లోక్ భవన్‌లో నిర్వహించిన సాయుధ దళాల జెండా దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను సమీక్షించడంతో పాటు, సాయుధ దళాల సంక్షేమానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆయన సూచించారు. జిల్లాలో డ్వామా, డీఆర్డీఏ, మెప్మా సంస్థల ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా రూ.10లు చొప్పున విరాళాలు అందించడం అభినందనీయమని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు, ప్రజలు విరాళాలు అందించి సాయుధ దళాల సంక్షేమానికి తోడ్పడినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ నిధి వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలు, గాయపడిన సైనికులు, మాజీ సైనికులు, వారి ఆధారితుల పునరావాసం, సంక్షేమానికి వినియోగించబడుతుందని తెలిపారు. సాయుధ దళాల జెండా దినోత్సవం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల సేవలు అమూల్యమని పేర్కొంటూ, వారి కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి పౌరుని బాధ్యత అని సందేశం ఇచ్చారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్లు, జిల్లా సైనిక సంక్షేమ అధికారులు, మాజీ సైనికులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







## టీడీపీ జిల్లా అధ్యక్షుడు సాయి కి అభినందనలు

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 19:** డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు గా నియమితులు అయిన గుత్తుల సాయి ని గాడిలంక లోని ఆయన స్వగ ృహం పలువురు దేశం నేతలు అభినందించారు. ఈ కార్యక్రమం లో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, టీడీపీ నాయకులు రాయపురెడ్డి రాజా, తాడి నరసింహారావు, బిజిపి రాష్ట్ర నాయకులు మోకా వెంకట సుబ్బారావు, కొమ్ముల సురేష్, బొర్రా చిట్టిబాబు, మండేలా బాబీ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత ను ప్రోత్సాహించేందుకే సైన్స్ ఫెయిర్ లు

**- మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** విద్యార్థుల్లో స ృజనాత్మకతను పెంచేందుకు సైన్స్ ఫెయిర్ లు దోహద పడతాయని అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అర్బన్ మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను అయన ప్రారంభించారు. మొత్తం 7 థీమ్ లలో ప్రాజెక్టులు ప్రదర్శించారని, మొత్తం 102 ప్రాజెక్టు లు వచ్చాయన్నారు. ఇక్కడ ప్రథమ స్థానం పొందిన ప్రాజెక్టు లు ఈ నెల 22వ తేదీ సోమవారం శ్రీ సత్య సాయి గురుకులంలో నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో పాల్గొంటారన్నారు. ఈ రోజు మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో అధిక శాతం విద్యార్థులు వర్కింగ్ మోడల్స్ తయారు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ -2 రమా రజని, ఎస్ కేవీటీ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం ఎంవీఎం సుబ్రహ్మణ్యం, డీఎంహెచ్ స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి పరస జగన్నాథ రావు, సీఆర్ఎంటీ లు జయంతి శాస్త్రి, జే శ్రీనివాసరావు, పబ్బినీడి ప్రసాదరావు, ఇందిర, కోటేశ్వరి, నాగలక్ష్మి, కుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పంచ్ ల విందు.. పిఠాపురం ముందు..

**21,22 తేదీల్లో పిఠాపురంలో రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు**

KAKINADA DISTRICT BOXING ASSOCIATION Regd.No. 240/2023

Andhra Pradesh Boxing Association

**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 19:** ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా ల బాక్సింగ్ అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో పిఠాపురంలో రాష్ట్రస్థాయి మహిళలు,బాలబాలికల బాక్సింగ్ పోటీలు జరుగునున్నాయి. ఈ మేరకు కోచ్ పి లక్ష్మణరావు ఓ ప్రకటనలో పోటీల వివరాలను తెలిపారు.ఈనెల 21, 22 తేదీల్లో స్థానిక రాజారావు బావ యమ్మారావు జూనియర్ కళాశాలలో రాష్ట్ర నలుమూలల నుండి 150 మంది మహిళ బాక్సర్స్ చే భారీ పోటీలు నిర్వహించునున్నట్లు తెలిపారు. కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, కోచ్ లక్ష్మణరావు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. బాక్సింగ్ పోటీలకు సిద్ధమయ్యే క్రీడాకారిణిలు అంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని పిలుపునిచ్చారు.

## బ్రెయిన్ చికిత్స చేయించుకున్న బాధితునికి రూ.25 వేలు ఆర్థిక సాయం



**అమలాపురం( మనసులో మాట) డిసెంబరు 19 :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ కు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాట్రు చిన రాంబాబుకు గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత కుంచే రమణారావు రూ.25000 ఆర్థిక సాయాన్ని అందించారు. అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి పంచాయతీ పరిధిలో ఖమ్మంపాడు కు చెందిన కాట్రు చిన రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ కు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చిన బాబుకు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత కుంచే రమణారావు గురువారం చిన రాంబాబుకి వైద్యం నిమిత్తం అతని భార్య దుర్గా ప్రమీలకు రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందచేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యేవరకు నెలకు రూ.10 వేలు చొప్పున అందిస్తానని రమణారావు బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సాయం అందించిన రమణారావు కు చిన రాంబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సభ్యులు కాట్రు వసంత కుమార్ వైస్ ప్రెసిడెంట్,కాట్రు తాతాజీ,కాట్రు మధు,కొరుపోతు బాబులు,బండి సతీష్,కాట్రు కోటేశ్వరరావు, వైసిపి నాయకులు భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ సర్పంచ్, మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, సరెళ్ళ రామకృష్ణ, నేరేడుమిల్లి శ్రీనివాసరావు,పందిరి సుబ్బరాజు,నేలపూడి సుగంధ కుమార్, ఉపేందర్ రెడ్డి,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది

- ఏపీకి బ్రాండ్ చంద్రబాబునాయుడు
- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి
- మంగళగిరితో పోటీ పడతామనే ఎమ్మెల్యే సవాల్ ను స్వీకరిస్తున్నా
- కష్టంలో తోడుగా ఉన్న ఆదిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం
- రాజమండ్రి పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని.. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సూచించారు. రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన రాజమండ్రి పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "రాజకీయ పార్టీలకు కార్యకర్తలు ఉంటారు. కానీ తెలుగుదేశం పార్టీకి మాత్రం కుటుంబ సభ్యులు ఉంటారు. కార్యకర్తలను చూస్తే కుటుంబ సభ్యులను చూసినట్లుగా ఉంటుంది. హైదరాబాద్ లో, మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కుటుంబ సభ్యులకు మాదిరిగా కార్యకర్తలకు చంద్రబాబు భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యకర్తే మా అధినేత. నాయకులు వస్తారు, వెళ్తారు. టీడీపీకి కార్యకర్తలే బలం. అంజిరెడ్డి తాత, మంజుల, తోట చంద్రయ్యలే నాకు స్ఫూర్తి. ఫ్యాక్షన్ దాడిలో చనిపోయిన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాం. గడిచిన ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేసులు పెట్టించుకున్నాం. టీడీపీ కార్యకర్తలు, నేతలపై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చెప్పా. 175 స్థానాల్లో 164 స్థానాలు కైవసం చేసుకున్నాం. వై నాట్ 175 అన్నవారు టీం 11కే పరిమితమయ్యారు" అన్నారు.

**ఏపీకి బ్రాండ్ చంద్రబాబునాయుడు..**

"అహంకారం వద్దు. కష్టపడి పనిచేయాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ చెల్లిస్తున్నాం. వికలాంగులకు రూ.6వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ. తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలుంటే అంతమందికీ సాయం అందించాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇచ్చిన ప్రతి హామీ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేసి 16వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. 6వేల మందిని కానిస్టేబుళ్లుగా నియమించాం. ఎప్పుడూ లేనివిధంగా పెట్టుబడులు వస్తున్నాయి. ఏపీకి బ్రాండ్ చంద్రబాబు నాయుడు గారు. జూనియర్లు, సీనియర్లను సమానంగా గౌరవిస్తాం. పనిచేసే వారినే ప్రోత్సహిస్తాం" అన్నారు.

**జగన్ రెడ్డి బెదిరింపులు ఆయన నైజాన్ని మరోసారి బయటపడుతున్నాయి..**

బాగా పనిచేసిన వారిని నామినేటెడ్, పార్టీ పదవులతో పైకి తీసుకువెళతాం. పార్టీ శాశ్వతం. టీడీపీని భూస్థాపితం చేస్తామని కొంత మంది ప్రగల్భాలు పలికారు. తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది. రాష్ట్రంలో ఒక సైకో ఉన్నాడు. అరెస్టు చేస్తానంటున్నాడు. 53 రోజులు మా నాయకుడిని ఇదే రాజమండ్రి జైలులో బంధించి ఏం సాధించారు? మీరు అరెస్టు చేస్తే మేం భయపడాలా?.. నీ కంటే ముందు చాలా మంది పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. వారందరి పరిస్థితి ఏమైందో ఆలోచించాలి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎవరినీ కూటమి ప్రభుత్వం వదిలి పెట్టదు. పార్టీ నేతలు అలక వీడాలి. సమస్యలు ఏమైనా ఉంటే కలిసికట్టుగా పరిష్కరించుకోవాలి" అన్నారు.

**చరిత్ర సృష్టించాలన్నా, తిరిగి రాయాలన్నా టీడీపీతోనే సాధ్యం**

"కుప్పం, హిందూపురం నియోజకవర్గాలు టీడీపీ కంచుకోట. ఆ చరిత్ర మనం తిరగరాయాలి. కంచుకోట అంటే మంగళగిరి, రాజమండ్రి అనే విధంగా చరిత్ర తిరగరాయాలి. చరిత్ర సృష్టించాలన్నా, తిరిగి రాయాలన్నా టీడీపీతోనే సాధ్యం. 2019లో భవానీ గారిని గెలిపించారు. కష్ట కాలంలో వారు మాకు అండగా నిలబడ్డారు. శాసనసభ సాక్షిగా మా తల్లిని అవమానించినట్లుగానే భవానీని అవమానించారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు. అయినా జై తెలుగుదేశం నినాదానికి ఆదిరెడ్డి కుటుంబం కట్టుబడి ఉంది" అన్నారు.

**మంగళగిరితో పోటీపడతామనే ఎమ్మెల్యే సవాల్ ను స్వీకరిస్తున్నా..**

"పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలుచేయాలి. ఆయా కార్యక్రమాలను మై టీడీపీ యాప్ ద్వారా నమోదు చేయాలి. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నేతలు పాల్గొనాలి. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. వారితో మమేకం కావాలి. మంగళగిరితో పోటీ పడతామని ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఈ సవాల్ ను నేను స్వీకరిస్తున్నా. ప్రజలతో ఆత్మీయంగా ఉంటూ వారితో మమేకం కావాలి. ప్రేమతో వారిని గెలుచుకోవాలి" అని పార్టీ శ్రేణులకు హితవు పలికారు..

**మా కుటుంబానికి ఆదిరెడ్డి కుటుంబం అండగా నిలిచింది..**

"53 రోజుల పాటు చంద్రబాబు గారిని జైలులో అక్రమంగా బంధిస్తే ఆదిరెడ్డి కుటుంబం మాకు అండగా నిలిచింది. దీనిని జీవితాంతం గుర్తు పెట్టుకుంటా. అందరికీ రుణపడి ఉంటా. అందరం కలిసికట్టుగా పనిచేద్దాం. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును నా కుటుంబ సభ్యుడిలా భావిస్తా. కూటమి పార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తారు. అలాంటి కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి. కూటమి మధ్య నో క్రాస్ ఫైర్, నో మిస్ ఫైర్, నో విడాకుల్. వచ్చే 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నిలుపుతాం. నాడు, నేడు, ఎప్పుడూ ఆదిరెడ్డి కుటుంబం ఏవిధంగా మాకు అండగా నిలబడిందో, అదే విధంగా తెలుగుదేశం పార్టీ కూడా ఆదిరెడ్డి కుటుంబానికి అండగా నిలబడుతుందని" మంత్రి లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జోనల్ కోఆర్డినేటర్ సుజయ్ కృష్ణ రంగారావు, నియోజకవర్గ పరిశీలకులు బీ వెంకటకృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.







మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## జ్యోతుల నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి నారా లోకేష్

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 19..** పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాకినాడ జిల్లా టిడిపి పగ్గాలు చేపట్టి పార్టీని విజయ తీరాలకు నడిపించిన వ్యక్తి జ్యోతుల నవీన్ అని జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పర్యటించేందుకు ప్రత్యేక విమానంలో మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు పలువురు టిడిపి నాయకులతో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ స్వాగతం పలికారు. నారా లోకేష్ నవీన్ చూసిన వెంటనే ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ జిల్లా పగ్గాలు చేపట్టి సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం, టిడిపి విజయదుంబి మోగించేందుకు నవీన్ ఎంతో కష్టపడ్డారని ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తించే మళ్లీ ఆయనకి రెండోసారి జిల్లా టిడిపి పగ్గాలు టిడిపి అధిష్టానం అప్పగించిందని అన్నారు. రెండోసారి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు జ్యోతుల నవీన్ నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

### తాళ్లూరు లిఫ్ట్ నూతన ఎంఎస్ పైపుల నిర్మాణ శంకుస్థాపనకు

## లోకేష్ కు ఆహ్వానం



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 19..** తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక విమానంలో మధురపూడి చేరుకున్నారు.ఆయనకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల స్వాగతం పలికి శాలువా తో సత్కరించారు. అనంతరం పుష్కర ప్రాజెక్టు అంతరాగేమైన తాళ్లూరు లిఫ్ట్ 52 కోట్లతో నూతన ఎంఎస్(ఐరన్) పైపుల నిర్మాణం చేయుటకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని నారా లోకేష్ ఆహ్వానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందరరేగా నెహ్రూ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సాగునీరుకు నోచుకోని తాళ్లూరు లిఫ్ట్ ఆయకట్టులోని 33 వేల ఎకరాల సాగు భూమి రైతులు చాలా కష్టాలు అనుభవిస్తున్నారని గత ఎన్నికల్లో ప్రచార నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు జగ్గంపేట వచ్చిన సందరరేలో తాళ్లూరు లిఫ్ట్ సిమెంట్ పైపుల స్థానంలో ఎమ్మెస్ ఐరన్ పైపులు నిర్మిస్తామని ఆమె అవడం ఎన్నికల్లో విజయం సాధించిన దగ్గర నుండి నేను ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి ఆ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకుని నిధులు కేటాయించుకుని క్యాబినెట్ ఆమోదం పొంది, మెగా కంపెనీ టెండర్ కూడా పొందడం జరిగిందని తొందర్లోనే పనులు ప్రారంభించడానికి మంత్రి నారా లోకేష్ ని ఆహ్వానిస్తున్నామని ఆయన అపాయింట్మెంట్ ని బట్టి డేట్ ఫిక్స్ చేసుకుని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని నెహ్రూ తెలియజేశారు.

## ఏపీ ప్రధానోపాధ్యాయ సంఘం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలకు విద్యాశాఖ మంత్రికి ఆహ్వానం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం ఏర్పడి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా త్వరలో విజయవాడ సమీపంలో నిర్వహించనున్న డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని ఆహ్వానించినట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చివ్వూరి రవి, రాష్ట్ర సహాధ్యక్షుడు కోలా సత్యనారాయణ తెలియజేశారు. శుక్రవారం నన్నయ్య యూనివర్సిటీలో ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరైన మంత్రి నారా లోకేష్ ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ కలిసి ఈ ఆహ్వానాన్ని అందజేసినట్లు వారు తెలియజేశారు, అదే విధంగా హెచ్ఎంలకు సర్వీస్ నిబంధనలను ఏర్పాటు చేయడం, క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడి స్థాయి పెంపు, హై స్కూల్ ప్లస్ లకు ప్రధానోపాధ్యాయులను ఏర్పాటు చేయడం తదితర అంశాలపైన విజ్ఞాపన చేశామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి వెంకటరమణారావు, హెడ్ క్వార్టర్ సెక్రెటరీ ఎస్ఎల్ వీ రమేష్, రాజానగరం మండల కౌన్సిలర్ బొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి

# కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సవరణలు రద్దు చేయాలి

### - జిల్లా పరిషత్ గాంధీ విగ్రహం వద్ద సిపిఎం ధర్నా



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 19..** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సవరణలు రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల మహాత్మా గాంధీ విగ్రహం ముందు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా సిపిఎం జిల్లా సీనియర్ నేత దువ్వ శేష బాబ్జి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తగ్గిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 2005 లో వామపక్షాల మద్దతుతో నడిచిన యుపిఎ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చింద న్నారు. కరోనా సమయంలో ఉపాధి హామీ చట్టమే దేశ ప్రజలకు ఆసరాగా నిలిచిందన్నారు. మహాత్మా గాంధీ ని చంపిన గాడ్సే వారసులు దేశాన్ని ఏలుతూ ఈ చట్టానికి ఉన్న గాంధీ పేరును కూడా తొలగించారన్నారు. ఆర్ఎస్ఎస్ వారికి స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారికి సాగిల పడిన చరిత్రే ఉందని, పోరాడిన చరిత్ర లేదన్నారు. ప్రస్తుత చేస్తున్నా బిల్లును విబిజి రామ్ జీ గా పేర్కొన్నారని తెలిపారు. పనిదినాలు పెంచాల్సింది పోయి తగ్గించే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కేటాయించాల్సిన ఈ నిధులు, రాష్ట్రాలు 40 శాతం భరించాలని పేర్కొనడం దారుణమన్నారు. రాష్ట్ర ఎంపీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సిపిఎం కోరుతుందన్నారు . సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు సిహెచ్. రమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కొంతవరకు జీవనానికి ఉపశమనం కలిగిస్తున్న ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి పాలకులు గత చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తూ నిధులు తగ్గిస్తూ వచ్చారన్నారు. తాజాగా మహాత్మా గాంధీ పేరునే తొలగించారని విమర్శించారు. ప్రజలు పోరాడి ఈ చట్టాన్ని కాపాడుకోవాలన్నారు. 200 రోజులు పనులు కల్పించి, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని పట్టణాల్లో కూడా ఉపాధి హామీ చట్టం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు తో పాటు నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, డి. ప్రసాద్ నాగాబత్తుల సూర్యనారాయణ కె. నాగజ్యోతి సూరిబాబు లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ చంద్రమళ్ళ పద్మ జి. భూలక్ష్మి కె. వీరబాబు వి. చంద్రరావు యు. సత్యనారాయణ ఎం. హరనాథ్ వెంకట్రావు లోవరాజు జైరాం సతీష్ వరహాలు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం

### - ఒమ్మి రఘురామ్

### విఆర్ఓ లో కంప్యూటర్ మరియు డ్రైవింగ్ నైపుణ్యాల మీద ఉచిత శిక్షణ - సర్టిఫికెట్స్ ప్రధానం



**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 19..** సమాజం సజావుగా సాగాలంటే ప్రభుత్వం, ప్రజలు మరియు స్వఛ్ఛంద సంస్థల సమిష్టి కృషి అవసరం అని ప్రముఖ విద్యావేత్త, సరస్వతీపుత్రుడు వివేకానంద విద్యాసంస్థల అధినేత ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట వి ఆర్ ఓ (విలేజ్ రీ ఆర్గనైజేషన్) యన్ జి ఓ ఆర్గనైజేషన్ లో సంస్థ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.వి ఆర్ ఓ సంస్థ జగ్గంపేట పరిసర ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించిందని,నిరుపేద పిల్లలకు, బాల కార్మికులకు ఉచిత చదువును అందించి ఎందరివో భవిష్యత్ తీర్చి దిద్దిందని, ప్రస్తుతం నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి పొందే విధంగా మరియు వారికి నైపుణ్యాలు అందించే విధంగా విశేష కృషి చేస్తుందని అభినందించారు.గత 45 రోజులగా కంప్యూటర్ మరియు డ్రైవింగ్ లలో శిక్షణ పొందిన సుమారు 50 మందికి సర్టిఫికెట్స్ అందించడం అంటే సంస్థ సమాజం పట్ల ఎంత నిబద్ధతతో పని చేస్తుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.ఉచిత భోజనము, వసతి కల్పించి పూర్తిగా శిక్షణను అందించారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు టైలరింగ్ నందు వారి గ్రామము లోనే శిక్షణ నివ్వడం వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని రఘురాం అన్నారు. గ్రామాల్లో చదువుకొనే విద్యార్థులకు సాయంత్రం సంస్థ వాలంటీర్ల ద్వారా ట్యూషన్ చెప్పించడం అభినందనీయం అన్నారు. క్రిస్టమస్ పురస్కరించుకొని సంస్థ సిబ్బందికి, వాలంటీర్లకు బహుమతి ప్రధానం చేశారు. రఘురామ్ మాట్లాడుతూ సంస్థకు గత పూర్వవైభవం రావాలని ఆశాభావం వ్యక్తం చేసి దానికి అందరూ సహకరించాలని కోరారు.పిలిచిన వెంటనే వచ్చి ఎంతో సూర్తి దాయకం అయిన మాటలు చెప్పిన రఘురామ్ కి మా సంస్థ ఎళీళీణపడి ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో విష్ణు, సంస్థ ప్రతినిధులు సుధాకర్, సుబ్బారావు, మహిళా వాలంటీర్లు, టీచర్స్, శిక్షకులు, నీలపల్లి అప్పారావు,దత్తి శ్రీనివాసు,మల్లువలస శ్రీహరి,రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలు వేయొద్దు

### నగర ప్రజలకు కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ - ఎన్.వి. వి. సత్యనారాయణ విజ్ఞప్తి



**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 19..** కాకినాడ నగరంలో భవన నిర్మాణానికి సంబంధించిన వ్యర్థాలను రోడ్లపై వేయవద్దని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ నగర ప్రజలను కోరారు. శుక్రవారం ఉదయం నగరంలో సుబ్బయ్య హోటల్ ప్రాంతం, రామారావుపేట ప్రాంతాల్లో పర్యటించిన ఆయన అక్కడ జరుగుతున్న పారిశుధ్య, నిర్వహణ పనులను పరిశీలించారు. పర్యటన సందరరేగా రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలు పడివున్నట్లు గమనించిన ఇంచార్జ్ కమిషనర్ సంబంధిత భవన యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు ఎంత శుభ్రం చేసినప్పటికీ, నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేయడం వల్ల రహదారులు మళ్లీ వ్యర్థాలతో నిండి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ వ్యర్థాలు ఉన్నట్లయితే సచివాలయ సిబ్బందికి సమాచారం అందిస్తే, నగరపాలక సంస్థ సిబ్బంది వచ్చి వాటిని తొలగిస్తారని తెలిపారు. ఇందుకు సంబంధించి కార్పొరేషన్‌కు నిర్ణయించిన చలానా ఫీజు కూడా చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాకినాడ నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న చర్యలకు ప్రజలు కూడా బాధ్యతగా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇంచార్జ్ కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, ఏసీపీ శ్రీధర్, ఈఈ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సత్తిబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని

# ఐటీడీఏ వద్ద ధర్నా - పీవో కి వినతి



**రంపచోడవరం (మనసులో మాట) డిసెంబర్ 19..** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు నినాదాలు చేస్తూ సిఐటియు రంపచోడవరం జిల్లా కార్యాలయం నుండి ఐటీడీఏ వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఐటీడీఏ పీవో కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించి మీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందరరేగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శాంతి రాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరముల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి కూలీలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ గ్రామపంచాయతీ స్థాయిలో సుస్థిర శాశ్వత వనరులు ఏర్పాటు, గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ని మొదటి స్థానంలో నిలబెట్టడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి ఎంతో కీలకమైనదని ఆయన అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇస్తున్న వేతనం నెలకు 5745 లతో కుటుంబాలు బ్రతకడం కనాకష్టంగా మారిందని వారి కుటుంబాలను పస్తుల నుండి కాపాడేందుకు కనీస వేతనంగా 26 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ సమస్యలు తీరుతాయని ఫీల్డ్ అసిస్టెంట్లు భావించినప్పటికీ కానీ గత ప్రభుత్వం లో జరిగినట్లుగానే గత ఏడాది కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమ తొలగింపులు పెద్ద ఎత్తున జరిగాయని ఆయన అన్నారు. ఇలాంటి ఒత్తిడిలా వలన ఫీల్డ్ అసిస్టెంట్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని హత్యలకు గురవుతున్నారని అనేక చోట్ల బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నారని దీనితో ఫీల్డ్ అసిస్టెంట్లు నిత్యం అభద్రతతో బ్రతుకు లీడుస్తున్నారని అన్నారు. కావున ఫీల్డ్ అసిస్టెంట్ల పై రాజకీయ వేధింపులు అరికట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఈ సందరరేగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26 రూపాయలు చెల్లించాలని విధి నిర్వహణలో ప్రమాదవసత్తు అంగవైకల్యం మరణించిన కుటుంబాలకు ఎక్స్రేషియా 25 లక్షల కల్పించాలని కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అర్హత అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని పక్క గ్రామాలలో చేయించిన పని దినాలను వర్క్ చేయించిన ఎపియాలకు కలపాలి ఎన్ ఎం ఎస్ భవన్ ఇతర యాప్లు ఫైవ్ జిబి నెట్వర్క్ యాప్ లు వాడుతున్న సందరరేగా కొత్త మొబైల్ 5జి సిమ్ కార్డ్స్ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇవ్వాలని కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు యూనియన్ నాయకులు మడి శ్రీనుబాబు దొర కారం రామకృష్ణ పత్రి వెంకటగిరి సారపు బాపన దొర కే. సత్తిబాబు వి మోహన్ రెడ్డి కారం శాంత కుమారి. కత్తుల సోమిరెడ్డి. కత్తుల మంగిరెడ్డి. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# పటవలలో రూ.2 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 19:** పటవల పంచాయతీ పరిధిలో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్తో కలిసి ప్రారంభించారు. పటవల నుంచి శాంతిమూల గ్రామం వరకు రూ.1.73 కోట్ల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రహదారి, రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన తాగునీటి పైపులైనన్ను ప్రారంభించారు. శివారు ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు వెచ్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ఎంపీపీ రాయుడు సునీత, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, ధూళిపూడి వెంకటరమణ, టేకుమూడి లక్ష్మణరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, టిళ్ళపూడి నాగేశ్వరరావు, కొత్తూరు కాశీ ఈశ్వరుడు దంగేటి అన్వేష్, వాడ్రేవు వీరబాబు, పి. రామలక్ష్మి, కట్టా త్రిమూర్తులు, నడింపల్లి వినోద్, రోళ్ళ చక్రవర్తి, కోసూరి వెంకటేశ్వరావు, అత్తిలి బాబూరావు, యనమంద్ర విజయ్ కుమార్ బండారు దొరబాబు పాల్గొన్నారు.

# ధనుర్మాసం ప్రత్యేక పూజలు



**కొత్తపేట (మనసులో మాట )నవంబర్ 19..** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సందరరేగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా స్వామి కి ధూప సేవ నిర్వహించి, అనంతరం గోదా అమ్మ గ్రామోత్సవం మంగళ వాయిద్యాలతో, భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు , ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు,ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి దర్శనంతో పాటు అమ్మ ఆశీస్సులు పొందారు.

# ఆకతాయిలకు డ్రోన్ తో చెక్



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 19:** ఆకతాయిల ఆగడాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు సిద్ధం అయ్యారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు ముమ్మిడివరం పోలీసులు శుక్రవారం ముమ్మిడివరం ప్రధాన కూడళ్ళలో డ్రోన్లు ఎగరవేసి ఆకతాయిల కదలికలను గమనించారు. బాలికలు మహిళలు, యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని గుర్తించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని ఎస్సై జ్వాలా సాగర్ తెలిపారు.

### జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయంలో

# ఎమ్మెల్యే నెహ్రూ ప్రజాదర్బార్



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 19..** కూటమి ప్రభుత్వం యొక్క ప్రజాపాలనకు దర్పణంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. జగ్గంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండలంలోని అన్ని గ్రామాల నుంచి అశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యేకు వినతులు అందజేశారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పలు సమస్యలను సత్వరమే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన వినతులను అధికారులు వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని స్వర్ణాంధ్ర టీం ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ ప్రజా దర్బార్ లో పలు గ్రామాల్లో విద్యుత్ సంస్థలైనటువంటి లోవోల్టేజ్, డామేజి పోల్స్, విద్యుత్ వైర్ల సమస్యల ను పరిష్కరించాలని, ఇళ్ల స్థలాల కొరకు, హౌసింగ్ లోన్ల కొరకు, దివ్యాంగుల, వృద్ధాప్య పింఛన్ల కొరకు, రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలలకు అదనపు తరగతి గదులు నిర్మించాలని, తదితర సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు సుమారు 300 వరకు ఎమ్మెల్యేకి వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి, పాంద్రంకి రాంబాబు, ఎండిఓ చంద్రశేఖర్, ఎమ్మార్వో రమేష్, స్వర్ణాంధ్ర టీం, మండలంలోని వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కింతాడ సన్యాసిరావు మృతి

# తీరని లోటు

## విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు

**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 19..** కింతాడ సన్యాసిరావు మృతి కళా రంగానికే కాకుండా, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి ఎంతో తీరని లోటని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అత్తిలి వీరబ్రహ్మం,కిర్లంపూడి మండల విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గానుగుల శ్రీనివాస్,సంఘం నాయకులు కొత్తల ప్రసాద్,దివిలి అచ్చారావు,లక్కోజు శివ పలువురు నాయకులు అన్నారు. కింతాడ సన్యాసిరావు శుక్రవారం ఉదయం మృతి చెందారు.విషయం తెలుసుకున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరికథలు, బుర్రకథలు,భజన కీర్తనలు ద్వారా ఎంతోమంది కళాకారులను తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అమెరికాలో జరిగిన తానా సభలకు వెళ్లి మన దేశ సంస్కృతి తప్పెడు గుళ్లతో పరిచయం చేసిన మహానుభావుడు అన్నారు.చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో ముఖ్య పాత్ర వహించిన వ్యక్తి, చిల్లంగి సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణ కర్త, కిర్లంపూడి గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి భీష్మాచార్యులుగా ఎన్నో సేవలు అందించిన కింతాడ సన్యాసిరావు లేకపోవడం సంఘానికి తీరని లోటు ఆయన అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంక్షేమ సంఘం తరఫున వారి కుటుంబానికి ఇది తీరని లోటుగా భావిస్తూ ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ కామాక్షీ అమ్మవారి, విశ్వకర్మ, వీర బ్రహ్మం ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

# సంసద్ ఖేల్ మహోత్సవ్ - 2025

## - క్రీడల్లో ఆనపర్తి ఓల్డ్ టౌన్ విద్యార్థుల హవా




**ఆనపర్తి, మనసులో మాటడిసెంబర్ 19:** సంసద్ ఖేల్ మహోత్సవ్ - 2025 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17, 18 తేదీలలో ఆనపర్తి మండల స్థాయిలో ఎస్.ఆర్. జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్, ఆనపర్తి ప్రాంగణంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో ఆనపర్తి ఓల్డ్ టౌన్ విద్యార్థులు విశేష ప్రతిభను కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ క్రీడా పోటీలలో ఖో-ఖో గర్ల్స్ విభాగంలో ప్రథమ స్థానం, కబడ్డీ గర్ల్స్ విభాగంలో ద్వితీయ స్థానం, వాలీబాల్ గర్ల్స్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించి తమ సత్తాను చాటుకున్నారు. అదేవిధంగా బాలుర బాస్కెట్‌బాల్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించడం విశేషంగా నిలిచింది. ఇక కౌశల్ - 2025 రాష్ట్రస్థాయి పోటీలకు 9వ తరగతి విద్యార్థిని టి. సిరి దేవి అర్హత సాధించడం పాఠశాలకు గర్వకారణంగా మారింది. ఈ విజయంలో ఆమెకు గైడెన్స్ అందించిన జి. పట్టాభి మరియు బి. హరి ప్రసాద్ గార్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు, క్రీడలతో పాటు చదువుల్లోనూ ముందంజలో నిలవాలని సూచించారు. విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించిన కె. శివ శంకర్ (పీ.డి) ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఉపాధ్యాయ బృందానికి చెందిన జి. సత్తిరెడ్డి, జి. పట్టాభి, బి. హరి ప్రసాద్ రావు, బి.వి. పద్మకుమారి, కె. పద్మావతి, ఏ. శ్రీలత, డి. శేషాయమ్మ, కె. సూర్య సతీష్ రాజా నాయుడు, ఎం. సురేష్, ఎం.డి. సఫీర్ అహమ్మద్, వి.వి. సత్యనారాయణమూర్తి, డి. స్రవంతి, కాలేషా, ఎన్. ప్రశాంతి, కె. విజయ కుమారి, పి. మణికంఠ కుమార్, టి. ఉమ, ఎం. అనిరుధ్, ఎం. మాలతి గార్లు విజేతలను మరియు పి.డి. కె. శివ శంకర్ గారిని అభినందిస్తూ వారి విజయాలపై ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా అధికారులు పనిచేయాలి



**పల్నాడు, డిసెంబర్ 19,(మనసులో మాట):** సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా అధికారులు పని చేయాలని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అన్నారు.21వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో భాగంగా బెల్లంకొండ మండలంలోని ఎమ్మాజిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని రైతులు రెవెన్యూ ఆన్లైన్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావడంతో వాటిని అవేంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తె వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న రోడ్లు డ్రైనేజీల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరు డివిజన్ డీవైఈఓ గా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్



**కొవ్వూరు (మనసులో మాట), డిసెంబరు 19:** కొవ్వూరు డివిజన్ ఉప విద్యా శాఖాధికారి (డీవైఈఓ) గా బీ దిలీప్ కుమార్ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు ను మర్యాద పూర్వకంగా కలిసి, డివిజన్ కార్యాలయ ఆవశ్యకతను ఆయన ద ృష్టికి తీసుకువచ్చారు. డివిజన్ పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులకు అమలవుతున్న 100 రోజుల ప్రణాళిక, ప్రాథమిక స్థాయిలో అమలవుతున్న జీఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రణాళిక పై ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరిస్తానని డీవైఈఓ దిలీప్ కుమార్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మంగిన రామారావు, రామానుజం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీమాలో 100 శాతం ఎఫ్డీఐ పెంపునకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఆమోదించిన బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ( ఎఫ్డీఐ) 100 శాతం పెంపు, బీమా చట్టాల (సవరణ) భారత ప్రజల పొదుపునకు, ఆర్థిక స్వావలంబనకి మేలు చేసేవి కావని ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ రాజమండ్రి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం కోదండరామ్ విమర్శించారు. బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు పెంపునకు వ్యతిరేకంగా బ్యాంకింగ్ ఉద్యోగులు కూడా తమతో నిరసన ప్రదర్శనలో సంఘీభావంగా పాల్గొంటున్నారని కోదండరామ్ తెలిపారు ఎల్ఐసీ లో క్లాస్-1 అధికారులు, క్లాస్-3 ఉద్యోగులు కలిసి రాజమండ్రి డివిజనల్ ఆఫీసు ముందు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఎం కోదండరామ్, మాథ్యూస్, వీరకిషోర్, పద్మావతి మాట్లాడారు. విదేశీ భాగస్వాములతో కూడిన పెద్ద సంఖ్యలో ప్రైవేట్ బీమా కంపెనీలు జీవిత, సాధారణ బీమా రంగాలలో పనిచేస్తున్నాయని, ఈ కంపెనీలు తమ వ్యాపారాలను నడపడానికి మూల ధనం ఎప్పుడూ ఒక ఆటంకం కాలేదన్నారు. వాస్తవానికి బీమా రంగంలో మొత్తం ఎఫ్‌డీఐ, వినియోగించిన మూల ధనంలో కేవలం 32 శాతం మాత్రమే ఉందని వారు తెలిపారు. నూరు శాతం నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు, బీమా కంపెనీలకు కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని, దేశంలోని అణగారిన వర్గాల ప్రయోజనాలపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని కోదండరామ్ డిమాండు చేశారు. నిరసన ప్రదర్శనకు అధికారులు, ఉద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు రేఖ, పుష్పాకుమారి, శరణ్య, శ్రీదేవి, శిరీష, రామలక్ష్మి, ప్రమద్వర, భానుమతి, సునీత, నాయకులు షఫీ, ఈశ్వరరావు, సత్యదేవా, పీఎస్ఎన్ రాజు, జీ శ్రీనివాస్,ఇమ్రాన్, బీ శ్రీనివాస్, రమేష్ బాబు, జిలానీ, సాయిబాబా , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పీఏసీ సభ్యురాలిగా వంగా గీతా విశ్వనాథ్ పిఠాపురంలో ఘన సన్మానం



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 19 (2025):** వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ నాయకులు, వివిధ అనుబంధ సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు,పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, పార్టీ శ్రేణులు వంగా గీతా విశ్వనాథ్ ‌ని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం ఆమెపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆమె సేవలు పార్టీకి మరింత బలం చేకూరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల స్థాయి అధ్యక్షులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నియామకం ద్వారా పిఠాపురం నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని, నాయకులకు సరైన మార్గనిర్దేశం లభిస్తుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.



పల్స్ పోలియో కార్యక్రమానికి

# ఎమ్మెల్యే నెహ్రూకు ఆహ్వానం

## - డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ ప్రశాంతి

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 19..** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం -2025 ఆదివారం రోజున ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొనాలని పెద్దాపురం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ ప్రశాంతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రం అందించారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ కాకినాడ జిల్లా గల అన్ని పల్స్ పోలియో బూత్ లలోనూ, అన్ని ఆరోగ్య ఉప కేంద్రంలో యందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యందు, ఏరియా ఆసుపత్రి యందు మరియు జిల్లా ఆసుపత్రి యందు పల్స్ పోలియో కార్యక్రమం 2025 నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొనాలని ఆహ్వానం పలికామని పోలియో మహమ్మారి నుండి పిల్లలను కాపాడి పోలియో రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె నరసింహ నాయక్, కలెక్టర్ సకిలి సమ్మోహన్ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. అడపా భరత్, అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, ఎండిఓ చంద్రశేఖర్, ఎమ్మార్వో రమేష్, రాజపూడి పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ, డాక్టర్ మురళి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ం

# ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే

## -ఎనిమిది అర్జీలు స్వీకరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే సందర్భంగా మొత్తం ఎనిమిది అర్జీలు ఉద్యోగుల నుంచి స్వీకరించినట్టు జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఎంప్లాయీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ డే సందర్భంగా స్వీకరించిన అర్జీల పరిష్కారానికి సంబంధించి చేపట్టిన చర్యలు, పరిష్కార స్థితిగతులను వివరించినట్లు తెలిపారు. ప్రతి నెల మూడవ శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఉద్యోగులు తమ సమస్యలు, వినతులను అధికారుల దృష్టికి తీసుకుని రావాలని జిల్లా రెవెన్యూ అధికారి విజ్ఞప్తి చేశారు. స్వీకరించిన అర్జీలను నిబంధనల ప్రకారం పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని డీఆర్వో స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సకాలంలో పరిష్కరించడమే గ్రీవెన్స్ డే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఉద్యోగులు నేరుగా తమ సమస్యలను వెల్లడించే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, పరిష్కార దిశగా అధికారులు బాధ్యతతో వ్యవహరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎండీ అలీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా ఖజానా అధికారి ఎస్వీ సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, డివిజనల్ పీఆర్వో ఎం లక్ష్మణా చార్యులు, కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ కుమార్, సీఎస్డీటీ సురేష్ తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణ నిధులు మంజూరు పై హర్షం



కాజులూరు (మనసులో మాట) డిసెంబరు 19.. గొల్లపాలెం - బందనపూడి - మతుకుమిల్లి రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో బందనపుడి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని బంధన పూడి గ్రామంలో సర్పంచ్ దేగల తిరుమలవేని మాట్లాడుతూ గ్రామంలోఈ రహదారి చాలా కాలంగా శిథిలావస్థకు చేరడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు నిత్యం ఇబ్బందులు పడాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సీనియర్ తెదేపా నాయకుడు వాసంశెట్టి సత్యం దృష్టికి తీసుకువెళ్లగా సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం నిరంతర ప్రయత్నాలు చేయడంతో చివరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని సర్పంచ్ దేగల తిరుమల వేణి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేగల తిరుమల వేణిని గ్రామస్తులు ఘనంగా అభినందించారు. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరితగతిన పనులు ప్రారంభించి నాణ్యమైన రహదారి నిర్మాణం చేపట్టాలని వారు కోరారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

### పారిశుద్ధ్య సిబ్బంది నియామకం పై

# మీన మేషాలు!

- ▸▸ పట్టణంలో 60 వేల మంది జనాభా... పనిచేసేది 60 మంది పారిశుధ్య కార్మికులే..
- ▸▸ పిఠాపురంలో పడకేసిన పారిశుద్ధ్యం ▸▸ జనాభా పెరిగింది సిబ్బంది ఎక్కడ?
- ▸▸ ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధి చెందుతున్న వేళ అపరిశుభ్రత రాజ్యమేలుతున్న వైనం
- ▸▸ నిర్వహణ లోపంతో మొరాయించిన ఎలక్ట్రానిక్ ఆటోలు

**పిఠాపురం (మనసులో మాట) డిసెంబరు 19:** పిఠాపురం పట్టణంలో అంతకంతకూ పెరుగుతున్న జనాభాకు సరిపడా పారిశుధ్య సిబ్బందిని నియమించడంలో మున్సిపల్ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. అధికారుల అలసత్వంతో పట్టణమంతా దుర్గంధం అవుతుంది. వీధి, ఊరు, వాడ ప్రతిచోట చెత్తతో నిండిపోతుంది. పట్టణ జనాభా పారిశుధ్య కార్మికుల నిష్పత్తిలో తీవ్ర వ్యత్యాసాలు మూలంగా పట్టణంలో పారిశుధ్యం పడకేస్తుంది. పట్టణ జనాభాకు పారిశుధ్య కార్మికుల సంఖ్యకు మధ్య ఏమాత్రం పొంతన లేకపోవడంతో కార్మికులు ఎంత కష్టపడి పని చేసినా ఫలితం దక్కడం లేదు. అధికారులు పన్నుల వసూలు పై చూపుతున్న శ్రద్ధ పట్టణ పరిశుభ్రతపై చూపడం లేదని పురప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**జనాభా ఎక్కువ.. సిబ్బంది తక్కువ**

పిఠాపురం మున్సిపల్ పరిధిలో సుమారు 60000 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి నిబంధనల ప్రకారం ఉండాల్సిన సిబ్బందిలో సగం కూడా ప్రస్తుతం అందుబాటులో లేరు కేవలం 60 మంది పారిశుధ్య కార్మికులతోనే మొత్తం పట్టణాన్ని శుభ్రం



చేయాలని అధికారులు భావించడం గా ఉందని ప్రజలు మండిపడుతున్నారు అందుబాటులో ఉన్న కార్మికులు ఎంత కష్టపడి పనిచేసిన జనాభా నిష్పత్తి ప్రకారం వారు చేయగలిగే పని పట్టణ అవసరాల్లో సగం కూడా తీర్చలేక పోతుంది.

**దర్శనమిస్తున్న చెత్తకుప్పలు**

పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, అంతర్గత వీధులు మురికి కుపాలుగా మారుతున్నాయి. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. ప్రతి ఇంటి నుండి చెత్తను ప్రతిరోజు సేకరించాల్సిన మున్సిపల్ కార్మికులు రోజులు తరబడి చెత్తను తీసుకెళ్లకపోవడంతో ప్రజలు రోడ్లపై చెత్తను వేయడంతో మరింత అపరిశుభ్రంగా వీధులు దర్శనమిస్తున్నాయి..

**ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధి చెందుతున్న వేళ చెత్తతో ఇక్కట్లు**

ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు ఇక్కడ పరిశుభ్ర వాతావరణాన్ని చూసి అసౌకర్యానికి గురవుతున్నారు. ఇది పట్టణ ప్రతిష్టను దెబ్బతీస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన ఆలయాల వద్ద సైతం చెత్తను సక్రమంగా సేకరించలేకపోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుంది.

**దుర్గంధ భరితంగా మురుగు కాలవలు**

పట్టణంలో పలు కాలనీలలో గల డ్రైనేజీలు తీవ్ర అస్తవ్యస్తంగా ఉన్నాయి. కనీసం వారానికి ఒకసారి కూడా మురుగు కాలవలను శుభ్రపరచకపోవడంతో సిల్టు పేరుకుపోయి పలుచోట్ల డ్రైనేజీలు రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. డ్రైనేజీలలో మురుగనీరు ఎక్కువ కాలం నిలువ ఉండడంతో పరిసర ప్రాంతాలన్నీ దుర్గంధ భరితంగా మారుతున్నాయి.

**నిరుపయోగంగా ఎలక్ట్రానిక్ ఆటోలు**

పిఠాపురం పట్టణంలో పారిశుధ్య నిర్వహణ కోసం



గత ప్రభుత్వం 15 ఎలక్ట్రానిక్ చార్జిబుల్ ఆటో లను కేటాయించింది. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఆటలు కూడా మొరాయించాయి . రెండు కాంపాక్టర్లు సహా పలు ట్రాక్టర్లతో చెత్తను సేకరించడం సవాలుగా మారింది. వాటితోపాటు ఈ ఎలక్ట్రానిక్ ఆటోలు కూడా అందుబాటులోకి వస్తే మరింత ఉపయోగకరంగా ఉండునుంది అయితే అధికారులు అలసత్వంతో వీటిని కూడా స్థానిక రాజావారి కోట వద్ద గల మున్సిపల్ వాటర్ ట్యాంకులు ప్రాంతంలో నిరుపయోగంగా ఉంచడంపై ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. తక్షణమే ఈ ఆటోలను రిపేర్ చేయించి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

**డంపింగ్ యార్డ్ లో కాకుండా పలుచోట్ల చెత్తను వేస్తున్న మున్సిపల్ సిబ్బంది**

పట్టణంలో గృహాల నుండి ఇతర సముదాయాల నుండి సేకరించిన చెత్త అంతటిని డంపింగ్ యార్డ్ తరలించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా అధికారులు పలు ప్రాంతాలలో చెత్తను రోడ్లకు ఇరువైపులా వేసి మరింత అపరిశుభ్రత చేస్తున్నారు. పిఠాపురం శివారు పశువుల సంత నుండి బైపాస్ రోడ్డు వెళ్లే మార్గంలోనూ, ఉప్పాడ రైల్వే గేటు ఆనుకుని ఉన్న రోడ్డు మార్గంలోనూ, మాధవపురం వెళ్లే ప్రాంతంలోనూ ఇలా పలుచోట్ల పట్టణ శివార్లలో చెత్తను వేయడం మూలంగా నగరంలోకి వచ్చే రహదారులన్నీ చెత్తతో స్వాగతం పలుకుతున్నాయి.

**తక్షణమే సిబ్బంది నియమకాలు చేపట్టాలి**

ప్రస్తుతం ఉన్న 60 మందికి అదనంగా మరో 60 మందిని కార్మికులను తక్షణమే నియమించాల్సిన అవసరం ఉందని పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు కేవలం పన్నులు వసూళ్లకే పరిమితం కాకుండా మౌలిక సదుపాయాలు కల్పన పారిశుద్ధ్య నిర్వహణపై దిష్టి సారించాలని కోరుతున్నారు లేనిపక్షంలో అపరిశుభ్రత కారణంగా అంటూ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి పిఠాపురం మున్సిపాలిటీకి అదనపు పారిశుధ్య సిబ్బందిని కేటాయించి పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

### పాఠశాల స్థాయి నుండే వినియోగదారుల హక్కులపై

# అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా పౌర సరఫరాల అధికారిణి పార్వతి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** వినియోగదారుల రక్షణ చట్టం 1986 ఆమోదం పొందిన రోజు డిసెంబరు 24న జాతీయ వినియోగ దారుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని జిల్లా పౌర సరఫరాల అధికారిణి కే పార్వతి తెలిపారు. స్థానిక ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వకృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కల్పించడం, వారికి న్యాయం జరిగేలా చూడటం, సరైన ధర, నాణ్యత, తూకం వంటివి పొందేలా చేయడం, వినియోగదారుల దినోత్సవం ప్రధాన లక్ష్యం అన్నారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల పట్ల పూర్తి అవగాహన కలిగి




ఉండాలన్నారు. సమగ్ర శిక్ష జిల్లా ఎకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డీ గౌరీ శంకర్రావు మాట్లాడుతూ జిల్లాలోని 19 మండలాల నుండి మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు వకృత్వం, వ్యాసరచన రెండు మాధ్యమాలలోను నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపు 400 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ అనంత రామ్, సమగ్ర శిక్ష సీఎంవో శ్రీనివాసరావు, ఎస్ కే వీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంవీఎం సుబ్రహ్మణ్యం, ఎన్ఎస్సీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింహాద్రి, శ్రీ నాగరాజా మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీ చక్రధర్, డ్రాయింగ్ ఉపాధ్యాయు డాక్టర్ పుప్పాల బాపిరాజు, ఉపాధ్యాయులు వరహాగిరి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

### ప్రజల్లోకి సూపర్ సిక్స్ పథకాలు, దిశానిర్దేశం చేసిన

# టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం

### మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'సూపర్ సిక్స్'పై శిక్షణా కార్యక్రమం

**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 19..** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మండల టీడీపీ శ్రేణుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా శిబిరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా జరిగిన మండల పార్టీ అధ్యక్షుల శిక్షణా శిబిరానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.?ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు,నాయకులకు దిశానిర్దేశం చేస్తూ ప్రధానా అంశాలపై అవగాహన కల్పించారు.

సూపర్ సిక్స్ పథకాలపై వివరణ.

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలలోని ప్రతి అంశాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే దానిపై లోతైన




వివరణ ఇచ్చారు.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం (ఉచిత గ్యాస్ సిలిండర్లు), ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి (యువగళం నిధి) మరియు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల వల్ల సామాన్య ప్రజలకు చేకూరే ప్రయోజనాలను గణాంకాలతో సహా వివరించారు. క్షేత్రస్థాయి ప్రచారం ప్రతి మండల అధ్యక్షుడు తమ పరిధిలోని గ్రామాల్లో ఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రెడ్డి సుబ్రహ్మణ్యం, పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పథకాల అమలు తీరును, వాటి విధివిధానాలను నాయకులకు క్షుణ్ణంగా వివరించారు. పార్టీ నాయకులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.



## ఘనంగా మోహర్ బాబా ఆలయ వార్షికోత్సవం

**అనపర్తి (మనసులో మాట) డిసెంబరు 19:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలోని, పందలపాక గ్రామంలోని సరిపల్లి పేటలో అవతార్ మోహర్ బాబా ఆలయ ఐదో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా ముందుగా బాబా చిత్రపటాన్ని భజనలుతో మహిళలు భారీ ఎత్తున్న సంకీర్తన చేస్తూ గ్రామోత్సవం చేశారు. అనంతరం ఆశ్రమం వద్ద జెండా ఆవిష్కరణ, మందిరం ప్రత్యేక అలంకరణ చేసి, అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచి భారీ ఎత్తున భక్తులు వచ్చి బాబాను దర్శించుకుని, కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నసమారధన పాల్గొన్నారు.

### ప్రైవేట్ ట్రావెల్స్ వసూలు చేస్తున్న

## అధిక ధరలను నియంత్రించాలి

**రవాణా శాఖ అధికారికి వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం నాయకుల వినతి**



**పల్నాడు, డిసెంబర్ 19, (మనసులో మాట):** పండుగలు, ప్రత్యేక రోజుల్లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలు వినియోగదారుల వద్ద నుంచి ఊహించని విధంగా అత్యధిక ధరలు వసూలు చేస్తున్నారని, ట్రావెల్స్, ఆర్టీసీ తో పోల్చుకుంటే ఆర్టీసీ కంటే నాలుగు రెట్లు అదనంగా పెంచుతున్నారని, టికెట్ ధరలను నియంత్రణ చేయాలని కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం, ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం రవాణా శాఖ అధికారి గోపాల్ కు వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా పాఠశాల బస్సులను తనిఖీ చేయాలని, ఫిట్నెస్ లేని బస్సులను ఆపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వినియోగదారుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ మాట్లాడుతూ ధరలు పెంచేందుకు ఒక ప్రాతిపదిక ఉండాలని, ప్రాతిపదిక లేని పక్షంలో ఎవరిష్టం వచ్చినట్టు వాళ్ళు ఇస్తానుసారంగా ధరలు పెంచుకుంటే వినియోగదారులు నష్టపోతున్నారని, ఆర్టీసీ బస్సులు కేవలం 50శాతం పెంపుతో నడుపుతున్నారని అన్నారు. రవాణా శాఖ అధికారులు దీనిపై వినియోగ దారులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవి నాయక్, కోశాధికారి బేబీ విక్రమ్, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, ప్రైవేట్ టీచింగ్ ప్రొఫెషనల్స్ నాయకులు చెన్నకేశవుల రాంబాబు, ఏవైఎఫ్ పట్టణ కన్వీనర్ బి. రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అనపర్తి తాసిల్దార్ ఎంపీడీవో లకి వినతి పత్రం అందజేసిన

## మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 19:** మండలం గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ గ్రామ స్థాయిలో వారికున్న విధులు జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. సర్వీసెస్, వాటర్ టాక్స్ కలెక్షన్స్, సుమోటో కాస్ట్ ధృవ పత్రాలు, హౌసింగ్ దరఖాస్తులు, మ్యూటేషన్స్, కస్టోడియన్ విధులు, ఎలక్షన్ బి.ఎల్.వో. డ్యూటీలు మరియు ఇతర రెవెన్యూ విధులు కారణంగా, ఖాళీ లేకుండా విధులు నిర్వహించడం వలన అధిక పని ఒత్తిడికి గురి అవుతున్నారని, అనపర్తి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ప్రెసిడెంట్ మరియు సభ్యులందరు జి.ఎస్. డబ్ల్యు,ఎస్. నిర్వహించబోయే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేల యందు మినహాయింపు మరియు అదేవిధంగా బయోమెట్రిక్ అటెండెన్స్ ను అదర్ ఆప్షన్ లో వేసుకొనుటకు వెసులుబాటు కల్పించవలసిందిగా శుక్రవారం తమ యొక్క వినతి పత్రాన్ని అనపర్తి మండలం తహశీల్దార్ కి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి అనపర్తి మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం సమర్పించారు.

## క్షేత్రస్థాయి పరిశీలనతోనే విద్యార్థులకు సంపూర్ణ అవగాహన



**పిఠాపురం, మనసులో మాట డిసెంబరు 19:** విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడానికి ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించడానికి క్షేత్రస్థాయి పర్యటనలు (ఫీల్డ్ ట్రిప్స్) ఎంతో దోహదపడతాయని పిఠాపురం హార్వెస్ట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పాఠశాలకు చెందిన 6 నుండి 9వ తరగతి విద్యార్థులను శుక్రవారం కాకినాడ సీపోర్ట్‌కు విద్యా పర్యటన నిమిత్తం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఓడరేవులో జరుగుతున్న ఎగుమతులు, దిగుమతులు, ఓడల రాకపోకలు మరియు సముద్ర వాణిజ్యానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కేవలం పుస్తకాల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా చూడటం ద్వారా విద్యార్థులకు సబ్జెక్టుపై పట్టు పెరుగుతుందని వారు తెలిపారు. వ్యాపార లావాదేవీలు, ఓడరేవు నిర్వహణ, నౌకల నిర్మాణ శైలిని విద్యార్థులు ఆసక్తిగా గమనించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇటువంటి విజ్ఞాన యాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని, వారిలో పరిశీలనా శక్తిని మరియు ఆలోచనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# గడ్డి ట్రాక్టర్ దగ్ధం

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**అయినవిల్లి (మనసులో మాట) డిసెంబరు 19:** ఎండు గడ్డి లోడు తీసుకుని వెళుతున్న ట్రాక్టర్ కు విద్యుత్ తీగలు తగిలి మంటలు వ్యాపించడంతో గడ్డి పూర్తిగా దగ్ధం కాగా ట్రాక్టర్ పాక్షికంగా దెబ్బతిన్న సంఘటన అయినవిల్లిలో చోటు చేసుకుంది. రోడ్డు పక్కన ఇల్లు ఉండటం వెంటనే స్థానిక స్పందించడంతో పెను ప్రమాదమే తప్పిందని స్థానికులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి అయినవిల్లి మండలం చింతలలంక గ్రామం నుండి కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామానికి శుక్రవారం ఎండి గడ్డి లోడు ట్రాక్టర్ వెళుతున్న క్రమంలో అయినవిల్లి బైపాస్ రోడ్డువద్ద విద్యుత్ వైర్లు తగిలి ఎండుగడ్డి కి నిప్పు అంటుకుని మంటలు చెలరేగాయి. వైర్లు రాపిడి వలన నిప్పు పుట్టిందని స్థానికులు తెలిపారు. దీంతో ఎండుగడ్డి పూర్తిగా దగ్ధం కాగా ట్రాక్టర్ ట్రక్కు పాక్షికంగా దెబ్బతింది ఆ సమయంలో ట్రాక్టర్ లో ఉన్న డ్రైవర్ గడ్డి తీసుకెళ్లేవారు వెంటనే బయటకు దూకడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు.స్థానికులు అమలాపురం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా హుటా హుటీన సంఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే ఎండిగడ్డి పూర్తిగా దగ్ధం కాగా ట్రాక్టర్ పాక్షికంగా దెబ్బతిన్నట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

# రేపు పల్స్ పోలియో

- సర్వం సిద్ధం
- డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** ఈ నెల 21 ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జిల్లాలోని 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఒక విడత పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 1,89,550 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టగా, ఇందుకు 2,31,250 డోసుల పోలియో వ్యాక్సిన్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,084 పల్స్ పోలియో కేంద్రాలు, 62 ట్రాన్సిట్ టీమ్‌లు, 62 మొబైల్ టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రయాణంలో ఉన్న పిల్లల కోసం బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలలో ట్రాన్సిట్ టీమ్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్టు తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఇందు కోసం మొత్తం 4,782 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అందరూ తమ ఇంటిలో ఉన్న 0-5 సంవత్సరాల లోపు పిల్లలను సమీపంలోని పల్స్ పోలియో కేంద్రానికి తీసుకువచ్చి తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కోరారు.

అలాగే ఈ నెల 22, 23 తేదీలలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి, 21న నాడు పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి, వారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు.

అన్ని వర్గాల సహకారంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని డాక్టర్ కే వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.

# 2027 గోదావరి పుష్కరాలు కోసం..

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్

- 2027 పుష్కరాలు నిర్వహణకు ముందస్తు ప్రణాళిక
- ఈ మహా పర్వంలో లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది - కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 19:** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విజ యానంద్ అమరావతి నుండి శు క్రవారం దూరద ృశ్య సమావేశం నిర్వహించి గోదావరి పుష్కరాలు 2027 కార్యాచరణ ప్రణాళి కలు రూపకల్పన ముందస్తుగా పుష్కర ఘాట్ల విస్తరణ మరమ్మత్తు అభివ ృద్ధి సివిల్ వర్క్స్ మౌలిక సదుపాయాలు కల్పన కార్యాచరణ అంశాలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వీడియో కానరేన్స్ అనంతరం ప్రసంగిస్తూ మహా పర్వంలో లక్షలాది భక్తులు పాల్గొనే అవకాశం ఉందని ఆ స్థాయిలో మౌళిక వసతుల కల్పన అంశాలపై ప్రత్యేక ద ృష్టి ఇప్పటి నుండే అవసరమన్నారు. కోనసీమ జిల్లాలో జూన్ 26 నుండి జూలై 7వ తేదీ వరకు సు మారు రెండు కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో 182 పుష్కర ఘాట్ల అభివ ృద్ధికి గాను రూ 1కోటి 20 లక్షల 61 వేలు అంచనా వ్యయంతో పుష్కర ఘాట్ల విస్తరణ అభివ ృద్ధి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి దేవాదాయ ధర్మాదాయ శాఖకు సమర్పించామని, అదేవిధంగా. నియోజక వర్గాలలో రోడ్లు మౌలిక వసతుల అభివ ృద్ధి పను లకు వరుసగా రామచంద్ర పురం నియోజకవర్గానికి రూ 9,753 లక్షలు, ముమ్మి డివరానికి రూ 19,259 లక్షలు, అమలాపురానికి రూ 14,946 లక్షలు, రాజోలుకు రూ 14,027 లక్షలు, పి గన్న వరానికి రూ 9,696 లక్షలు, కొత్తపేటకు రూ 34,370 లక్షలు, మండపేటకు రూ 18,006 లక్షల అంచనాతో ప్రణా ళికలు సిద్ధం చేశామని ఆయా శాఖలకు నిధులు మంజూరు నిమిత్తం సమర్పించనున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 182 పుష్కర ఘాట్లలో ముఖ్యమైన తొమ్మిది పుష్కర ఘాట్లైన వాడపల్లి అప్పన్న పల్లి, కుండలేశ్వరం కోటిపల్లి, సోంపల్లి అంతర్వేది ముక్తేశ్వరం తదితర మేజర్ పుష్కర ఘాట్లు ఉన్నా యన్నారు. గత మూడు నాలుగు దఫాలుగా గోదావరి పుష్కరాలు బి20 27 ముందస్తు ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు గత పుష్క రాలలో గోదావరి నీటి ప్రవాహ స్థాయిలను పరి గణనలో తీసుకొని దానికి అనుబంధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు పుష్కరాలు స్పెషల్ ఆఫీసర్ వీర పాండియన్ ఆధ్వ ర్యంలో ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియ మించడం జరుగుతుందన్నారు.గోదావరి పుష్క రా లు%--%2027ను విజయవంతంగా నిర్వ హించేందుకు ప్రభుత్వం, అధికారులు, స్వఛ్ఛరేద సంస్థలు ప్రజలందరి సమిష్టి క ృషి అవసరమన్నారు ఈ మహాపర్వం శాంతి యుతంగా, భక్తితో మరియు వైభవంగా జరగాలని ఆకాంక్షించారు.గోదావరి పుష్కరాలు ప్రతి 12 ఏళ్లకు ఒకసారి జరిగే మహానదీ పర్వమని కలెక్టర్ తెలిపారు.

### త్రాగునీటి సరఫరా ప్రాంగణంలో

# విగ్రహాల ఏర్పాటు సమంజసం కాదు

- నగరంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బిజెపి నాయకులు
- అధికారులు చిత్తశుద్ధితో నిబంధనలు అమలు చేయాలి - సిపిఎం డిమాండ్



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 19..** కాకినాడ నగర పాలక సంస్థ త్రాగునీరు సరఫరా ప్రాంగణంలో నిర్మాణాలు తొలగించి వాజ్ పాయ్ విగ్రహం ఏర్పాటు కు సన్నాహాలు చేయడం సమంజసంగా లేదని సిపిఎం కాకినాడ నగర కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ మేరకు శుక్రవారం ఉదయం సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని తెలిపారు. కాకినాడ లో పార్క్ లు, సామాజిక స్థలాల్లోను, బోటు క్లబ్ బయట విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే కాకినాడ నగర పాలక సంస్థ తాగునీటి సరఫరా విభాగం చాలా కీలకమైన ప్రాంతం అని , ఎవరైనా, ఎప్పుడైనా ఆ ప్రాంగణంలో సంచరించే అవకాశం కుదరదన్నారు. గతంలో మూడు లైట్ల సెంటర్ లో ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందని, ఉన్న బస్ స్టాప్ నే తొలగించారన్నారు. ఇప్పుడు అదే ప్రాంతంలో హడావిడిగా విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. పాలకవర్గం లేని సమయంలో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకుని నిర?యాలు చేయాల్సిన అధికారులు ఏకపక్షంగా, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. నగర పాలక సంస్థ ఉన్నతాధికారులు బిజెపి నాయకులకు వంతపాడడం సమంజసంగా లేదన్నారు. నెల రోజుల క్రితం గాంధీ నగర్ పార్క్ దక్షిణం రోడ్ లో గల మహ్మద్ అలీ మార్గ్ బోర్డు తొలగించిన ఘటన పై కూడా అధికారులు వైఖరి చిత్తశు ద్ధిగా లేదన్నారు. నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ వారు నిబంధనలు అమలు చేయించాలన్నారు. నగర పాలక సంస్థ ఎక్స్ అఫీషియో సభ్యులు గా ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే లు కూడా కాకినాడ పేరుకు వన్నె తెచ్చే విధంగా నిర?యాలు చేయాలని సిపిఎం కోరుతుందన్నారు. ఈ సమావేశంలో పలివెల వీరబాబు తో పాటు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, ఎం. హరనాధ్, జి. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### జగ్గంపేట సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో

# స్కూళ్లల్లో పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన







**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 19..** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బింధు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఈగల్ క్లబ్బు విద్యార్థిని, విద్యార్థులతో జగ్గంపేట సీఐ పాఠశాల చుట్టూ 100 గజాల దూరంలో ఉన్న షాపులను చెక్ చేసి ఎటువంటి సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తులు, గంజాయి పాన్ పరాగ్ మరియు ఇతర మత్తు పదార్థాలు పానీయాలు లేవని ధ ృవీకరణ చేసి తదుపరి ఈగల్ క్లబ్బు విద్యార్థిని విద్యార్థులతో ఎటువంటి ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్ మరియు ఏదైనా ఇతర శాంతి భద్రతలకు సంబంధించిన విషయాలు ఉన్నాయా అని ఆరా తీయడం జరిగింది. వారికి శక్తి యాప్,100,112, కాకినాడ జిల్లా పోలీసు వాట్సాప్ యాప్ నెంబర్ 9494933233 తెలియ జేయడం జరిగింది.బూరుగుపూడి గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ , లవ్ ట్రాప్స్, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్ గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.విద్యార్థినీలు క్రమ శిక్షణతో విద్యాభ్యాసం చేయాలని, స్కూల్ కు, వెళ్లేటపుడు వచ్చేటపుడు జాగ్రత్తగా చూసుకుంటూ రోడ్డు ప్రమాద ఘటనలకు గురి కాకుండా ఒకరి వెనుక మరొకరు వెళ్లాలని,లవ్ ట్రాప్స్ లో పడి బంగారు భవిష్యత్ పాడు చేసు కోవద్దని గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని, శక్తి యాప్ డౌన్ లోడ్ జేసు కోవాలని, క్రమ శిక్షణతో మెలుగుతూ, సైబర్ మోసాల గురించి ,మన చుట్టూ ఉన్న మహిళలు,బాలికల పట్ల జరుగు తున్న మోసాల గురించి వివరించి చెప్పి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఎటువంటి భద్రతా , రక్షణ సమస్యలు , శాంతి భద్రతలకు సంబంధించిన విషయం లు ఉంటే పోలీస్ ద ృష్టికి 100 కాల్ చేసి లేదా 9440796529 కు లేదా కాకినాడ జిల్లా పోలీస్ వాట్సప్ అప్ నెంబర్ 9494933233 కు తెలియ చేయాలని చెప్పడం జరిగింది. జగ్గంపేట మండలం సోమ వరం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఈగల్ క్లబ్బు విద్యార్థిని, విద్యార్థులతో జగ్గంపేట సీఐ పాఠశాల చుట్టూ 100 గజాల దూరంలో ఉన్న షాపులను చెక్ చేసి ఎటువంటి సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తులు, గంజాయి పాన్ పరాగ్ మరియు ఇతర మత్తు పదార్థాలు పానీయాలు లేవని ధ ృవీకరణ చేసి తదుపరి ఈగల్ క్లబ్బు విద్యార్థిని విద్యార్థులతో ఎటువంటి ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్ మరియు ఏదైనా ఇతర శాంతి భద్రతలకు సంబంధించిన విషయం లు ఉన్నాయా అని ఆరా తీయడం జరిగింది. వారికి శక్తి యాప్,100,112, కాకినాడ జిల్లా పోలీసు వాట్సాప్ యాప్ నెంబర్ 9494933233 తెలియ జేయడం జరిగింది.జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈగల్ క్లబ్బు విద్యార్థిని, విద్యార్థులతో జగ్గంపేట సీఐ పాఠశాల చుట్టూ 100 గజాల దూరంలో ఉన్న షాపులను చెక్ చేసి ఎటువంటి సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తులు, గంజాయి పాన్ పరాగ్ మరియు ఇతర మత్తు పదార్థాలు పానీయాలు లేవని ధ ృవీకరణ చేసి తదుపరి ఈగల్ క్లబ్బు విద్యార్థిని విద్యార్థులతో ఎటువంటి ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్ మరియు ఏదైనా ఇతర శాంతి భద్రతలకు సంబంధించిన విషయం లు ఉన్నాయా అని ఆరా తీయడం జరిగింది. వారికి శక్తి యాప్,100,112, కాకినాడ జిల్లా పోలీసు వాట్సాప్ యాప్ నెంబర్ 9494933233 తెలియ జేయడం జరిగింది.

### గంజా పావని కి సర్జరీ నిమిత్తం

# 2.5 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేత



**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 19..** జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామానికి చెందిన గంజా దుర్గాప్రసాద్ భార్య పావని కి చిన్న మెదడులో రక్తం గడ్డకట్టుకుపోవడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ వైద్యం చేయడం జరుగుతుంది. గొల్లలగుంట గ్రామ టిడిపి నాయకుడు రాయుడు గోవిందు, చింతాకుల ఈశ్వరరావు, గంజా శివన్నారాయణ కలిసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు విషయం తెలియజేయగా ఆయన వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయం సంప్రదించి ఆపరేషన్ చేయడానికి ఆర్థిక సహాయం రెండు లక్షల 50 వేల రూపాయలు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎల్వోసీ లెటర్ తీసుకువచ్చి శు క్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాయుడు గోవిందుకు, గంజా శివన్నారాయణ లకు ఎల్ వో సి లెటర్ అందజేసి అర్జెంటుగా ఆపరేషన్ నిర్వహించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



### ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

# కూటమి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం( మనసులో మాట) డిశంబరు 19:** కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం క ృషి చేస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు అమలాపురంలోని హౌసింగ్ బోర్డు కాలనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు నుంచి ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితులనుంచి 540 వినతులు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని బాధితులకు ఎమ్మెల్యే హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు నేతాజీ, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, పెచ్చెట్టి విజయలక్ష్మి, కర్రి రామస్వామి, దిన్న బాబు, పచ్చిమాల ఏడుకొండలు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాడ మాధవి, అబ్బాయి వెంకన్న, మాకిరెడ్డి పూరి?మ, గెల్లా మీనాకుమారి, బొర్రా ఈశ్వరరావు, పెద్దిరెడ్డి రాము ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ 385 వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట( మనసులో మాట) నవంబర్ 19..** కొత్తపేట మండలం పలివెల గ్రామంలో శు క్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 385 వినతులు అందాయి. వినతులను అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. మిగిలిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అప్పగించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పలివెల గ్రామానికి జూనియర్ లైన్‌మ్యాన్ నియామకం చేయాలని గ్రామస్తులు వినతిపెట్టగా, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని పలువురు అర్జీలు సమర్పించారు. అలాగే కాలువల్లో సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాలు కలిపివేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేయగా, అటువంటి చర్యలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల వద్దకే వెళ్లి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజలకు అందుబాటులో ఉండేలా పాలన సాగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ గా మట్లపాలెం అభివృద్ధి

- ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల
- మట్లపాలెం ఫిష్ ల్యాండింగ్ సెంటర్ అభివృద్ధికి కృషి
- కలెక్టర్ సగిలి షణ్మోహన్





**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 19:** జి. వేమవరం పంచాయతీ పరిధిలోని మట్లపాలెం మార్కెట్ గా అభివ ృద్ధి చేయనున్నట్లు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తెలిపారు. రాష్ట్రీయ క ృషి వికాస్ యోజన నిధులు రూ. కోటి వ్యయంతో నిర్మించిన భవనాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి క ృషి చేస్తోందని తెలిపారు. మత్స్యకారుల సౌకర్యార్థం నిర్మించిన ఫిష్ ల్యాండింగ్ సెంటర్ లెవిలింగ్, కోల్డ్ స్టోరేజ్ తదితర అదనపు సౌకర్యాల కల్పనకు నిధులు కేటాయించి అభివ ృద్ధి చేయాలని కలెక్టర్ ను కోరారు. మార్కెట్ ల్యాండ్ ఫిల్లింగ్, అప్రోచ్ రోడ్, బోట్లు కట్టుకొనుటకు జెట్టీల నిర్మాణం చేస్తామన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి వి. క ృష్ణా?రావు మాట్లాడుతూ ఈ మార్కెట్లో 14 గ్రామాలకు చెందిన మత్స్యకారులు 250 చోట్లమీద వేట సాగించి తీసుకొచ్చిన మత్స్య సంపదను అమ్ముకొనుటకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రతీరోజూ 10 నుంచి 15 టన్నుల మత్స్య విక్రయాల ద్వారా రూ.35 నుంచి 50 లక్షల మేర వ్యాపారం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, జిల్లా మత్స్యకార సహకార సంఘ అధ్యక్షుడు బి. రంగారావు, ఎంపీపీ రాయుడు సునీత, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి బాగ్యశ్రీ. గ్రామ సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు, మండల టిడిపి అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, ఫిషరీస్ ఏడీ ఎం.లావణ్య, ఎఫ్ఎఓ వి. అనూరాధ దేవి, మత్స్యకార ప్రతినిధులు కామాడీ మాతరాజు, కూటమి నాయకులు ఉంగరాల వెంకటేశ్వరరావు, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, నడింపల్లి వినోద్, టిళ్లపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# మంత్రి లోకేష్ కు అపూర్వ స్వాగతం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం, సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు శు క్రవారం నగరానికి విచ్చేసిన మంత్రి లోకేష్ కు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. మధురపూడి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన్న వస్తుండగా బూరుగుపూడి జంక్షన్ వద్ద మంత్రి లోకేష్ కు టీడీపీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో గజమాలతో టీడీపీ నాయకులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. గాడాల గ్రామంలో మంత్రి లోకేష్ కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్వారీ మార్కెట్ జంక్షన్ వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. పార్టీ జెండాలు, డప్పులు, బాణా సంచాలతో పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రాజమండ్రి లాలా చెరువు జంక్షన్ లో మంత్రి నారా లోకేష్ కు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్దవఎత్తున తరలివచ్చిన ప్రజలు అపూర్వ రీతిలో ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ మంత్రి లోకేష్ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగారు.























## హాయ్ వాసు.. చెప్పండి బాసూ..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** "హాయ్ వాసు".. ఆప్యాయంగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)ను చూస్తూ పలకరించారు మంత్రి నారా లోకేష్. ఆ వెను వెంటనే " చెప్పండి బాసూ" అంటూ ఎంతో గౌరవంగా వినయంగా అడిగారు లోకేష్ ను ఉద్దేశించి సిటీ ఎమ్మెల్యే వాసు. ఈ సంభోదన గురు శిష్యులుగా వారి మధ్య అనుబంధాన్ని చెప్పకనే తెలుస్తుంది. ఎమ్మెల్యే వాసుకు మంత్రి లోకేష్ అంటే చెప్పలేనంత అభిమానం. అంతే కాదు..లోకేష్ అనుచరుల్లో వాసుదే అగ్రస్థానం. నగరంలో ఏ కార్యక్రమం చేపట్టినా, మీడియా సమావేశం నిర్వహించినా, పార్టీ శ్రేణులతో ముచ్చటిస్తున్నా తప్పనిసరిగా 'లోకేష్' ప్రస్తావన వస్తుంది. శుక్రవారం రాజమహేంద్రవరంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి లోకేష్ వచ్చిన దగ్గర నుంచి తిరుగు ప్రయాణం అయ్యే వరకూ అన్నీ తానే అయి చాలా జాగ్రత్తగా ఏర్పాట్లను పరిశీలించారు. రాజమహేంద్రవరంలో తన పర్యటన ముగించుకుని వెళ్ళేటప్పుడు "వాసూ..థాంక్స్..చాలా చక్కగా కార్యక్రమాలు జరిపించావు.." అంటూ ఎమ్మెల్యే వాసును లోకేష్ కొనియాడారు. లోకేష్ అభినందనలతో రాజమహేంద్రవరం నగర టీడీపీ శ్రేణులలో ఉత్సాహం రెట్టింపయింది. మన బాసును మన బాసు బాస్ మెచ్చుకున్నారని సంతోషంగా చెప్పుకోవడం కనిపించింది.

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**విద్యాశాఖ మంత్రి లోకేష్ ని కలిసిన ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 19:** రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నగర పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు ఎండీ సత్యనారాయణ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బీ సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శి ఏ వెంకటరావు, కే డానియల్, పీ దుర్గారావు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ మేరకు
36 సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు సేవలు అందిస్తున్న ఫెడరేషన్ కు స్టాఫ్ కౌన్సిల్లో శాశ్వత సభ్యత్వం కల్పించాలని, జీవో 3 ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనులను ఆ ప్రాంతంలోనే నియామకాలు చేపట్టాలని కోరారు. జీవో 342 ప్రకారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు సెలవుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగోన్నతులు కల్పించాలని, 11వ పీఆర్సీ, డీఏ బకాయిలు, పెండింగ్ బిల్లులను చెల్లించాలని, 12వ పీఆర్సీ కమిటీని వేయాలని విజ్ఞప్తి చేశారు. 2025 - 26 సంవత్సరానికి 10వ తరగతి విద్యార్థులను తెలుగు, ఇంగ్లీష్ మీడియాలో పబ్లిక్ పరీక్షలు రాసే అవకాశాలు కల్పించాలన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల నుంచి మినహాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. తమ ఉద్యోగుల సమస్యలు విన్న విద్యా శాఖ మంత్రి

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 20 డిసెంబర్ 2025


## ధర్మవరంలో ఈ నెల 21న
# హిందూ సమ్మేళనం
### ఇంటింటా ఆహ్వాన కార్యక్రమం నిర్వహణ - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



ధర్మవరం డిసెంబర్ 19 (మనసులో మాట) ఈ నెల 21వ తేదీన ధర్మవరం కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న హిందూ సమ్మేళనానికి హిందూ బంధువులంతా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరుతూ ధర్మవరం పట్టణంలోని ఎనిమిదో వార్డులో ఇంటింటా ఆహ్వాన కార్యక్రమాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని, ప్రజలను స్వయంగా కలిసి హిందూ సమ్మేళనానికి హాజరుకావాలని ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ హిందువులను సంఘటితం చేసి సమాజంలో సమరసతను పెంపొందించేందుకు, స్వదేశీ భావనను బలపరచేందుకు, కుటుంబ విలువలను కాపాడేందుకు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు అలాగే పౌరుడిగా ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేసే ఉద్దేశంతో ఈ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మన పవిత్ర మాతృభూమిని తిరిగి విశ్వగురు స్థాయికి తీసుకెళ్లే దిశగా ఈ హిందూ సమ్మేళనం కీలకంగా నిలుస్తుంది' అని ఆయన పేర్కొన్నారు. కావున ధర్మవరంలో జరగనున్న ఈ హిందూ సమ్మేళనం సమాజ ఐక్యతకు, హిందూ ధర్మ విలువల పరిరక్షణకు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలవనుందని తెలిపారు. కుల-వర్ణాలకు అతీతంగా పిల్లలు, యువత, మహిళలు, కుటుంబ సభ్యులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




## యుటిఎఫ్ గంగవరం అధ్యక్షుడిగా రామ్మోహన్

**పలమనేరు డిసెంబర్19 (మనసులో మాట):** గంగవరం మండలం యుటిఎఫ్ శాఖ అధ్యక్షుడిగా ఎన్.రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా బి.హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సి.పి.ప్రకాష్ తెలియజేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.వి.రమణ ఎన్నికలకు ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు.... ఎన్నికల అధికారి సి.పి.ప్రకాష్, ఎన్నికల పరిశీలకులు పి.సి.బాబు నూతన కమిటీని తెలియజేశారు. గౌరవాధ్యక్షులుగా దయానంద, సహాధ్యక్షులుగా మునిరాజా, రుక్సానా బేగం, కోశాధికారిగా మురళీకృష్ణ ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా కౌన్సిలర్లుగా అమీర్ వల్లి, రాజేష్ రెడ్డి, గీత, లోకేశ్వరి, భాస్కరయ్య, గురునాథం, చెన్నకేశవులు ఎన్నికయ్యారని, అలాగే మండల కార్యదర్శులుగా గుణశేఖర్ రెడ్డి, కోదండరామిరెడ్డి, కళావతి, సుబ్రహ్మణ్యం, యుగంధర్, తేజోవతి, షణ్ముగం శెట్టి, హరీష్ ఎన్నికయ్యారని తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.... ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకోసం కృషి చేస్తామని, ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు పురుషోత్తం,గురుమూర్తి, నాగభూషణం, పాపయ్య, డివిజన్ నాయకులు ప్రసన్నకుమార్, మంజుల రాణి, ఆరిఫ్, చెన్నకేశవులు, రమేష్ బాబు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కాసం ఫ్యాషన్స్ ప్రారంభోత్సవానికి
## ఎమ్మెల్యేకు ఆహ్వానం



పలమనేరు డిసెంబర్ 19( మనసులో మాట):పలమనేరు పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఈ నెల 23న ఏర్పాటు కానున్న కాసం ఫ్యాషన్స్ నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని నిర్వాహకులు పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి ఆహ్వానించారు.

### ఎమ్మెల్యేను కలసిన
## బైరెడ్డి పల్లి, పంజాణి ఎస్ఐలు




**పలమనేరు డిసెంబర్ 19 ( మనసులో మాట ) :** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని బైరెడ్డిపల్లి మరియు పెద్దపంజాణి ఎస్సైలు శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఇటీవల కాలంలో కొత్త ఎస్ఐలుగా పోస్టింగ్ పొంది చిత్తూరు తాలూకా ట్రైని ఎస్ఐగా పనిచేసి బైరెడ్డిపల్లి ఎస్ఐ గా విధుల్లో చేరిన చందన ప్రియా మరియు పెద్ద పంజాణిలో ట్రైని ఎస్ఐగా పని చేస్తూ అక్కడే ఎస్ఐగా పని చేస్తున్న మారప్పలు ఎమ్మెల్యేను కలసి పుష్ప గుచ్చం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బందితో పాటు పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో
# ధర్మవరంలో సీసీ రోడ్డు నిర్మాణం



**ధర్మవరం డిసెంబర్ 19 (మనసులో మాట)** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపం వద్ద సుమారు 275 మీటర్ల పొడవుతో, రూ.40 లక్షల జనరల్ ఫండ్ వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధే లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ సమన్వయంతో ధర్మవరంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా నాణ్యమైన రోడ్లు నిర్మించడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక సహకారం, చొరవతో, ఆయన ఆధ్వర్యంలో మంజూరైన నిధులతో పనులు చేపట్టడం జరిగిందన్నారు.
నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులు వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు హరీష్ బాబు సూచించారు.

# 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తాం..
### - పరిటాల శ్రీరామ్



**ధర్మవరం డిసెంబర్ 19 (మనసులో మాట)..** 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నియోజవర్గంలో అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తామని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు శ్రీరామ్ కు తమ సమస్యలు చెప్పుకుని అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరితో ఆయన ఓపిగ్గా మాట్లాడి సమస్యలను విన్నారు.ముఖ్యంగా ధర్మవరం పట్టణం, రూరల్ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. కొంతమంది వ్యక్తిగత సమస్యలను కూడా వినతుల రూపంలో పరిటాల శ్రీరామ్ కు అందజేశారు.కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారమయ్యేలా అధికారులతో మాట్లాడారు. మరికొన్నింటికి నిరీ?త గడువులోగా పరిష్కారమయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పట్టణంలోని పలు కాలనీల్లో సిసి రోడ్లు, సీసీ డ్రైన్స్ సమస్య అధికంగా ఉందని కొందరు కార్యకర్తలు చెప్పగా,15 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా యుద్ధ ప్రాతిపదికన వాటిని నిర్మించేలా చూస్తామన్నారు. అత్యవసరమున్న కాలనీల్లో కొత్తగా డ్రైనేజీలు కూడా నిర్మిస్తామన్నారు. ప్రజా దర్బార్ లో ప్రజలు ఇచ్చిన వినితులన్నింటిని సంబంధిత అధికారులకు అందజేస్తామని సమస్యల పరిష్కారంలో ఎక్కడా రాజీ ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# ప్రతి వస్తువులో నాణ్యత తప్పనిసరి ఉండాలి..
### - ఎంఈఓలు గోపాల్ నాయక్. రాజేశ్వరి దేవి



**ధర్మవరం డిసెంబర్ 19 (మనసులో మాట)..** ప్రతి వస్తువులో నాణ్యత తప్పనిసరిగా ఉండాలని ఎం ఈ ఓ.1 రాజేశ్వరి దేవి, ఎంఈఓ.2గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక ఎమ్మార్సీలో వినియోగదారుల హక్కుల గురించి వివరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 24న వినియోగదారుల దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి వినియోగదారుడు తాము కొనుగోలు చేసిన వాటిపై నాణ్యత ఉండాలి సరి అయిన తూకం కూడా ఉండాలని తెలిపారు. ఎమ్మార్పీ ధరలకే అమ్మే విధంగా వస్తువులు ఉండాలని తెలిపారు. అదే కాకుండా వస్తువులు కొనుగోలు విషయంలో ప్రశ్నించే తత్వము కూడా ఉండాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల్లో కూడా చైతన్యం తీసుకొని రావాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఇందులో గెలిపించిన విద్యార్థులు జిల్లా సాయికి పంపడం జరుగుతుందని తెలిపారు.

### స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద నుండి
# కళాజ్యోతి సర్కిల్ కాలేజీ సర్కిల్ మీదుగా ర్యాలీ
### - మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్




**ధర్మవరం డిసెంబర్ 19 (మనసులో మాట)** నెల్లూరులో మున్సిపల్ కార్మికులపై జరిగిన పోలీసులా టీచర్ ని ఖండిస్తూ ధర్మారంలోని స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద నుండి కళాజ్యోతి సర్కిల్ మీదుగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. తదుపరి మున్సిపల్ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్పైచ్.బాషా మాట్లాడుతూ నెల్లూరు నగరంలో మున్సిపల్ కార్మికులు గత 40 రోజులుగా గత జులైలో జరిగిన సమ్మె సందర్భంగా మునిసిపల్ అధికారులు, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ శాంతియుతంగా పోరాటం చేస్తున్న పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడమే గాక గురువారం మున్సిపల్ కార్మికులపై పోలీసులు లాఠీచార్జి చేయడం దుర్మార్గపూరితమైన చర్య, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నము అని తెలిపారు.పోలీస్ లాఠీచర్జీలో ప్రతిమ అనే కార్మికురాలితోపాటు, నాగేశ్వరరావు అనే కార్మికుడు తీవ్రంగా గాయపడగా మరో పదిమందికి కూడా గాయాలయ్యాయి దుర్మార్గ చర్య అని తెలిపారు.
పైగా నెల్లూరులో అరెస్ట్ చేసిన మున్సిపల్ కార్మికులను బస్సుల్లో కుక్కి నగరానికి దూరంగా 25 కిలోమీటర్ల లో ఉన్న ముత్తుకూరు తీసుకు వెళ్తూ మగ పోలీసులు మహిళా కార్మికులపై దాడి చేసి కొట్టడం అనాగరిక చర్య అని తెలిపారు. రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మంత్రుల సబ్. కమిటీ పేరుతో కాలయాపన చేయడం కార్మికులను తీవ్ర అసంతృప్తికి గురిచేసింది అని ఆవేదన వ్యక్తం చేశారు.గత జులైలో జరిగిన సమ్మె సందర్భంగా సమ్మె కాలం జీతం చెల్లించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగీకరించారని జూలై 22వ తేదీ మున్సిపల్ మంత్రి డాక్టర్ పి నారాయణ అధికారులు తెలిపారు. కానీ నేటికీ సమ్మె కాలం జీతం చెల్లించలేదు అది మండిపడ్డారు.. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆప్కాస్ ద్వారా 60 ఏళ్లు నిండిన వారందరిని బలవంతంగా పదవీ విరమణ చేయిస్తున్నారు అని తెలిపారు. గతంలో 2023 మరియు 2024 లో జరిగిన 17 రోజుల సమ్మె సందర్భంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపు, సంక్షేమ పథకాలు అమలుకు నాడు ప్రభుత్వం రాతపూర్వక అగ్రిమెంట్ చేసింది.
నిర్బంధాలతో పోరాటాలను, ఉద్యమాలను అణచాలనుకోవడం ప్రభుత్వ అవివేకం తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేందుకు అవసరమైన జీవోలను విడుదల చేయాలి అది డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్.ఆదినారాయణ మున్సిపల్ యూనియన్ నాయకులు మేకల బాబు. ముకుంద. లక్ష్మీ ఓబులేసు. పెద్దక్క, చెన్నకేశవులు. ఆదినారాయణ. వెంకటరాముడు. బాలమురళి. డైలీవేజ్ కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా షాహిద్ అశ్రకుల ఖాన్ వర్ధంతి

పలమనేరు డిసెంబర్ 19( మనసులో మాట):ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు షాహిద్ అశ్రాకుల ఖాన్ వర్ధంతి కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముబారక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం
పలమనేరు పట్టణంలోని గవర్నమెంట్ కాలేజ్ ఉర్దూ పాఠశాల నందు ఆయన చిత్రపటాన్ని పెట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆయన జీవిత చరిత్రను ఆయన దేశం కోసం చేసిన త్యాగాన్ని స్వాతంత్ర పోరాట విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థి దేశభక్తితో దేశం కోసం పనిచేయాలని తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆయన జీవిత చరిత్ర గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ శరవణ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ వంశీ, బాలాజీ,శ్రీ రాములయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రము సందర్శించిన పిడి మెప్మా రవీంద్ర



**పలమనేరు డిసెంబర్ 19 (మనసులో మాట):** వ్యవసాయ శాఖ కార్యాలయం పరిధిలో పలమనేరు అర్బన్ (ఆర్.ఎస్.కె) రైతు సేవా కేంద్రమును పిడి మెప్మా రవీంద్ర సందర్శించడం జరిగింది. రైతు సేవా కేంద్రం నందు పనితీరును పరిశీలించి ఆర్ ఎస్ కె నిర్వహణ రిజిస్టరు డిస్ప్లే చేయబడిన బ్యానర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ.... రైతు సాగుచేసిన పంటల గురించి తెలుసుకొని వాటి సాగు ఖర్చులు ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట సాగులో మెలుకవలు ప్రకృతి వ్యవసాయం వల్ల లాభాల గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సంధ్యా, ఆర్.ఎస్.కె ఇంచార్జ్, ఏఈఓ కుమార్ నాయుడు, మెప్మా సి ఎం ఎం బాబా, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆశా కార్యకర్త మృతి



**ధర్మవరం డిసెంబర్ 19 (మనసులో మాట)..** పట్టణంలోని శివానగర్లో ఆశా కార్యకర్త అయిన ఇరానే (47) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మృతురాలు ఇరానే ఆశా కార్యకర్తగా ఉంటూ తన కుటుంబాన్ని పోషించేవారు. అనుకోకుండా గురువారం రాత్రి కొన్ని అనారోగ్య సమస్యలతో పాటు గురక రావడంతో, ఎందుకు ఇలా వస్తోంది అని కుటుంబ సభ్యులు గమనించారు. అంతలోనే ఎటువంటి కదిలిక లేకపోవడంతో హుటాహుటిగా ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పరీక్షించిన తర్వాత వారు అప్పటికే మృతి చెందడం జరిగిందని, గుండెపోటుతో మరణించడం జరిగిందని తెలిపారు. ఆశా కార్యకర్తగా ఇరానే ఎన్నో సేవలను కొనసాగించి, తోటి ఉద్యోగుల వద్ద, అధికారుల వద్ద మంచి గుర్తింపు పొందారని తెలిపారు. మృతురాలికి భర్త బాబా ఫక్రుద్దీన్ వ్యాపారం చేసుకుంటూ కుటుంబానికి సహాయాన్ని అందిస్తున్నాడని తెలిపారు. వీరికి ఇమ్రాన్, దాదు, షామీర్ అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇందులో ఇమ్రాన్ కు వివాహం జరిగిందని తెలిపారు. మొత్తం మీద అనుకోకుండా ఇరానే మృతి చెందడం వల్ల ఆ కుటుంబం విషాద ఛాయాల్లో మునిగిపోయింది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులతో పాటు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు.

## స్వామిత్వ సర్వే,అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ తనిఖీ చేసిన ధర్మవరం ఆర్డీవో మహేష్



ధర్మవరం డిసెంబర్ 19 (మనసులో మాట) రెవెన్యూ డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో అమలు అవుతున్న స్వామిత్వ సర్వే, అంగన్వాడి కేంద్రం హెల్త్ సబ్బు సెంటర్ ను ధర్మవరం ఆర్డీవో మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ గారు స్వామిత్వ బృందం పనితీరును సమీక్షించి, గ్రామస్థులతో స్వామిత్వ పథకం లక్ష్యాలు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ పరస్పర చర్చలు జరిపారు. అలాగే వెక్టర్టైజేషన్ డేటాతో భౌతిక విస్తీరా?న్ని క్రాస్ వెరిఫికేషన్ చేసి ఖచ్చితత్వం , పారదర్శకతను నిర్ధారించారు. ఏవైనా వ్యత్యాసాలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారు లను వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలోడీడీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, ఈఓఆర్డీ, పంచాయతీ కార్యదర్శి, వీఆర్ఓ,విలేజ్ సర్వేయర్ పాల్గొన్నారు. తదుపరి ఆర్డీవో సీకే పల్లి మండలం, నాగసముద్రం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం , సబ్ సెంటర్‌ను కూడా పరిశీలించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, సేవల అందజేత , నిర్వహణను సమీక్షించారు. ముఖ్యంగా మహిళలు , పిల్లలకు అందుతున్న సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ , సబ్ సెంటర్ పరిశీలనలో డీడీఓ, తహసీల్దార్ ఎంపీడీఓ పాల్గొన్నారు.గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు ప్రజలకు మెరుగైన సేవల అందజేతకు కృషి చేస్తామని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 20 డిసెంబర్ 2025



# ఐటీ ఉద్యోగులకు గంజాయి సరఫరా

**రాయదుర్గంలో భారీగా గంజాయి స్వాధీనం**

**హైదరాబాద్, డిసెంబర్ 19:** రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓఆఓం) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కస్ట్యూమర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

**74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం**

**రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి**



**హైదరాబాద్, డిసెంబర్ 19:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అను భవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లా డుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనే క సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొం దించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపా రు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

**క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు**

**సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం**

**పోలీసులకు ఫిర్యాదు.. దర్యాప్తు ప్రారంభం**



**నిజామాబాద్, డిసెంబర్ 19:** బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్‌ఆరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



# 41మంది మావోయిస్టుల సరెండర్



## వీరిలో కీలక నేత ఎర్రగొల్ల రవి

- తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన మరొకరు..
- మరో 11 మంది పీఎల్‌జీఏ కమిటీ సభ్యులు
- తొమ్మిది మంది దండకారణ్య టీమ్ మెంబర్స్
- తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగుబాటు

**నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపో యారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం.**

**హైదరాబాద్, డిసెంబర్ 19:** నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపో యారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జన-జీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయి-ఎన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపు మాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇ ప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌం టర్‌లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థా యి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులం తా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత

- సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము



**హైదరాబాద్, డిసెంబర్ 19:** ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో అంబేడ్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం అని అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.



## ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రండి

**ఎవరి సత్తా ఎంతో, ఎవరి శాతం ఎంతో ప్రజలే నిర్ణయిస్తారు**

**సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్**

**సిరిసిల్ల, డిసెంబర్ 19:** రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సిరిసిల్ల వేదికగా సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. ఆ మాటలు నిజమైతే బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. అప్పుడు ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో స్పష్టంగా తేలిపోతుందని అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందన్న సీఎం వ్యాఖ్యలు నిజమైతే ఉపఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో ఎన్నికలకు వస్తే ఎవరి సత్తా ఎంతో, ఎవరి శాతం ఎంతో ప్రజలే తీర్పు చెబుతారని వ్యాఖ్యానించారు. ఐదు నిమిషాల్లో మాట మార్చడంలో సీఎం సిద్ధహస్తుడని కేటీఆర్ విమర్శించారు. పదవుల కోసం వేలాడుతున్న ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి చూసి జాలిగా ఉందన్నారు. బయట కాంగ్రెస్‌లో చేరామని చెప్పి, స్పీకర్ ముందు అబద్ధాలు చెబుతున్నారని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒకప్పుడు మంత్రులు, స్పీకర్లుగా పనిచేసిన వారు చిన్న పదవుల కోసం దిగజారారని మండిపడ్డారు. స్పష్టమైన ఆధారాలు ఉన్నా స్పీకర్ కూడా అబద్ధాలు చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇందుకు ముఖ్యమంత్రే బాధ్యుడని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల రాజకీయ భవిష్యత్ పూర్తిగా ఆగమైందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి సంతలో పశువుల్లా ఎత్తుకెళ్లారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. రైతులను, మహిళలను మోసం చేసినందుకే కాంగ్రెస్‌కు ప్రజల నుంచి గుణపాఠం దక్కిందన్నారు. కాంగ్రెస్ దౌర్జన్యాలను ఎదిరించి సిరిసిల్లలో 80 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండా ఎగిరిందని తెలిపారు. పల్లెల అభివృద్ధికి కేసీఆర్ నాయకత్వమే శరణ్యమని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు.

## బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

**సోనూసూద్ సహా మాజీ క్రికెటర్లు యువరాజ్, ఊతప్పల ఆస్తుల అటాచ్**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, బాలీవుడ్ నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తుల్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఆ జాబితాలో నటి ఊర్వశీ రౌతేలా తల్లితో పాటు టీఎంసీ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ వీరిని ఇప్పటికే విచారించగా.. తాజాగా అటాచ్ చేసిన ఆస్తుల విలువ రూ.7.93 కోట్లని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గతంలో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరు మాజీ క్రికెటర్లు అన్ని విషయాలు తెలిసే వివిధ సంస్థల ప్రమోషన్ కోసం విదేశీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని గుర్తించింది. ఈ నేపథ్యంలోనే శిఖర్ ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల స్థిరాస్తిని, సురేశ్‌కు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్‌లను సీజ్ చేసేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్ వేదికగా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ కోసం సెలబ్రెటీలు కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇటీవల బెట్టింగ్ యాప్స్ కోసం ప్రమోషన్ చేసిన వారిపై ఈడీ కొరడాఝులిపిస్తుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, మనీ లాండరింగ్ నిరోధక చట్టం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అధికారులు దూకుడు పెంచారు. పీఎంఎల్ ఏ కేసులో ప్రముఖుల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటికే నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ, తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప, టీఎంసీ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి, నటి ఊర్వశి రౌతేలా తల్లి ఆస్తులు సైతం అటాచ్ చేశారు.

## వ్యవసాయ సహకార పాలకవర్గాల రద్దు

**గడువు ముగియడంతో ప్రభుత్వం ఉత్తర్వులు**

హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల కాలపరిమితి ముగియడంతో రద్దు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది. వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సహకార సొసైటీల నిర్వహణకు ఎన్నికల ద్వారా పాలకవర్గాలను నియమిస్తుంది. సొసైటీల సామర్థ్యాలకు అనుగుణంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు. ఎన్నికైన పాలకవర్గాలు ప్రభుత్వం ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అమలయ్యే పథకాలను అందిస్తాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ద్వారా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తుంది. 2020, ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

- పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- చంద్రబాబుకు జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
- కేంద్రాన్ని కోరిక కవిత



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19:** పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు జాగృతి అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి చేశారు. అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి 200 కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్‌బాల్ కోసం 10కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ

- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పీఆర్‌వోల వర్క్‌షాప్‌లో కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, డిసెంబర్ 19:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రెండేళ్ల పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలు కోరుకున్న మార్పును కేవలం రెండేళ్లలోనే వారి కళ్ల ముందే నిలబెట్టామని, ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహించిన పునశ్చరణ తరగతులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మేము అధికారం చేపట్టిన సమయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆ పరిస్థితి నుంచి బయటపడి, అభివృద్ధి-సంక్షేమాలను వేగంగా అమలు చేస్తున్నాం" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవాడికి అండగా నిలిచామని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి రంగాల్లో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతున్నాయని అన్నారు. అయితే ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా ఉండాల్సిన ప్రజా సంబంధాల అధికారుల పాత్ర మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు డిజిటల్ మీడియాను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి జిల్లాకు సమర్థవంతమైన జిల్లా ప్రజా సంబంధాల అధికారులను నియమించాలని, ఇతర విభాగాల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన ఉద్యోగులను వెనక్కి పంపించాలని, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఐఅండ్ పీఆర్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐడీసీ చైర్మన్ మువ్వ విజయబాబు, ఐ అండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక, సీఎం సీపీఆర్వో జీ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ



- ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
- షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 19:** దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్-2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం అని అన్నారు. ఎనిమిది రాష్ట్రాల కథలు ఇక్కడ మనం చూస్తున్నాం. హైదరాబాద్ అంటే మినీ ఇండియా. ఇలాంటి కార్యక్రమాలు మన దేశాన్ని ఇంకా దగ్గర చేస్తాయి. ఇక్కడ ఉన్న ప్రతి ఫిల్మ్ మేకర్‌కు నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. అవార్డు వచ్చినా రాకపోయినా.. మీ కథకి విలువ ఉంది. 15-20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి. ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్‌లో ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి.. యువ ప్రతిభావంతులను వెలికితీసేందుకు, కొత్త ఆలోచలనకు అంకురార్పణ చేసేందుకు లఘు చిత్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సినిమాల్లో ప్రజల సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి.. ఔత్సాహిక దర్శక నిర్మాతలకు సూచించారు. కాగా, ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఎండీ సీహెచ్ ప్రియాంక, నిర్వాహకులు ఉమా మహేశ్వరరావు, ఇతర ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.ఎఫ్‌డీసీ, దాదా సాహెబ్ పాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్, తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఐమ్యాక్స్‌లో రేపు, ఎల్లుండి ఇంటర్నేషల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్రాలను ప్రదర్శించనున్నారు. సుమారు 10 దేశాల నుంచి 700కుపైగా లఘు చిత్రాలు ప్రదర్శనకు రాగా.. వాటిలో ఉత్తమ చిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేసి ప్రదర్శించనున్నారు.

# గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెద్దాం

- త్వరలోనే కొత్త సర్పంచులతో సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తాం
- మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డికి సన్మానం
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**గజ్వేల్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

గజ్వేల్ నియోజకవర్గంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను దక్కించుకొని కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని, అయితే కార్యకర్తల కష్టంతోనే ఇది సాధ్యపడిందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండల సర్పంచ్ల ఫోరం ఎన్నికలు జరగగా, పిడిచెడ్ సర్పంచ్, న్యాయవాది అశోక్ రెడ్డిని అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా కోమటిబండ సర్పంచ్ అమరేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి వారిని సత్కరించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెద్దామని స్పష్టం చేస్తూ ఊహించని విధంగా గణనీయమైన ఫలితాలు సాధించినట్లు చెప్పారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల్లో సత్తా చాటుదామని స్పష్టం చేశారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ను ఇక్కడి ప్రజలు ఫాంహౌజ్ కు పరిమితం చేయగా, వచ్చిన ఫలితాలతో ఇంకా ఆయన ఏ ముఖం పెట్టుకొని తిరుగుతారని ఎద్దేవా చేశారు. గజ్వేల్ ప్రజల సమస్యలను గాలికొదిలిన కేసీఆర్, రెండేళ్ల కాలంలో రూ రెండు కోట్ల ప్రజల సొమ్మును అప్పనంగా మెక్కినట్లు విమర్శించారు. త్వరలోనే ఇక్కడి నూతన సర్పంచులను సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి తగిన నిధులు సాధిస్తామని, వాస్తవాలను జీర్ణించుకోలేని కొందరు బిఆర్ఎస్ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ వివిధ గ్రామాల సర్పంచులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**రాయికల్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

ప్రజాప్రతినిధులు గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సూచించారు. నియోజకవర్గంలోని ఇటిక్యాల, మంగ్యానాయక్ తండా, ఒడ్డేలింగాపూర్, కుర్మపల్లె తదితర గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలవగా ఆయన వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీరాంజీ బిల్లును రద్దు చేయాలి

**సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సంద బోయిన ఎల్లయ్య**



**గజ్వేల్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

గ్రామీణ ప్రజల ఉపాధిని దెబ్బతీసి పొట్ట కొట్టే వికసిత్ (భారత్ గ్యారంటీ ఫర్ రోజుగారు అండ్ ఆజీవిక మిషన్) వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు గజ్వేల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వీబీజీ రాంజీ బిల్లు ప్రతులను దాహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2004లో సిపిఎం పార్టీ మీద ఆధారపడిన కేంద్ర ప్రభుత్వం ఏర్పడిందని అప్పుడు ప్రజలకు ఉపాధి కల్పించాలని మంచి ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకురావడం జరిగిందని అన్నారు. దేశ ప్రజలకు ఉపాధి లభించడంతోపాటు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని అన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి వివిజి రాంజీ బిల్లు పార్లమెంట్లో పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల పన్నులను ఎగవేస్తూ, జిఎస్టి రూపంలో పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం లాగేసుకుంటుందని అన్నారు. పార్లమెంట్లో చర్చించకుండా, స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయకుండా పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఈ నూతన బిల్లులో గ్రామీణ ఉపాధి హామీ పని డబ్బులు గతంలో 90 శాతం కేంద్రం భరిస్తే ఇప్పుడు 60 శాతం కుదించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వాలపై 10 శాతం నుండి 40 శాతం అని అన్నారు. అదేవిధంగా దేశానికి స్వతంత్రం, లౌకిక ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడిన మహాత్మా గాంధీ పేరును తొలగించి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు కుంటుపడ్డాయని 200 రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ నూతన బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండ్ల స్వామి, స్వామి, ప్రవీణ్, రాజగోపాల్, రమేష్, నర్సింలు, పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ప్రశ్నిస్తే జైలుకా?

**జర్నలిస్టులపై కేసులా?**

**ఆర్టీసీ డిపో మేనేజర్, పోలీసుల తీరుపై సీపీఐ (ఎంఎల్) ఆగ్రహం**

**రాత్రి వేళ బస్సులు లేక విద్యార్థుల ఇబ్బందులు**

**నాన్ బెయిలబుల్ కేసులు ఎత్తివేయాలని కాశీనాథ్ డిమాండ్**

**నారాయణపేట, డిసెంబర్ 19 (మనసులో మాట):**

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడితే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం ప్రజాస్వామ్య విరుద్ధమని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మండిపడ్డారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాల నాయకులు, విలేకరులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అసలేం జరిగిందంటే.. గత మంగళవారం (తేదీ 17/12/2025) రాత్రి 7 గంటల సమయంలో నారాయణపేట బస్టాండ్‌లో బస్సులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రి 8 గంటలైనా బస్సులు రాకపోవడంతో, ఆడపిల్లలతో సహా విద్యార్థులంతా ఆకలితో అలమటించారు. దీనిని గమనించిన పీడీఎస్‌యూ, ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులు బస్సులు వేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు.



సమస్యను పరిష్కరించాల్సిన ఆర్టీసీ డిపో మేనేజర్.. ఆందోళన చేస్తున్న విద్యార్థి నేతలు సాయికుమార్, నరహరి, పవన్, ఏబీవీపీ నాయకులతో పాటు.. వార్తా సేకరణకు వెళ్లిన సాక్షి రిపోర్టర్ రాజేష్, జర్నలిస్ట్ శంకర్‌లపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి, కనీస సమాచారం ఇవ్వకుండా అరెస్ట్ చేసి జైలుకు పంపారని కాశీనాథ్ ఆరోపించారు. ప్రజా పాలనలో ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తున్నారని కాశీనాథ్ ధ్వజమెత్తారు. "స్వేచ్ఛగా తమ కలంతో ప్రజా సమస్యలను వెలికితీసే జర్నలిస్టుల చేతులకు కూడా సంకెళ్లు వేయడం ఎంతవరకు సమంజసం? ఇది స్వేచ్ఛను హరించడం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. డిపో మేనేజర్ నిర్లక్ష్యం వల్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

# గ్రూప్-3లో తిగుల్ ఉపాధ్యాయుడి ఎంపిక

**డీఎస్ఈహెచ్ఓడీలో జూనియర్ అసిస్టెంట్ గా నియామకం**



**జగదేవ్ పూర్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

ఇటీవల ప్రకటించిన గ్రూప్ 3 ఫలితాలలో జగదేవ్ పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నరేష్ ఎంపికయ్యాడు. 2024లో నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షలకు హాజరైన నరేష్ తాజాగా ప్రకటించిన ఫలితాలలో 702 ర్యాంకు సాధించి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లోని హెచ్ఓడి విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికయ్యాడు. కాగా నరేష్ ప్రస్తుతం రాయపోల్ మండలం వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నరేష్ గతంలో గ్రూప్ 2 పరీక్షలు ఉత్తీర్ణుడై ఇంటర్వ్యూ వరకు వెళ్లినప్పటికీ ఉద్యోగం సాధించలేకపోయాడు తాజాగా గ్రూప్ త్రీ లో ఉద్యోగం సాధించడంతో తిగుల్ గ్రామస్తులు, స్నేహితులు తోటి ఉపాధ్యాయులు నరేష్ ను అభినందించారు.

# ఎన్నికల్లో గెలుపొందిన రజక కుల బాంధవులకు ఘన సన్మానం



**గొల్లపెల్లి, డిసెంబర్ 19(మనసులో మాట):**

గొల్లపల్లి మండలం కేంద్రంలోని స్థానిక రెడ్డి సంఘ భవనంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం మండలంలో జరిగినటువంటి స్థానిక సంస్థ ఎన్నికలలో సర్పంచ్ గా మరియు వార్డు సభ్యుల గెలుపొందిన రజక కుల బాంధవులు అయిన ఓరుగంటి తిరుపతి (సర్పంచ్ బిబి రాజుపల్లి),తిరుమలాపురం ఐదవ వార్డు సభ్యులు ఓగులాపురం లచ్చయ్య,గోవింద్ పల్లె గ్రామం 4వ వార్డు సభ్యులు సాయిగీత హరీష్,అగ్గిమల్ల ఒకటవ వార్డు సభ్యులు సట్ట గంగవ్వ నందయ్య,వెంగలాపూర్ వార్డు సభ్యులు వనపర్తి రాజేందర్,వెనుగుమట్ల రెండో వార్డు సభ్యులు ఒడ్నాల వసంత స్వామి,ఇస్రాజ్ పల్లి ఏడవ వార్డు సభ్యులు జలిగామ లత నరేష్ లను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,రజక సంఘ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్ మరియు గోవిందుపల్లి రజక అధ్యక్షులు ఎనగందుల శంకరయ్య,కట్కూరి రామయ్య,నేరెళ్ల చంద్రయ్య,సట్ట ఎల్లయ్య,శాతల్ల రాజయ్య,ఓడ్నాల రాజేశం,శాతాల రవి,రామడుగు తిరుపతి,శాతాల్ల మహేష్,తాడూరి సంజయ్,శాతల వెంకటేష్,రజక సంఘ కుల బాంధవులు,తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్‌లో చలి పంజా

- గజగజ వణుకుతున్న జనం
- పగలు కూడా తగ్గని తీవ్రత.. సాయంత్రం అయితే నిర్మానుష్యం
- ఇళ్లకే పరిమితమవుతున్న వృద్ధులు, చిన్నారులు
- పనులకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్న రైతులు, కూలీలు
- జాగ్రత్తగా ఉండాలని వైద్యుల సూచన



**నాగార్జునసాగర్, డిసెంబర్ (మనసులో మాట):**

నాగార్జునసాగర్ జలాశయ ప్రాంతంతో పాటు పరిసర గ్రామాలను చలి వణికిస్తోంది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ప్రజలు గజగజలాడుతున్నారు. నవంబర్ చివరి వారం నుంచే చలి ప్రభావం మొదలైనప్పటికీ.. ప్రస్తుతం దాని తీవ్రత తారాస్థాయికి చేరింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో, తెల్లవారుజామున చలిగాలుల ప్రభావం అధికంగా ఉంటోంది. ఉదయం సూర్యుడు వచ్చినా కూడా చలి ఏమాత్రం తగ్గకపోవడంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికి సాహసించడం లేదు. ఉదయం 9 గంటల వరకు కూడా రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు. సాయంత్రం అయ్యిందంటే చాలు.. చలి భయంతో ప్రజలు ఇళ్లకు చేరుకుంటుండటంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. చలి నుంచి రక్షించుకునేందుకు ప్రజలు స్వెటర్లు, మంకీ క్యాపులు, దుప్పట్లను ఆశ్రయిస్తున్నారు. కాలనీలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సామూహికంగా చలి మంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. ఈ వాతావరణం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న ఈ సమయంలో చలి తీవ్రత రైతులను, కూలీలను ఇబ్బంది పెడుతోంది. పొగమంచు, చలి గాలుల వల్ల వేకువజామున పనులకు వెళ్లలేక పోతున్నామని వారు వాపోతున్నారు. వాతావరణంలో చోటుచేసుకున్న ఈ ఆకస్మిక మార్పుల వల్ల జలుబు, దగ్గు, శ్వాసకోశ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉన్ని దుస్తులు ధరించాలని, వెచ్చని ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## పనులకు వెళ్లలేకపోతున్నాం

రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతోంది. ఉదయం నిద్ర లేవాలంటేనే కష్టంగా ఉంది. పొలం పనులకు వెళ్లాలంటే చాలా సమయం పడుతోంది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి చలి ఎక్కువగా అనిపిస్తోంది. పిల్లలు, ముసలివాళ్లు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉంది.

**-మేరావత్ బుజ్జి, రైతు**



## వాకింగ్ చేయడం కష్టంగా ఉంది

"పట్టణంలో చలి ప్రభావం ఎక్కువగా ఉంది. ఆరోగ్య కోసం ఉదయాన్నే వాకింగ్ చేద్దామంటే చలి వల్ల సాధ్యం కావడం లేదు. బయటకు రావాలంటేనే వణుకు పుడుతోంది. గతం కంటే ఈసారి తీవ్రత ఎక్కువగా ఉంది.

**ఎం. వెంకటేశ్వర్లు, స్థానికుడు**



# కాగజ్ నగర్ పేపర్ మిల్లును సందర్శించిన రైతులు



**రాయికల్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

రాయికల్ మండలం సింగరావుపేట గ్రామ రైతులు సిర్పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా నీలగిరి, నరుగుడు, సుబాబుల్, జామాయిలు తోటల పెంపకంపై పేపర్ మిల్లు ఫీల్డ్ ఆఫీసర్ లింగంపల్లి రాజేశ్ (రాయికల్) రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ.. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు కింద తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి, ఆదాయం వచ్చే సాగుపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు.

# మియాపూర్ చౌరస్తాలోని ట్రాఫిక్ ఇక్కట్లు తొలగించాలి

**ట్రాఫిక్ సీఐ ను కలిసి వినతిపత్రం సమర్పించిన బీజేపీ నాయకులు**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 (మనసులో మాట):**

మియాపూర్ చౌరస్తాలోని ట్రాఫిక్ సమస్య వల్ల చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మియాపూర్ బీజేపీ నాయకులు అన్నారు. ఈ మేరకు ట్రాఫిక్ సీఐ ను కలిసి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొల్లారం,బాచుపల్లి నుండి వచ్చే వాహనాలను కచ్చితంగా ఎడమ వైపు వెళ్లే విధంగా మళ్లించాలని దీనివల్ల ప్రజలు ట్రాఫిక్ సమస్య నుండి ఉపశమనం కలుగుతుందని అందుకు తగినట్లుగా చర్యలు తీసుకోవాల్సిందిగా మియాపూర్ ట్రాఫిక్ సిఐను కోరారు. డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మాణిక్ రావు బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, రవి గౌడ్, ప్రభాకర్ , అభిరామ్ పాల్గొన్నారు.

# వెన్నెముక దెబ్బతిన్న బాధితునికి చేయూత

**ఆర్థిక సాయం అందజేసిన గజ్వేల్ బీజేపీ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్**



**గజ్వేల్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని అర్అడ్అర్ కాలనీ పల్లెపాహడ్ గ్రామానికి చెందిన యువకుడు ఇటీవల ప్రమాదం కారణంగా వెన్నెముక దెబ్బతిని మంచానికి పరిమితమైన భాస్కర్ నాయక్ కి గజ్వేల్ మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆయన మాట్లాడుతూ... కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముందు ముందు భారతీయ జనతా పార్టీ నుండి ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, గజ్వేల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు మడుగురి నరసింహ ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యునికి ఘన సన్మానం

**సన్మానించిన ట్రూ ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ సభ్యులు**



**గొల్లపెల్లి, డిసెంబర్ 19(మనసులో మాట):**



గొల్లపెల్లి మండల కేంద్రంలో శుక్రవారం ట్రూ ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సభ్యుడు ఎరవేణి రాహుల్ 10వ వార్డు సభ్యుడిగా ఘన విజయం సాధించిన సందర్భంగా యూత్ సభ్యులు రాహుల్ కు అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎరవేణి రాహుల్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో పొందుపరచిన హక్కుతో నేను ఈరోజు వార్డు సభ్యుడుగా పోటీ చేసే హక్కు కల్పించినారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య అయినా పరిష్కార దిశగా అడుగు వేస్తూ పెద్దల సలహాలతో నా తోటి మిత్రుల సలాలతో ముందుకు సాగుతాను అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్,సరసాని అనిల్ రెడ్డి,ఎనగందుల సాయి,ఎలగందుల గణేష్,నాగుల రాహుల్,ఎనగందుల లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, గౌతమ్, ప్రణయ్, అజిత్, తిరుపతి పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత రవాణా కోసం రాజీలేని కృషి చేస్తాం

- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- ఎల్లమ్మబండ ప్రధాన రహదారి వంద ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశం

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 (మనసులో మాట):**



ట్రాఫిక్ రహిత రవాణాసౌకర్యం కోసం రాజీలేని కృషి చేస్తామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు .ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఇంజనీరింగ్ విభాగం, విద్యుత్ విభాగం అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామారం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపెట్టామని అందులో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, కార్పొరేటర్ తో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా వెళ్ళి పరిశీలించామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ గోవర్ధన్, డీఈ రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి , విద్యుత్ విభాగం అధికారులు ఏడీఈ శ్యామ్, నాయకులు ,కార్యకర్తలు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి మోటార్లు బావిలో పడేసిన దుండగులు

**మైతాపూర్‌లో ఘటన**



**రాయికల్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగించేలా గుర్తుతెలియని వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. గ్రామస్తులకు నీరందించే మోటార్ల తాళ్లు కోసి వాటిని బావిలో పడేశారు. గురువారం ఉదయం యధావిధిగా నీటి సరఫరా చేసేందుకు మోటార్లు ఆన్ చేయడానికి గ్రామ పంచాయతీ సిబ్బంది బావి వద్దకు వెళ్లారు. అక్కడ చూడగా రెండు మోటార్లకు కట్టి ఉంచిన తాళ్లను ఎవరో కోసేసినట్లు గుర్తించారు. దీంతో మోటార్లు బావి అడుగుభాగాన పడిపోయి ఉండటాన్ని గమనించిన సిబ్బంది.. వెంటనే అధికారులకు, నూతన సర్పంచ్‌కు సమాచారం అందించారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి, ప్రజలకు నీటి ఇబ్బందులు సృష్టించిన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.



# సర్కారు ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

**గొల్లపల్లి పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌వో పర్యటన**

**గర్భిణీ స్త్రీల నమోదు సంఖ్య పెంచాలని సిబ్బందికి ఆదేశం**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జైపాల్ రెడ్డి**

**గొల్లపల్లి, డిసెంబర్ 19(మనసులో మాట):**

గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి వైద్య సిబ్బందికి సూచించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన శుక్రవారం గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రిజిస్టర్లను, వైద్య సేవలను ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బంది కి దిశానిర్దేశం చేస్తూ.. మండల వ్యాప్తంగా గర్భిణీ స్త్రీల నమోదు ప్రక్రియను ముమ్మరం చేయాలని ఆదేశించారు. గర్భిణీలకు అవగాహన కల్పించడం ద్వారా ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. సాధారణ కాన్పుల ప్రాముఖ్యతను, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న మెరుగైన సౌకర్యాలను ప్రజలకు వివరించాలని జైపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

**తక్కువ నీటితో ఎక్కువ సాగు: జిల్లా ఉద్యాన అధికారి ప్రతాప్ సింగ్**

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 19 (మనసులో మాట):**

సాంప్రదాయ పంటలైన వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని, తద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని మెదక్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామంలో రైతు గువ్వల సత్యనారాయణ సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలో అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. పంట దిగుబడిని పెంచడంలో కీలక పాత్ర పోషించే పరపరాగ సంపర్కం కోసం ఉపయోగపడే 'వీవిల్స్' (ముక్కు పురుగులు) ను అధికారి ప్రతాప్ సింగ్, ఆయిల్ పామ్ కంపెనీ డైరెక్టర్ రంగనాయకులు తోటలో వదిలారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రంగనాయకులు మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ తోటల్లో ఈ వీవిల్స్ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఇవి సహజసిద్ధంగా పరాగ సంపర్కం జరిపి, గెలల నాణ్యతను, దిగుబడిని పెంచుతాయని తెలిపారు. అనంతరం ఉద్యాన అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ.. వరి సాగుతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు ఎంతో లాభదాయకమని అన్నారు. ఒక ఎకరం వరి సాగుకు ఉపయోగించే నీటితో సుమారు 3 నుంచి 4 ఎకరాల ఆయిల్ పామ్ తోటను సాగు చేసుకోవచ్చని వివరించారు. ఈ పంటకు కోతుల బెడద గానీ, దొంగల భయం గానీ ఉండదని, అలాగే చీడపీడల ప్రభావం కూడా చాలా తక్కువని తెలిపారు. రైతులు ధైర్యంగా ఈ పంటను సాగు చేసి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి రచన, ఆయిల్ పామ్ కంపెనీ ప్లాంటేషన్



మేనేజర్ కృష్ణ రావు, డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్స్, ఉద్యాన విస్తరణ అధికారులు, డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లోకి నూతన సర్పంచులు

**గొల్లపెల్లి, డిసెంబర్ 19 (మనసులో మాట):**

గ్రామపంచాయతీ ఎలక్షన్లో స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన జగిత్యాల్ జిల్లాలోని గొల్లపల్లి మండలం భీమ్ రాజ్ పల్లి సర్పంచ్ అభ్యర్థి కొలగాని శ్రీలత - గంగ చారి,ఉప సర్పంచ్ బొమ్మెన రాజమ్మ,వార్డు సభ్యులు,కొలగాని దీవెన,కొలగాని ప్రవీణ,రేవల్లే కొమురయ్య,సామల రాజేశ్వరి,వారి అనుచర వర్గం 80 మంది శుక్రవారం ధర్మపురి మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రిని వీరు శాలువా కప్పి సన్మానించారు.

# మిత్రమా బాధపడకు!

**ఓడిన అభ్యర్థికి స్నేహితుల అండ**



**చిన్నశంకరంపేట, డిసెంబర్ 19 (మనసులో మాట):**

ఎన్నికల్లో ఓటమి పాలైన తమ స్నేహితుడికి అండగా నిలిచి, మనోధైర్యాన్ని కల్పించిన ఆసక్తికర ఘటన సూరారం గ్రామంలో చోటుచేసుకుంది. 4వ వార్డు సభ్యుడిగా తలారి రమేష్ అనే వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దీంతో నిరాశకు గురైన రమేష్‌కు ఆయన స్నేహితులు అండగా నిలిచారు. "రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం.. ఓడిపోయామని బాధపడకు, మేమున్నాం" అంటూ స్నేహితులు అతనికి భరోసా కల్పించారు. శుక్రవారం రమేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, అతనిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. స్నేహితుడి ఓటమిలోనూ తోడుగా నిలిచిన మిత్ర బృందాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తలారి రమేష్ స్నేహితులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానాలా.. 'సుస్తీ' దవాఖానాలా?

- 6 నెలలుగా డాక్టర్లు లేరు.. కుర్చీలపై దుమ్ము, ధూళి
- సిబ్బందికి జీతాలు లేవు.. రోగులకు మందుల్లేవు
- ప్రజా వైద్యంపై ప్రభుత్వానికి ఎందుకింత నిర్లక్ష్యం?
- సిద్దిపేటలో హరీష్ రావు ఆకస్మిక తనిఖీ.. సర్కార్ తీరుపై ఫైర్



**సిద్దిపేట, డిసెంబర్ 19 (మనసులో మాట):**

పేద ప్రజలకు ఇంటి వద్దే వైద్యం అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'బస్తీ దవాఖాన'లను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 'సుస్తీ దవాఖాన'లుగా మార్చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని బస్తీ దవాఖానాల దుస్థితిని స్వయంగా పరిశీలించేందుకు గురువారం ఆయన ఆకస్మిక పర్యటన చేశారు. పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న బస్తీ దవాఖానను హరీష్ రావు సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న స్టాఫ్ నర్స్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ.. "సిద్దిపేట పట్టణంలో ప్రజల సౌకర్యార్థం గతంలో నాలుగు బస్తీ దవాఖానలను ఏర్పాటు చేశాం. కానీ ప్రస్తుతం కేసీఆర్ నగర్‌లోని దవాఖాన మినహా.. మిగిలిన మూడు కేంద్రాల్లో (కాళ్లకుంట కాలనీ, లింగారెడ్డి పల్లి, ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద) గత ఆరు నెలలుగా డాక్టర్లే లేకపోవడం దారుణం," అని మండిపడ్డారు. డాక్టర్లు లేకపోవడంతో ఆ గదులన్నీ నిరుపయోగంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ కూర్చునే కుర్చీపై దుమ్ము పేరుకుపోయిందని, గది పెచ్చులు ఊడిపోతున్నా పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు. కనీసం డాక్టర్లే లేకుండా ప్రజలకు వైద్యం ఎలా అందుతుందని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. దవాఖానలో మందుల నిల్వలను హరీష్ రావు పరిశీలించగా, అనేక రకాల మందుల కొరత ఉన్నట్లు తేలింది. వైద్య సేవలు అందించే సిబ్బందిని కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని హరీష్ రావు ఆరోపించారు. అటెండర్లకు గత మూడు నెలలుగా జీతాలు రాలేదని, స్టాఫ్ నర్సులకు నవంబర్ నెల జీతం ఇంకా అందలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షపూరిత వైఖరి విడనాడి, పేదలకు అందే ప్రజా వైద్యాన్ని మెరుగుపరచాలని, వెంటనే డాక్టర్లను నియమించి, మందులు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# విపత్తుల వేళ అప్రమత్తతే రక్ష

- 22న రాష్ట్రస్థాయి మాక్ డ్రిల్
- వరదలు, పరిశ్రమల ప్రమాదాలపై మాక్ ఎక్సర్‌సైజ్
- అధికారులకు సీఎస్ రామకృష్ణ రావు దిశానిర్దేశం
- ఎన్డీఎంఏ సహకారంతో నిర్వహణ




**హైదరాబాద్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

రాష్ట్రంలో ఇటీవల కాలంలో అకస్మాత్తుగా సంభవిస్తున్న వరదలు, పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సహకారంతో ఈ నెల 22న (డిసెంబర్ 22) రాష్ట్రస్థాయి 'మాక్ ఎక్సర్‌సైజ్' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ సన్నాహక చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణ రావు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విపత్తులు చెప్పి రావని, వాటిని ఎదుర్కోవడానికి యంత్రాంగం ఎప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారుయ భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలు తమ నైపుణ్యాలను, వనరులను మెరుగుపరచుకోవాలని సూచించారు. విపత్తు సమయాల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ఈ మాక్ డ్రిల్ ద్వారా ప్రతిస్పందన వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకోవాలని ఆదేశించారు. డిసెంబర్ 22న నిర్వహించబోయే ఈ ఎక్సర్‌సైజ్‌లో ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి సారించనున్నారు: 1. వరదలు, 2. పరిశ్రమల ప్రమాదాలు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎస్డీఎంఏ, ఎస్డీఆర్ఎఫ్, జిల్లా కలెక్టర్లు, ఇతర ఏజెన్సీలు ఎలా స్పందిస్తున్నాయో పరీక్షించడం ఈ డ్రిల్ ముఖ్య ఉద్దేశం. ఈ సమావేశంలో ఐపీఎస్ డీజీ (ఫైర్ & డిజాస్టర్ రెస్పాన్స్) విక్రమ్ సింగ్ మాన్, ఎన్డీఎంఏ సభ్యులు, సివిల్ డిఫెన్స్, రెవెన్యూ, పోలీస్ శాఖల ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి కష్టాలు రాకూడదు

- 100 రోజుల్లో 15 వేల ఇంకుడు గుంతలు పూర్తి కావాలి
- వేసవి కార్యాచరణ-2026పై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సుదీర్ఘ సమీక్ష
- సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- అవసరాన్ని బట్టి అదనపు ట్యాంకర్లు, ఫిల్లింగ్ స్టేషన్లు
- నీటిని వృధా చేస్తే కఠిన చర్యలు.. మోటార్లపై స్పెషల్ డ్రైవ్
- 5 ఏళ్లలో 50 వేల ఇంకుడు గుంతలు.. 10 టీఎంసీల జల సంరక్షణే లక్ష్యం

**హైదరాబాద్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మహానగరంతో పాటు ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే యంత్రాంగం అప్రమత్తం కావాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్‌తో కలిసి సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లతో ఆయన అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి కార్యాచరణ ప్రణాళిక-2026, తాగునీటి సరఫరా, రెవెన్యూ వసూళ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం, ఎంసీసీ ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎండీ మాట్లాడుతూ.. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా క్షేత్ర స్థాయిలో 'మైక్రో లెవల్ ప్లాన్స్' (సూక్ష్మ స్థాయి ప్రణాళికలు) రూపొందించుకోవాలని సూచించారు. ఏ ప్రాంతంలోనైనా నీటి సరఫరా తక్కువగా ఉంటే, వెంటనే పక్క ప్రాంతాల నుంచి సర్దుబాటు చేసేలా ముందస్తు ఏర్పాట్లు ఉండాలి. నీటి సరఫరాలో కచ్చితమైన సమయపాలన పాటించాలి. ట్రాన్స్ మిషన్ అధికారులు ఎప్పటికప్పుడు ఇన్ ఫ్లో ను పర్యవేక్షిస్తూ, డివిజన్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలి. వేసవిలో పెరిగే డిమాండ్‌ను అంచనా వేసి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు సిద్ధం కావాలని అని పేర్కొన్నారు. నగరంలో ప్రస్తుతం 1150 ట్యాంకర్లు, 90 ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లు, 150 ఫిల్లింగ్ పాయింట్స్ అందుబాటులో ఉన్నాయని, డిమాండ్ ని బట్టి అదనపు ఫిల్లింగ్ స్టేషన్ల కోసం ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. నీటి వృధా, మోటార్ల వినియోగంపై ఉక్కుపాదం: జలమండలి సరఫరా చేసే అమూల్యమైన తాగునీటిని వాహనాలు కడగడానికి, ఇతర అవసరాలకు వాడుతూ వృధా చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌ను ఆదేశించారు. అలాగే, నల్లా సరఫరా సమయంలో మోటార్లు పెట్టి నీటిని తోడేవారిని గుర్తించేందుకు కాలనీల్లో 'స్పెషల్ డ్రైవ్' నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆదాయం పెంపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎండీ స్పష్టం చేశారు. వాణిజ్య కనెక్షన్ల బకాయిలను వెంటనే వసూలు చేయాలి. ప్రతి వెయ్యి రూపాయల పైన బిల్లు వచ్చే వినియోగదారులను గుర్తించి, 100 శాతం వసూలు చేయాలి. ప్రతి మేనేజర్ తన సెక్షన్ పరిధిలోని 'టాప్ 50' డిఫాల్టర్ల నుంచి బకాయిలు రాబట్టడం లక్ష్యంగా పెట్టుకోవాలి. రెవెన్యూ వసూలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిషన్ 'ఇంకుడు గుంత' - 100 రోజుల ప్రణాళిక: భూగర్భ జలాలను పెంచేందుకు వచ్చే 100 రోజుల్లో భారీ లక్ష్యాలను ఎండీ నిర్దేశించారు. 100 రోజుల్లో 15 వేల ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలి. 200 గజాల స్థలం ఉన్న ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత అవసరం. 300 గజాల పైన ఉన్న



ప్రతి ప్రాంగణంలో ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరి. నిరుపయోగ బోరు బావులే ఇంకుడు గుంతలు: జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 8285 బోర్ వెల్స్ లో 4569 నిరుపయోగంగా ఉన్నట్లు గుర్తించారు. వీటిని 'హార్వెస్టింగ్ పిట్'లతో కలిపి 'ఇంజక్షన్ బోర్‌వెల్'గా మార్చాలని ఆదేశించారు. నాలుగు జిల్లాల పరిధిలోని సుమారు 1200 ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకుడు గుంతలు నిర్మించేలా ఆయా డీఈవోలకు లేఖలు రాయనున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ పరిధిలో రాబోయే 5 సంవత్సరాల్లో 50 వేల ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఎండీ తెలిపారు. తద్వారా 5 నుంచి 10 టీఎంసీల వర్షపు నీటిని భూగర్భంలోకి చేర్చవచ్చని, ఇదే జరిగితే భవిష్యత్తులో కృష్ణా ఫేజ్-4 లేదా ఇతర భారీ ప్రాజెక్టుల అవసరం ఉండదని అభిప్రాయపడ్డారు. కొత్త నల్లా కనెక్షన్ల కోసం వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు. మెట్రో కస్టమర్ కేర్ కు వచ్చే ఫిర్యాదులను, ముఖ్యంగా కలుషిత నీరు, సీవరేజి ఓవర్ ఫ్లో, మిస్సింగ్ మ్యాన్ హోళ్ల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. ఆఫ్ లైన్ ఫిర్యాదులను కూడా రికార్డు చేసి పరిష్కరించాలన్నారు. సమావేశంలో జలమండలి ఆపరేషన్ డైరెక్టర్లు టీవీ శ్రీధర్, వినోద్ భార్గవ, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోట్‌పల్లి నూతన సర్పంచ్ భర్తపై హత్యాయత్నం

**నిందితులను కఠినంగా శిక్షించాలని వీరశైవ సమాజం డిమాండ్**

**సంగారెడ్డి, డిసెంబర్ 19 (మనసులో మాట):**



వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి గ్రామంలో నూతన సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్య స్వామిపై అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. అత్యంత వెనుకబడిన జంగమ కులానికి చెందిన వ్యక్తి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై, ఇంకా ప్రమాణస్వీకారం కూడా చేయకముందే ఈ తరహా దాడి జరగడం తీవ్రంగా ఖండనీయమని సంగారెడ్డి వీర శైవ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్ప పల్లి నర్సింలు అన్నారు. ఈ దాడికి కారణమైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కూడా సంగయ్యపై భౌతిక దాడులు, బెదిరింపులు జరిగినట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. అదే వ్యక్తులు ఈ హత్యాయత్నానికి పాల్పడి ఉండవచ్చని కుటుంబం అనుమానం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, కోట్‌పల్లి గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ దాడిలో సంగయ్యకు తీవ్ర గాయాలు కాగా, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. సంగయ్యకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించాలని కూడా వీర శైవ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్ప పల్లి నర్సింలు కోరారు.

# గుండెపోటుతో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి రజక సంఘం అండ

**బాధిత కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సాయం అందజేత**

**సీసీసీ టౌన్‌షిప్‌లో తాండూర్ శంకర్ కుటుంబానికి పరామర్శ**



**నస్పూర్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీసీసీ టౌన్‌షిప్‌కు చెందిన రజక సంఘం సభ్యుడు తాండూర్ శంకర్ ఇటీవల గుండెపోటుతో మరణించడం పట్ల స్థానిక రజక సంఘం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు సంఘం సభ్యులు ముందుకొచ్చారు. శనివారం (20/12/2025) నాడు శంకర్ పెద్దకర్మ జరగనున్న నేపథ్యంలో, శుక్రవారం నాడు సీసీసీ టౌన్‌షిప్ రజక సంఘం ప్రతినిధులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, సంఘం తరఫున రూ. 5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్, గ్రామ ప్రధాన కార్యదర్శి రాయరాకుల రాజు, ఉపాధ్యక్షులు చల్లగురుగుల అశోక్, తంగళ్ళపల్లి శంకర్, కోశాధికారి సామ్రాజ రమేష్, సహాయ కార్యదర్శి పాయిరాల రాజయ్య, గౌరవ అధ్యక్షులు రాగుల ఓదెలు, యూత్ అధ్యక్షులు బూతుకూరి అంజి, రజక సంఘం నాయకులు ఎల్లయ్య, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో దివ్యాంగులకు చోటివ్వాలి

**కో-ఆప్షన్ మెంబర్లుగా అవకాశం కల్పించండి**

**వికలాంగుల హక్కుల పోరాట సమితి డిమాండ్**

**పాలనలో మాకూ భాగస్వామ్యం కావాలి: జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ**

**నూతన సర్పంచులు, ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి**



**మంచిర్యాల, డిసెంబర్ 19 (మనసులో మాట):**

స్థానిక సంస్థల పాలనలో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించాలని, గ్రామ పంచాయతీ కో-ఆప్షన్ మెంబర్లుగా వారికి అవకాశం ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు మందమరి మండలం పులిమడుగు గ్రామంలో సమితి ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాల్లో వికలాంగులను భాగస్వామ్యం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. "ప్రతి గ్రామంలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, ఆసరా పెన్షన్ దారులు అధిక సంఖ్యలో ఉన్నారు. వారి సమస్యలు, అవసరాలు మాకు బాగా తెలుస్తాయి. కాబట్టి వారి సేవలు కొనసాగించేందుకు, సమస్యల పరిష్కారానికి వీలుగా పంచాయతీ కో-ఆప్షన్ మెంబర్ పదవులను దివ్యాంగులకు కేటాయించాలి" అని ఆయన కోరారు. ఈ విషయంలో నూతన సర్పంచులు, రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు ఇందూరి రమేష్, నాయకులు బానోతు రాజు, బొడ్డుల బుచ్చిరాజం, ధరావత్ రాందాస్, దురిశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# న్యాయవాదుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

**సంగారెడ్డిలో పొన్నం అశోక్ గౌడ్ పర్యటన**

**బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యాయవాదులతో భేటీ**

**వృత్తి గౌరవాన్ని కాపాడేలా పనిచేస్తామని హామీ**



**సంగారెడ్డి, డిసెంబర్ 19 (మనసులో మాట):**

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో హైకోర్టు సీనియర్ కౌన్సిల్ పొన్నం అశోక్ గౌడ్ శుక్రవారం సంగారెడ్డి బార్ అసోసియేషన్‌ను సందర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక న్యాయవాదులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రాధాన్యతను వివరించారు. న్యాయవాదుల హక్కులు, వారి సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. న్యాయ వ్యవస్థ బలోపేతంలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని, వారి వృత్తి గౌరవాన్ని కాపాడేలా బార్ కౌన్సిల్ పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బార్ కౌన్సిల్ ద్వారా న్యాయవాదులకు మరింత బలమైన వేదికను నిర్మించాల్సిన అవసరం ఉందని పొన్నం అశోక్ గౌడ్ పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం తరఫున తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని, అందరికీ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ ఎస్. దినేష్ ముదిరాజ్, సీనియర్ న్యాయవాదులు సంతోష్ గౌడ్, ఎన్. దినేష్ గౌడ్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, అరుణ్ గౌడ్, రమేష్ రాజ్, మాధవి, సంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా వీరభద్రస్వామి పల్లకి సేవ



**సంగారెడ్డి, డిసెంబర్ 19 (మనసులో మాట):**

మార్గశిర అమావాస్యను పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ భద్రకాలి వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో వీరభద్ర స్వామి పల్లకి సేవను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం స్వామివారి పల్లకిని ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధల మధ్య ఊరేగించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**మంత్రి కొండా సురేఖ**

**వరంగల్, డిసెంబర్ 19:** చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవడతాయని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ జిల్లాలోని టీజీఎంఆర్ఎస్ జూనియర్ కాలేజీ వేదికగా గురువారం 'జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ఉ2025' ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి రాక సందర్భంగా విద్యార్థులు చేసిన మార్చ్‌ఫాస్ట్, ప్రదర్శించిన విన్యాసాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పర్యావరణ హితాన్ని చాటుతూ విద్యార్థులు తమ చేతులతో కాగితంతో తయారు చేసిన పూల బొకేలతో మంత్రికి స్వాగతం పలికారు. అంతేకాకుండా విద్యార్థుల చైతన్యానికి అద్దం పడుతూ కాగితపు పూలతో రూపొందించిన ప్రత్యేక 'సెల్ఫీ పాయింట్'ను మంత్రి ప్రారంభించారు. విద్యార్థుల సృజనాత్మకతను చూసి మంత్రి పులకించిపోయారు. అనంతరం జెండా ఆవిష్కరణ, తెలంగాణ జాతీయ గీతాలాపన, టోర్నమెంట్ టార్చ్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర వికాసానికి, శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే తత్వం క్రీడల ద్వారానే వస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. 600 మంది విద్యార్థుల సందడి: ఈ క్రీడా సంబరాల్లో 8 పాఠశాలలకు చెందిన సుమారు 600 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, ఆర్డీవో సుమ, బీఎండబ్ల్యూ రమేష్, ఆర్ఎల్సీ జంగా సతీష్, కార్పొరేటర్ సువర్ణ, మైనారిటీ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్, స్కూల్ యాజమాన్యం, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**క్రీడాకారిణికి మంత్రి సురేఖ అభినందన**

తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ గురుకుల విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థిని మహమ్మద్ అసియా కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఇటీవల తమిళనాడులోని చెన్నైలో అక్టోబర్ 5న జరిగిన కరాటే పోటీల్లో అసియా ఈ అరుదైన ఘనతను సాధించింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, తన పర్యటనలో భాగంగా శుక్రవారం హన్మకొండ మైనారిటీ విద్యా సంస్థను సందర్శించి అసియాను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అసియా తనకు లభించిన గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్‌ను మంత్రి సురేఖకు చూపించి వివరాలు వెల్లడించింది. చెన్నైలో జరిగిన కరాటే ప్రదర్శనలో సుమారు 3 వేల మంది కరాటే ఛాంపియన్లు పాల్గొనగా, 17 మంది సమన్వయకర్తల పర్యవేక్షణలో కేవలం 863 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారని అసియా తెలిపింది. అందులో తెలంగాణకు చెందిన మైనారిటీ గురుకుల విద్యార్థిని కావడం ప్రత్యేక విశేషమని మంత్రి సురేఖ పేర్కొన్నారు. అసియా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. అవసరమైతే ఎలాంటి సహాయం కావాలన్నా నేరుగా తనను సంప్రదించాలని మంత్రి సూచించారు. ఈ విజయం మైనారిటీ గురుకుల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.

# జర్నలిస్టులు, ఉద్యోగులకు గుడ్ న్యూస్

## వెల్‌నెస్ సెంటర్లలో వైద్య సేవల విస్తరణ

- నిమ్స్ పరిధిలోకి కూకట్‌పల్లి, ఖైరతాబాద్ సెంటర్లు
- మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నిర్వహణలోకి మరో 10 సెంటర్లు
- అందుబాటులోకి రానున్న స్పెషాలిటీ, సూపర్‌స్పెషాలిటీ డాక్టర్లు
- ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి, డిసెంబర్ 19 (మనసులో మాట):**

ఉద్యోగులు, జర్నలిస్టులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా ఈజేహెచ్ఎస్ (ఎంప్లాయీస్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్) వెల్‌నెస్ సెంటర్లలో సేవలను విస్తరించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. వెల్‌నెస్ సెంటర్లలో కార్డియాలజీ, నెఫ్రాలజీ తదితర స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే అంశంపై మంత్రి శుక్రవారం అధికారులతో సమీక్ష చేశారు. హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, డీఎంఈ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈజేహెచ్ఎస్ పరిధిలోని జర్నలిస్టులు, ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లను ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నిర్వహిస్తోంది. సేవల విస్తరణ ప్రణాళికలో భాగంగా.. ఖైరతాబాద్, కూకట్‌పల్లి వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలను నిమ్స్‌కు, మిగిలిన 10 వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలను మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మెడిసిన్, డెంటల్, ఫిజియోథెరపీ వంటి సేవలను వెల్‌నెస్ సెంటర్లు అందిస్తున్నాయి. కొన్నిచోట్ల గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ సేవలు అందుతున్నాయి. ఇకపై జనరల్ సర్జరీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, పీడియాట్రిక్స్, న్యూరాలజీ, డెర్మటాలజీ వంటి స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను కూడా వెల్‌నెస్ సెంటర్లలో దశలవారీగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆయా స్పెషాలిటీలకు సంబంధించిన డాక్టర్లను, సిబ్బందిని వెల్‌నెస్ సెంటర్లలో నియమించడంతో పాటు, పేషెంట్లకు టెస్టులు చేసేందుకు అవసరమైన పరికరాలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు వేళాయె

**టీజీసెట్-2026 నోటిఫికేషన్ విడుదల**

**5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం**

**జనవరి 21 దరఖాస్తులకు చివరి తేదీ**

**ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష: వరంగల్ జిల్లా డిసిఒ పి.అపర్ణ**

**వరంగల్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో 2026ఉ27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సీట్ల భర్తీకి నిర్వహించే 'తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్షఉ2026' కు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ జిల్లా డిసిఒ పి.అపర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా రాష్ట్రంలోని నాలుగు ప్రధాన గురుకుల సొసైటీల పరిధిలోని పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇందులో తెలంగాణ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మరియు మైనారిటీ రెసిడెన్షియల్ సంస్థలు ఉన్నాయి. మెరిట్ మరియు రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత విద్య, వసతి, పోషకాహారంతో కూడిన భోజనం, పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్ములు మరియు క్రీడా సామగ్రిని అందిస్తుంది. అంతేకాకుండా భవిష్యత్తులో ఐఐటీ, నీట్, సీయూఈటీ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తారని డిసిఒ వివరించారు. దరఖాస్తు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి. చివరి తేదీ: 21-01-2026. పరీక్ష తేదీ: 22-02-2026 (ఆదివారం). పరీక్ష సమయం: ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు. వరంగల్ జిల్లా పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా గడువులోగా దరఖాస్తు చేసుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిసిఒ అపర్ణ కోరారు.

# రిలయన్స్ స్మార్ట్ పై కేసు

**ఎంఆర్‌పీ కంటే ఎక్కువ వసూలు!**

**పాండ్స్ క్రీమ్‌పై రూ.10 అదనపు బాదుడు**

**బిల్లుతో సహా ఫిర్యాదు చేసిన వినియోగదారుడు**

**తనిఖీలు చేసి కేసు నమోదు చేసిన లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్**



**వరంగల్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

గరిష్ట చిల్లర ధర కంటే ఎక్కువ ధరకు వస్తువులను విక్రయిస్తున్న వరంగల్ పోస్టాఫీసు సెంటర్‌లోని 'రిలయన్స్ స్మార్ట్' స్టోర్‌పై లీగల్ మెట్రాలజీ అధికారులు కొరడా ఝుళిపించారు. వినియోగదారుడి ఫిర్యాదు మేరకు విచారణ జరిపి కేసు నమోదు చేసినట్లు జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ మనోహర్ తెలిపారు. వరంగల్‌కు చెందిన జడల శ్యామ్ అనే వ్యక్తి పోస్టాఫీసు ప్రాంతంలోని రిలయన్స్ స్మార్ట్‌లో షాపింగ్ చేశారు. ఇందులో భాగంగా పాండ్స్ మాయిశ్చరైజింగ్ క్రీమ్‌ను కొనుగోలు చేశారు. ఆ ప్యాక్‌పై స్పష్టంగా ఎంఆర్‌పీ ధర రూ. 131 అని ముద్రించి ఉండగా, స్టోర్ నిర్వాహకులు మాత్రం వినియోగదారుడి నుంచి రూ. 141 వసూలు చేశారు. ఎంఆర్‌పీ కంటే అదనంగా డబ్బులు వసూలు చేయడాన్ని గమనించిన శ్యామ్.. తాను చెల్లించిన బిల్లు రసీదుతో సహా లీగల్ మెట్రాలజీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఇన్‌స్పెక్టర్ మనోహర్ సిబ్బందితో కలిసి స్టోర్‌లో తనిఖీలు చేపట్టారు. రెండో బిల్లును కూడా పరిశీలించి, ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరకు అమ్మినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించిన రిలయన్స్ స్మార్ట్ యాజమాన్యంపై 'లీగల్ మెట్రాలజీ ప్యాకేజీ కమోడిటీ రూల్స్-2011' ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ మనోహర్ వెల్లడించారు. వినియోగదారులు ఎంఆర్‌పీని గమనించి కొనుగోళ్లు చేయాలని, మోసపోతే ఫిర్యాదు చేయాలని సూచించారు.

# నేటి నుంచే శిల్పారామంలో ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా

**450 స్టాల్స్‌తో భారీ ఏర్పాట్లు**

- హస్తకళల హరివిల్లు.. మాదాపూర్ శిల్పారామంలో నేటి నుంచి సందడి
- 450 స్టాల్స్ ఏర్పాటు.. ప్రవాస భారతీయుల సాంస్కృతిక ప్రదర్శనలు
- నగరవాసులు తరలిరావాలని కిషన్ రావు ఐఏఎస్ పిలుపు




**హైదరాబాద్, డిసెంబర్ 19 (మనసులో మాట):**

హైదరాబాద్ నగరవాసులకు, కళా ప్రేమికులకు పండుగ వాతావరణం నెలకొంది. మాదాపూర్‌లోని శిల్పారామం వేదికగా ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ హస్తకళా ఉత్సవం "ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా" నేటి నుంచి (డిసెంబర్ 20) అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్ క్రాఫ్ట్స్ ప్రేమికుల అభిరుచికి తగ్గట్టుగా, దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కళాకారులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ మేళాను నిర్వహిస్తున్నారు. భారత ప్రభుత్వ జౌళి శాఖ డెవలప్మెంట్ కమిషనర్, నేషనల్ జ్యూట్ బోర్డు మరియు శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరుగుతోంది. ఈసారి దాదాపు 450 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. దేశంలోని నలుమూలల నుంచి వచ్చిన హస్తకళాకారులు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించనున్నారు. మేళాలో ప్రతిరోజూ సందర్శకులను అలరించేందుకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తంజావూరులోని సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, నాగపూర్‌లోని సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో కళాకారులు సిద్ధి ధమాల్, ఫాగ్, ఘుమార్, చౌ నృత్యం, గారడీ గొంబె, కర్గం, కావడి, సంబల్పూరి వంటి అద్భుతమైన జానపద నృత్యాలను ప్రదర్శించనున్నారు. ఈసారి ప్రత్యేక ఆకర్షణగా భారతీయ కళాకారులతో పాటు ప్రవాస భారతీయులు కూడా పాలుపంచుకుంటున్నారు. లండన్, దుబాయ్, హ్యాంగ్ కాంగ్, కాలిఫోర్నియా, హవాయి, టెక్సాస్, ఫోనిక్స్ వంటి ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రదర్శనలతో అలరించనున్నారు. హైదరాబాద్ అస్సాం అసోసియేషన్, మహారాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో కూడా సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ ఉత్సవం కోసం శిల్పారామాన్ని రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ హస్తకళా ఉత్సవాన్ని విజయవంతం చేయడంతో పాటు చేనేత కళాకారులను ప్రోత్సహించాలని శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి. కిషన్ రావు పిలుపునిచ్చారు.

# కీలక పోరు కోసం టీమిండియాలో మార్పులు

## తుది జట్టులోకి సంజూ శాంసన్



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న ఐదో టీ20 సమరంలో టాస్ ముగిసింది. ఈ నిర?యాత్మక పోరులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ చేయనుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2–1 ఆధిక్యంలో ఉండగా, ఈ మ్యాచ్ గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించాలని పట్టుదలగా ఉంది. ఎందుకంటే ఇప్పటివరకు దక్షిణాఫ్రికాపై సొంత గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ కూడా గెలవలేదు. ఈరోజు గెలిస్తే ఆ లోటు తీరిపోతుంది. ఈ కీలక పోరు కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో మూడు ప్రధాన మార్పులు చేసింది. వ్యక్తిగత కారణాలతో గత మ్యాచ్‌కు దూరమైన స్పీడ్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా, గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సంజూ శాంసన్ తుది జట్టులోకి వచ్చాడు. అలాగే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ కు చోటు దక్కింది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా కాలి బొటనవేలికి గాయం కావడంతో గిల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తన పేసర్ అన్రిచ్ నోకియాను పక్కన పెట్టి, స్పిన్నర్ జార్జ్ లిండేను బరిలోకి దింపింది. ఈ మ్యాచ్‌లో అందరి కళ్లు యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మపైనే ఉన్నాయి. విరాట్ కోహ్లీ పేరిట ఉన్న ఒక భారీ రికార్డును బద్దలు కొట్టేందుకు అతను కేవలం 47 పరుగుల దూరంలో ఉన్నాడు. ఒక క్యాలెండర్ ఇయర్ (ఏడాది)లో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కోహ్లీ (2016లో 1614 పరుగులు) రికార్డును అభిషేక్ అధిగమించే అవకాశం ఉంది. అదే సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ టీమిండియాను కాస్త కలవరపెడుతోంది. ఈ ఏడాది ఆడిన 18 ఇన్నింగ్స్‌ల్లో సూర్య ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోవడంతో, ఈరోజు భారీ ఇన్నింగ్స్ ఆడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. దక్షిణాఫ్రికా జట్టుకు కూడా ఈ మ్యాచ్ చావోరేవో లాంటిది. సిరీస్ కోల్పోకుండా ఉండాలంటే వారు ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి. 2023 జనవరి నుంచి ఆడిన 13 ద్వైపాక్షిక సిరీస్‌ల్లో దక్షిణాఫ్రికా కేవలం ఒక్కటి మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు చూస్తుంటే ఆ జట్టు ఎంతటి ఒత్తిడిలో ఉందో అర్థమవుతోంది. అయితే, అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది కాబట్టి భారీ స్కోరు నమోదయ్యే అవకాశం ఉంది. రాత్రి వేళ మంచు కురిసే ఛాన్స్ ఉన్నందున, ఛేజింగ్ చేసే జట్టుకు ప్రయోజనం ఉంటుందని భావించి దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకుంది. మరి భారత బ్యాటర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

**ఇరు జట్లు స్క్వాడ్స్ ఇవే**

టీమిండియా : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్

దక్షిణాఫ్రికా స్క్వాడ్ : క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్కరం (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జెన్సన్, కార్బిన్ బాష్, లుంగీ ఎన్గిడి, ఓట్నీల్ బార్ట్‌మాన్





# యువరాజ్ సింగ్, ఉతప్ప ఆస్తులు ఈడీ అటాచ్

## బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం జరిగింది. భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఇందులో యువరాజ్ సింగ్ రూ. 2.5 కోట్లు, ఉతప్ప రూ. 8.26 లక్షల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లతోపాటు ప్రముఖ సినీ సెలబ్రిటీల ఆస్తులను సైతం ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 7.93 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ లిస్ట్?లో యువీ, ఉతప్పతోపాటు సినీ నటులు ఊర్వశీ రౌతెలా, సోనూ సూద్, మిమి చక్రవర్తి, అంకుశ్ హజారా, నేహా శెట్టి ఉన్నారు. వీళ్లంతా గతంలో 1xBet అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారంలో ఇప్పటికే వీళ్లకు నోటీసులు ఇచ్చిన దర్యాప్తు సంస్థ విచారించింది. అలాగే అనేక మందిని ఈ యాప్ లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ఇదే కేసులో ఇప్పటికే మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ సెలబ్రిటీలు అందరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ 1x తో ఎండార్స్‌మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నారని, సోషల్ మీడియాలో యాప్‌ను ప్రమోషన్ చేశారని దర్యాప్తులో స్పష్టమైంది. కాగా, 2011 వన్డే వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా ఛాంపియన్‌గా నిలవడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఇక 2019లో యువీ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు.

# ఇషాన్ కిషన్ సిక్సర్లతో వీర విహారం!

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సీజన్‌లో జారండ్ ఛాంపియన్‌గా నిలిచింది. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జారండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్‌లతో 101) విధ్వంసకర శతకంతో జారండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. జారండ్‌కు ఇదే తొలి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జారండ్ నిరీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 262 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ భారీ శతకానికి తోడుగా కుమార్ కుశాగ్ర(38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81) హాఫ్ సెంచరీతో రాణించాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, సుమిత్ కుమార్, సుమంత్ జాఖర్ తలో వికెట్ తీసారు. అనంతరం హర్యానా 18.3 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. యశ్వర్ధన్ దలాల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. నిశాంత్ సింధు(31), సమంత్ జఖర్(38) రాణించినా ఫలితం లేకపోయింది. జార?ండ్ బౌలర్లలో సుశాంత్ మిశ్రా, బాల్ కృష మూడేసి వికెట్లు తీయగా.. వికాస్ సింగ్,



అంకుల్ రాయల్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌కు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. సెంచరీ అనంతరం తగ్గేదేలే అంటూ అతను చేసుకున్న సంబరాలు నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాటేరమ్మ చిన్నకొడుకు చెలరేగడాని, కావ్య పాపను పట్టలేమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సరిగ్గా టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందే ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగడం చర్చనీయాంశమైంది. భారత టీ20 జట్టులో శుభ్‌మన్ గిల్ తడబడుతుండటంతో ఇషాన్ కిషన్‌కు సెలెక్టర్లు అవకాశం ఇస్తారా? అనే చర్చ తెరపైకి వచ్చింది. వన్డేల్లో డబుల్ సెంచరీ బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచిన ఇషాన్ కిషన్.. ఆ తర్వాత పేలవ ఫామ్‌తో భారత జట్టుకు దూరమయ్యాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 22 ఏళ్ల వయసులోనే భారత జట్టులో చోటు దక్కించుకొని మూడు ఫార్మాట్‌లు ఆడిన ఇషాన్ కిషన్.. ఆ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు. మానసిక స్థితి సరిగా లేదని జట్టు నుంచి తప్పుకోవడం అతని కెరీర్‌పై ప్రభావం చూపించింది. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ ఆదేశాలను బేఖాతరు చేయడంతో సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. సెంచరీతో మొదలుపెట్టిన ఇషాన్.. ఆ జోరును కొనసాగించలేకపోయాడు. దేశవాళీ క్రికెట్‌లో తిరిగి ఫామ్ అందుకున్న ఇషాన్.. రంజీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీల సాయంతో 517 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనను సెలెక్టర్లు పరిగణలోకి తీసుకుంటే అతను న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి.



# ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

## తుదిపోరులో తలపడనున్న భారత్, పాకిస్థాన్

అండర్ 19 ఆసియా కప్ 2025 వన్డే టోర్నీలో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శ్రీలంకతో శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను 20 ఓవర్లకు కుదించగా. భారత కుర్రాళ్లు ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్లకు 138 పరుగులు చేసింది. కెప్టెన్ విమత్ దిన్సారా(29 బంతుల్లో 4 ఫోర్లతో 32), చమికా హీనాటిగలా(38 బంతుల్లో 3 ఫోర్లతో 42) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో హెనిల్ పటేల్, కాన్షిక్ చౌహాన్ రెండేసి వికెట్లు తీయగా.. కిషన్ సింగ్, దీపేష్ దేవంద్రన్, ఖిలాన్ పటేల్ తలో వికెట్ తీసారు. అనంతరం భారత అండర్ 19 టీమ్ 18 ఓవర్లలో 2 వికెట్లకు 139 పరుగులు చేసి మరో 12 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని కైవసం చేసుకుంది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(7)తో పాటు వైభవ్ సూర్యవంశీ(9) విఫలమైనా.. ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. శ్రీలంక బౌలర్లలో రసిత్ నిమ్సారా (2/31) ఒక్కడే రెండు వికెట్లు తీసాడు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో విహాన్ మల్హోత్రాను ఆర్‌సీబీ రూ. 30 లక్షలకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 27 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 121 పరుగులకు ఆలౌటైంది. అనంతరం పాకిస్థాన్ 16.3 ఓవర్లలోనే 2 వికెట్లకు 122 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి.



# అడిలైడ్ గడ్డపై ట్రావిస్ హెడ్ విశ్వరూపం

ఓవల్ మైదానాన్ని తన సొంత ఇల్లుగా మార్చుకున్న ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ మరోసారి వీరవిహారం చేశాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ మూడో టెస్టులో హెడ్ అదిరిపోయే సెంచరీతో చెలరేగిపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా ఆడుతూనే, ఇంగ్లాండ్ బౌలర్లపై ఎదురుదాడి చేసి తన టెస్ట్ కెరీర్‌లో 11వ సెంచరీని నమోదు చేశాడు. ఈ సెంచరీతో అతను ఆస్ట్రేలియా దిగ్గజం సర్ డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల సరసన నిలిచి చరిత్ర సృష్టించాడు. ట్రావిస్ హెడ్ కేవలం 146 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. ఇందులో 8 ఫోర్లు, 2 సిక్సర్లు ఉండటం విశేషం. ఈ యాషెస్ సిరీస్‌లో ఇది అతనికి రెండో సెంచరీ. అంతకుముందు జరిగిన మొదటి టెస్టులో కూడా హెడ్ సెంచరీతో మెరిశాడు. అడిలైడ్ గడ్డపై హెడ్ బ్యాటింగ్ చేస్తుంటే ఒక లీడర్ లాగా కనిపిస్తున్నాడని, ఇంగ్లాండ్ బౌలర్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అతని బ్యాటింగ్ పవర్ చూస్తుంటే ఇంగ్లాండ్‌కు ఈ టెస్టులో ఓటమి దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే ఈ సెంచరీ వెనుక ఒక చిన్న డ్రామా కూడా నడిచింది. హెడ్ 99 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ స్లిప్‌లో ఒక ఈజీ క్యాచ్‌ను వదిలేశాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన అదుతేమైన బంతికి హెడ్ దొరికిపోయినా, క్యాచ్ డ్రాప్ అవ్వడంతో బతికిపోయాడు. ఆ తర్వాతి బంతికే సింగిల్ తీసి తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఒక్క క్యాచ్ డ్రాప్ ఇంగ్లాండ్ జట్టు కొంపముంచింది. ఆ లైఫ్ ఇచ్చిన తర్వాత హెడ్ మరింత ఆత్మవిశ్వాసంతో ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ సెంచరీతో ట్రావిస్ హెడ్ ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అడిలైడ్ మైదానంలో ఇది అతనికి వరుసగా నాలుగో టెస్ట్ సెంచరీ. గతంలో ఇలా ఒకే మైదానంలో వం- ుసగా నాలుగు సెంచరీలు చేసిన రికార్డు డాన్ బ్రాడ్‌మాన్, మైకేల్ క్లార్క్, స్టీవ్ స్మిత్ వంటి దిగ్గజాల పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు 2022 నుంచి 2025 మధ్య కాలంలో అడిలైడ్‌లో ఆడిన ప్రతి టెస్టులోనూ సెంచరీ బాది హెడ్ వారి క్లబ్‌లో చేరిపోయాడు. అడిలైడ్ అంటే హెడ్ అడ్డా అని ఈ రికార్డుతో మరోసారి నిరూపితమైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ట్రావిస్ హెడ్ 196 బంతుల్లో 142 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా భారీ ఆధిక్యంలో ఉంది. నాలుగో రోజు ఉదయం హెడ్ తన వ్యక్తిగత స్కోరును డబుల్ సెంచరీగా మారుస్తాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫామ్ గనుక ఇలాగే కొనసాగితే యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేయడం పెద్ద కష్టమేమీ కాదు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# బాహుబలి లాంటి సినిమా కావాలటా

రకుల్ ప్రీత్ సింగ్.. ఈ పేరు మొన్నటి వరకు టాలీవుడ్ లో బాగా ట్రెండ్ అయ్యింది. స్టార్ హీరోలందరితో ఆడిపాడి, వరుస హిట్లతో దూసుకుపోయింది. కానీ ఈ మధ్య కాలంలో మన తెలుగు స్క్రీన్ మీద రకుల్ కనిపించడం చాలా అరుదుగా మారింది. బాలీవుడ్ లో బిజీగా ఉన్నా, ఇక్కడ మాత్రం ఆమె ఫ్యాన్స్ కు ఒక వెలితిగానే ఉంది. సరైన సక్సెస్ లేక, గట్టి ఆఫర్స్ రాక రకుల్ కెరీర్ గ్రాఫ్ ఇక్కడ కొంచెం డల్ అయ్యిందనే చెప్పాలి. రీసెంట్ గా ఒక ఈవెంట్ లో పాల్గొన్న రకుల్ కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. మీ డ్రీమ్ రోల్ ఏంటి అని అడిగితే, ఆమె టక్కున చెప్పిన సమాధానం ఇప్పుడు వైరల్ అవుతోంది. తనకు తెలుగులో "బాహుబలి" లాంటి భారీ సినిమా పడాలని, అలాంటి ఎపిక్ సినిమాలో నటించడమే తన డ్రీమ్ రోల్ అని మనసులో మాట బయటపెట్టింది. ఆ మాట చెప్పేటప్పుడు ఆమె కళ్ళలో ఆ ఆశ స్పష్టంగా కనిపించింది.

బాహుబలి సినిమా ఇండియన్ సినిమా స్థాయిని పెంచడమే కాదు, అందులో నటించిన వారికి లైఫ్ టైమ్ గుర్తింపు తెచ్చిపెట్టింది. అనుష్క, తమన్నా లాంటి హీరోయిన్స్ కు ఆ సినిమా ఒక బెంచ్ మార్క్ గా నిలిచిపోయింది. రకుల్ కూడా సరిగ్గా అలాంటి ఛాన్స్ కోసమే ఎదురుచూస్తోంది. రొటీన్ గ్లామర్ పాత్రలు, లవ్ స్టోరీలు కాకుండా, తనలోని నటిని పూర్తిగా బయటకు తీసే, చారిత్రాత్మక నేపథ్యం ఉన్న సినిమా చేయాలని ఆమె బలంగా కోరుకుంటోంది. ప్రస్తుతం రకుల్ లైనప్ చూస్తే ఎక్కువగా హిందీ సినిమాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే 'దే దే ప్యార్ దే 2', 'మేరే హస్బెండ్ కీ బీవీ' వంటి బాలీవుడ్ ప్రాజెక్ట్స్ లో నటించింది. సౌత్ లో శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ తో 'భారతీయుడు 2' లో దిశా అనే పాత్రలో కనిపించినా, అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఇప్పుడు ఆమె ఆశలన్నీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న 'భారతీయుడు 3' పైనే ఉన్నాయి. కానీ అ సినిమా ఎప్పుడు వస్తుందో సరైన క్లారిటీ లేదు.



## నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన
### దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.

## ఓ మంచి సినిమా ప్రయత్నంలో ఉన్నాం
### డెకాయిట్‌పై అడవి శేష్ కామెంట్



ఆలస్యమైనా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడుతున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయకుడిగా... షానియల్ డియో దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది. నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ... మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉండటానికి కారణం ఆయనే. ఆయన మార్గనిర్దేశకత్వరలోనే ఈ సినిమా చేశానని అన్నారు.



## సనాతన ధర్మం కాపాడుకోవడం అందరి బాధ్యత
### కాశీ విశ్వేరుడిని దర్శించుకున్న బాలయ్య, బోయపాటి

వారణాసిలోని కాశీ విశ్వనాథ స్వామిని అఖండ-2 బృందం దర్శించుకుంది. నటుడు నందమూరి బాలకృష్ణ దర్శకుడు బోయపాటి కలసి కాశీని సందర్శించారు. అఖండ 2' చిత్రానికి వస్తున్న అపూర్వ స్పందన నేపథ్యంలో చిత్రయూనిట్‌తో కలిసి బాలయ్య ఆధ్యాత్మిక నగరమైన కాశీకి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. నేటి తరం సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. 'అఖండ 2' సినిమాలో తాను సనాతన సైనికుడిగా నటించానని, ఆ పాత్ర తనకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చిందని బాలకృష్ణ వెల్లడించారు. ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను నిర్మాతలు, దర్శకుడు కలిసి కలసి సినిమా గురించి వివరించారని బాలయ్య పేర్కొన్నారు. సినిమా సందేశం, సనాతన ధర్మంపై ఉన్న అంశాలు ఆయనను ఆకట్టుకున్నాయని చెప్పారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ 2' భారీ అంచనాల మధ్య డిసెంబర్ 12న థియేటర్లలోకి వచ్చింది. విడుదలైన తొలి రోజునుంచే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. బాలకృష్ణ అఘోరగా కనిపించిన లుక్, పవర్‌ఫుల్ డైలాగ్స్, మాస్ ఎలివేషన్లు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఫస్ట్ వీక్‌లోనే గట్టి వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ఇప్పుడు కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ విజయవంతంగా రన్ అవుతోంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట కలిసి నిర్మించారు. ఎస్.ఎస్. థమన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. సంయుక్త మీనన్, హర్షాలీ మల్హోత్ర కీలక పాత్రల్లో నటించి కథకు మరింత బలం చేకూర్చారు. 'అఖండ 2' విజయం నేపథ్యంలో కాశీలో స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఈ సినిమా తన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని బాలకృష్ణ తెలిపారు.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861